www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 శుక్రవారం

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 22, నవంబర్ 2024

సంపుటి: 6 సంచిక: 173, పేజీలు: 12, వెల: రూ.5/-



## బేగంపేట్ విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్ముకు ఘన స్వాగతం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 21: రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు బేగంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ముర్ము కి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, మంత్రి ధనసరి అనసూయ (సీతక్క ) లు రాష్ట్రపతి ముర్ము కు ఘన స్వాగతం పలికారు.

నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ,ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్, త్రివిధ దళాలకు చెందిన అధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు రాష్ట్రపతి ముర్ము కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు

* పలు బిల్లుల ఆమోదం కోసం ప్రభుత్వం కసరత్తు




హైదరాబాద్,నవంబర్21(వెలుతురు): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయని ప్రభుత్వం వెల్లడించింది

మిగతా..2లో

## రేవంత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

* గుంట భూమిని కబ్జా చేసినట్లు రుజువు చేయగలవా
* కబ్జాల చరిత్ర మీదే అంటూ హరీష్ రావు ఘాటు విమర్శలు



సంగారెడ్డి,నవంబర్21(వెలుతురు): బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు సీఎం రేవంత్ రెడ్డితెరలేపుతున్నాడని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్

మిగతా..2లో

## అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి

* సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలి
* ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్



న్యూఢిల్లీ,నవంబర్21(వెలుతురు): లంచం ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైన అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ

మిగతా..2లో

## అదానీతో అనుబంధం దేశానికే అవమానం

* అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు
* భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడు
* అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం
* రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు బెరమెంత?
* మూసీలో అదానీ వాటా ఎంతో చెప్పండి
* తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారు?
* తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలి
* అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలు అన్నీ బయట పెట్టాలి
* తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులు
* అందులో మీ భడే భాయ్ వాటాఎంత ?
* మీ అదానీ భాయ్ వాటా ఎంత?
* మీ హైకమాండ్ వాటా ఎంత?.. రేవంత్ రెడ్డి
* బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు
* పిల్లలు పిట్టల్లా రాలుతుంటే దిద్దుబాటు చర్యలేవి?
* విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించలేని రేవంత్..
* మహిళలను కోటీశ్వరులను చేస్తాడట
* వేదికల మీదికెక్కి పిట్టలదొర మాటలు
* సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు



హైదరాబాద్,నవంబర్21(వెలుతురు): అదానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు.దానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి

మిగతా..2లో

## మరో వివాదంలో అదానీ గ్రూపు

* లంచం ఇవ్వచూపారని అమెరికాలో కేసు
* ఆరోపణలను తోసిపుచ్చిన అదానీ గ్రూపు
* భారీగా పడిపోయిన అదానీ గ్రూప్ షేర్లు



న్యూయార్క్,నవంబర్21(వెలుతురు): అదానీ గ్రూపు మరో వివాదంలో ఇరుక్కుంది. అదికూడా లంచం కేసు కావడం విశేషం. భారత బిలియనీర్, అదానీ గ్రూప్ సంస్థ ఛైర్మన్ గౌతమ్ అదానీపై లంచం కేసు నమోదయ్యింది. ఈ మేరకు అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. ఈ కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడమే గాక.. దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి వారి నుంచి నిధుల సేకరణకు పాల్పడినట్లు న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. దీంతో గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.అదానీ, దాని అనుబంధ సంస్థలు 20 ఏళ్లలో 2 బిలియన్ డాలర్ల లాభం పొందగల సౌరశక్తి సరఫరా ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు సుమారు 265 మిలియన్ డాలర్లు లంచాలు ఆఫర్ చేసినట్లు ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అనంతరం అమెరికా, అంతర్జాతీయ మదుపర్లకు తప్పుడు సమాచారం

మిగతా..2లో




## చట్టాలకు లోబడే నడుచుకుంటాం..


* ఆరోపణలపై అదానీ గ్రూప్ వివరణ

న్యూఢిల్లీ,నవంబర్21(వెలుతురు): సోలార్ పవర్ కాంట్రాక్టుల కోసం లంచం ఇవ్వడానికి చూశారంటూ అమెరికా ప్రాసిక్యూటర్స్ చేసిన ఆరోపణలను అదానీ గ్రూప్స్ ఖండిచింది. ఆ ఆరోపణలు నిరాధారమైనవని అభిప్రాయ పడింది. చట్టాలకు లోబడే తమ గ్రూప్ నడుచుకుంటుందని పేర్కొంది. న్యాయపరంగా ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్టు ప్రకటించింది. దోషులుగా తేలే వరకు నిర్దోషులుగానే భావించాల్సి ఉంటుందని పేర్కొంది. పాలనా వ్యవహారాల్లో, పారదర్శకత విషయంలో అదానీ గ్రూప్స్ ఎప్పుడూ అత్యున్నత ప్రమాణాలను పాటిస్తోందని తెలిపారు.తాము కార్యకలాపాలు నిర్వహించే ప్రతిచోటా దీనిని పాటిస్తామని పేర్కొన్నారు. చట్టాలకు లోబడి వ్యవహరిస్తూ వాటిని గౌరవిస్తామని, పెట్టుబడిదారులు, వాటా దారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడంలో భాగంగా అదానీ గ్రూప్ రూ.2.100 కోట్లు లంచం ఇవ్వాలనుకున్నారని, దీని గురించి తప్పుడు సమాచారం ఇచ్చారని అమెరికా ప్రాసిక్యూటర్స్ ఆరోపణలు చేశారు. దీంతో గౌతమ్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు

మిగతా..2లో

## పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది

* పోలీసులు తాగుడుకు దూరంగా ఉండండి
* లంచాలకు మరిగితే అంతే సంగతులు
* ఎప్పుడూ ఫిట్‌గా ఉండేలా చూసుకోవాలి
* పోలీసులకు కీలక సూచనలు చేసిన కమిషనర్ సీవీ ఆనంద్



హైదరాబాద్, నవంబర్21(వెలుతురు): పోలీసులు తాగుడుకు దూరంగా ఉండాలని సీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. యువ పోలీసులు ఫిజికల్ ఫిట్‌నెస్‌గా ఉండాలని.. దేనికి ఏ వ్యసనానికి కూడా లొంగకూడదని.. బానిస కాకూడదని తెలిపారు. 'నా 33 ఏళ్ల పోలీస్ సర్వీస్‌లో 75 కేజీల మధ్యలో ఉన్నాను. నేను చాలా ఫిట్‌గా ఉన్నాను. 30 ఏళ్ల క్రితం నా ఐపీఎస్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో వేసుకున్న పోలీస్ డ్రెస్ ఇప్పుడు కూడా వేసుకోగలను. మీరు శిక్షణ పొందిన పేట్లబురుజు ఆర్మ్ రిజర్వ్ ఇన్చార్జ్ డీసీపీ దక్షిణామూర్తిని చూడండి ఎంత ఫిట్‌గా ఉన్నారో. ఫిట్‌గా ఉన్న వారిని ఆదర్శంగా తీసుకోండి అని సూచించారు.. పోలీసుల జీతాల విషయంలో ప్రభుత్వం ఎక్కువగా

మిగతా..2లో

## మూసీ పునరుజ్జీవం నుంచి వెనక్కి తగ్గం..

* ఎన్ని శక్తులు అడ్డుపడినా పూర్తి చేస్తాం
* హైదరాబాద్‌ను ప్రపంచస్థాయికి తీసుకు వెళతాం
* ఎక్స్ వేదికగా స్పష్టం చేసిన సిఎం రేవంత్



హైదరాబాద్,నవంబర్21(వెలుతురు): మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా ప్రక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభత్వం తీసుకుంటుందని ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి..నదులను కబళిస్తే.. మనిషి మనుగడే

మిగతా..2లో



## తెలంగాణలో శత్రు(ఎనిమీ) ఆస్తుల లెక్క తేల్చండి

* డిసెంబర్‌లోగా రికార్డుల పరిశీలన, సర్వే పూర్తి చేయండి
* జనవరి తొలివారంలో నివేదిక ఇవ్వండి
* సెపీ అధికారులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశం
* తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేంద్ర, రాష్ట్ర అధికారులతో కేంద్ర మంత్రి సమీక్ష
* హైదరాబాద్, రంగారెడ్డి, కొత్తగూడెం, వికారాబాద్ జిల్లాల్లోని శత్రు ఆస్తులపై ఆరా
* ఆస్తుల అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 21: తెలంగాణలో కస్టోడియన్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా(సెపీ) సంరక్షణలో ఉన్న శత్రు ఆస్తుల (ఎనిమీ ప్రాపర్టీ) లెక్క తేల్చాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని హైదరాబాద్, రంగారెడ్డి, కొత్తగూడెం, వికారాబాద్ జిల్లాల్లో శత్రు ఆస్తుల వివరాల విచారణను వచ్చే నెలాఖరు నాటికి పూర్తి చేసి, జనవరి మొదటి వారంలో నివేదిక ఇవ్వాలని కోరారు.

గురువారం రోజున ఉదయం హైదరాబాద్ లోని హోటల్ మారియట్ లో ఎనిమీ ప్రాపర్టీకి సంబంధించి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సెపీ ముంబై విభాగ అధికారులతోపాటు

మిగతా..2లో

## ఆడబిడ్డకో న్యాయం.. అదానీకో న్యాయమా..!

* మోడీని విమర్శిస్తూ...ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్



హైదరాబాద్,నవంబర్21(వెలుతురు): అదానీ వ్యవహారంపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్ చేశారు. బీజేపీ, ప్రధాని మోదీపై కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. జైలు నుంచి విడుదల అయ్యాక తొలిసారి కవిత రాజకీయ వ్యాఖ్యలు చేశారు. ఎన్నిసార్లు ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా..? అని కవిత ప్రశ్నించారు.అఖండ భారతంలో అదానికో న్యాయం.. ఆడబిడ్డకో న్యాయమా అని ప్రశ్నించారు. ఆధారాలు లేకున్నా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేయడం ఈజీ. ఆధారాలు ఉన్నా అదానీని అరెస్ట్ చేయడం మాత్రం కష్టమా అని కవిత ప్రధానిని ప్రశ్నించారు. ఎన్ని సార్లు ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా అని సూటిగా ప్రశ్నించారు కవిత.



## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

* సీఎస్ శాంతి కుమారి
* సచివాలయంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశం
* పాల్గొన్న రాష్ట్ర స్థాయి అధికారులు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 21: రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పంలో భాగంగా మహిళా స్వయం సహాయక బృందాలచే బస్సుల కొనుగోలు, సోలార్ ప్లాంట్ ల ఏర్పాటు, శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్ ల ఏర్పాటు పనులు ముమ్మరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలుపై గురువారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, 22 ఇందిరా మహిళ శక్తి భవనాల నిర్మాణం పనులు మొదులుపెట్టి, 8 మాసాలలో పూర్తి చేయాలనీ ఆదేశించారు. రాష్ట్రంలోని స్వయం

మిగతా..2లో

## పాక్‌లో ఉగ్రవాదుల బీభత్సం..

**40 మంది మృతి, 25 మందికి గాయాలు**



లోయర్ కుర్రం,నవంబర్21(వెలుతురు): పాకిస్తాన్‌లోని లోయర్ కుర్రంలో ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారు. ప్రయాణికులతో ఉన్న వాహనంపై ఉగ్రవాదుల విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 40 మంది చనిపోయారు. 25 మంది గాయపడ్డారు. ఇందులో పలువురు మహిళలతో పాటు ఓ పోలీసు అధికారి కూడా ఉన్నారు.పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు

మిగతా..2లో

## మూసీ పునరుజ్జీవం నుంచి వెనక్కి తగ్గం..

మొదటిపేజీ తరువాయి..

ప్రశ్నార్థకమవుతుంది. ప్రజా ఆరోగ్యం పటిష్ఠ ఆర్థికం పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ, శాపంగా మిగిలిపోకూడదు. మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం. ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలవాలి‘ అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఎక్స్‌లో సీఎం రేవంత్ ఓ పోస్ట్ చేశారు. కాగా.. మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యం వల్ల ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అణుబాంబుతో కలిగే ప్రమాదం కంటే ఎక్కువ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగా ఉండాల్సిన మూసీ.. శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పునరుజ్జీవంతోనే వారికి ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా, సబర్మతి నదులను రూ.40 వేల కోట్లతో సుందరీకరణ చేసుకుంటే, తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా మూసీ పునరుజ్జీవం చేయొద్దా? అని ప్రశ్నించారు. ప్రధాని చేసిన పనిని మెచ్చుకుంటూ.. మూసీ ప్రక్షాళనపై నకిలీ బీజేపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కమిషన్ల కోసమే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్ఎస్ అంటోందని, ఈ మూసీ ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని భావోద్వేగానికి లోనయ్యారు. ‘రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన చేపట్టి.. రూ.25 వేల కోట్లు దోచుకునే ప్రయత్నం చేస్తున్నామంటున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

సహాయక మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడానికై శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్ ను ఏర్పాటు చేస్తున్నట్టు ఆమె తెలిపారు. దాదాపు 106 షాప్‌లతో ఏర్పాటు చేస్తున్న ఈ బాజార్ నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, డిసెంబర్ మొదటి వారంలోగా ఈ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని శాంతి కుమారి పేర్కొన్నారు. ఈ ఇందిరా మహిళా శక్తి బజార్లో నిత్యం వివిధ సాంస్కృతిక సామాజిక కార్యక్రమాలు చేయటానికి మహిళలకు ఆర్థిక చేయూతకై నగరంలోని ఐ.టి సంస్థలు, ఇతర ప్రముఖ వాణిజ్య, వ్యాపార సంస్థలకు భాగస్వామ్యం కల్పించాలన్నారు.

రాష్ట్రంలో అద్భుతంగా పొదుపు సంఘాలను నిర్వహిస్తూ, అధిక మొత్తంలో డబ్బును పొదుపు చేసిన మహిళా సంఘాలచే బస్సులను కొనుగోలు చేయించి వాటిని టీ.ఎస్.ఆర్.టీ.సి ద్వారా నిర్వహించేందుకు తగు ప్రణాళిక రూపొందించాలని శాంతి కుమారి కోరారు. ఈ సంఘాల ద్వారా మొత్తం 600 బస్సులను కొనుగోలు చేయించాలని, దీనిలో భాగంగా మొదటి దశలో 150 బస్సుల కొనుగోలును వెంటనే చేపట్టనున్నట్టు ఆమె స్పష్టం చేశారు. ఈ బస్సుల నిర్వహణ భాద్యతలను ఆర్టీసీ చేపడుతుందని అన్నారు.

వీటితో పాటు, మహిళా సంఘాల ద్వారా 4000 మేఘావాట్ల సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నామని, మొదటి దశలో 1000 మెగా వాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయిస్తున్నామని శాంతి కుమారి వివరించారు. ఈ ప్లాంట్లను నీటిపారుదల శాఖ, దేవాదాయ, ఆటవీ శాఖలో నిరుపయోగంగా ఉన్న కాళీ భూములను లీజ్ పద్ధతిన సేకరించి ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. ఈ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు మహిళా సంఘాలకు జీరో వడ్డీ రుణాలను కూడాఅందిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఈ ప్లాంట్ల ఏర్పాటు అనంతరం వీటి నిర్వహణా భాద్యతలను తెలంగాణ రెడ్కో, విధ్యుత్ డిస్కం లు చేపడుతాయని స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టుల ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల మహిళలకు పెద్ద మొత్తం లో ఆదాయం లభిస్తుందని సి.ఎస్ శాంతి కుమారి తెలిపారు.
రవాణా, రోడ్డు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, పిసిసిఎఫ్ ఆర్.యం.డోబ్రియల్, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఎండోమెంట్స్ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యావరణ, అటవీ శాఖ కార్యదర్శి అహ్మద్ నదీమ్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, పంచాయత్ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, సెర్ప్ సీఈవో దివ్య తదితరులు పాల్గొన్నారు.

## పాక్‌లో ఉగ్రవాదుల బీభత్సం..

మొదటిపేజీ తరువాయి..

బీభత్సం సృష్టించారు. లోయర్ కుర్రంలో ప్రయాణికుల వెళ్తున్న వాహనంపై ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారు. విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 40 మంది చనిపోయారు. 25 మందికి పైగా గాయపడ్డారు. ఇందులో పలువురు మహిళలతో పాటు ఓ పోలీసు అధికారి కూడా ఉన్నారు. వాహనం పరాచినార్ నుంచి పెషావర్‌కు వెళ్తున్నట్లు సమాచారం. ఉచాట్ ప్రాంతంలో ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారు. క్షతగాత్రుల్లో 8 మంది మండోరి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ దాడికి సంబంధించి పాక్ మంత్రి మొహ్సిన్ నఖ్వీ ఓ ప్రకటన చేశారు. ఈ దాడి చాలా బాధాకరమని అన్నారు. ఉగ్రదాడిలో ప్రాణ, ఆస్తి నష్టం జరగడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు పిరికిపంద చర్యకు పాల్పడ్డారు.

ఈ దాడికి పాల్పడిన వారిని ప్రభుత్వం విడిచిపెట్టదని అన్నారు. దిగువ కుర్రం ఉగ్రదాడిపై ప్రత్యక్ష సాక్షులు కొందరు మాట్లాడుతూ ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారని.. విచక్షణారహితంగా కాల్పులు జరిపారని.. హృదయ విదారక సంఘటన గురించి చెప్పారు. హత్తుగా దాడి చేయడంతో వాహనంలోని వ్యక్తులకు అసలు ఏమి జరుగుతుందో తెలుసుకునే అవకాశం కూడా లేకపోయింది.. ఏమీ అర్థం చేసుకోకముందే.. మృత్యు ఘోష అప్పటికే మొదలైంది.. మృతదేహాల కప్పులుగా పడడం మొదలైందని చెప్పారు. వాహనంలో ఎక్కువ మంది షియా ముస్లింలు ఉన్నట్లు సమాచారం. ఈ దాడి జరిగిన కుర్రం జిల్లాలో ఇటీవలి కాలంలో మెజారిటీ సున్నీ, మైనారిటీ షియా ముస్లింల మధ్య అనేక ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో పదుల సంఖ్యలో ప్రజలు చనిపోయారు. ఖైబర్ పఖ్తుంఖ్వా రాజధాని పెషావర్‌కు అనేక వాహనాలు ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్తున్నాయని ఓ పోలీసు అధికారి తెలిపారు. ఈ సమయంలోనే ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు.

## అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి

మొదటిపేజీ తరువాయి..

జరిపించాలన్నారు. ఈ మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా ప్రధాని మోదీపై మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. అమెరికా, భారత చట్టాలను అదానీ ఉల్లంఘించారనే విషయంపై ఇప్పుడు స్పష్టత వచ్చిందని రాహుల్ గాంధీ అన్నారు. మోదీ, అదానీల బంధం భారత్‌లో ఉన్నంత వరకే సురక్షితమన్నారు. తాజా ఆరోపణలపై తక్షణమే జేపీసీతో విచారణ జరిపించాలన్నారు. శీతకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు. తన అవినీతి ద్వారా దేశ ఆస్తులన్నీ అదానీ కొల్లగొట్టారని ఆరోపించారు. ఆయనను వెంటనే అరెస్ట్ చేసి విచారిస్తే విషయాలన్నీ బయట పడతాయని అన్నారు. ఆయనను రక్షిస్తున్న సెబీ చీఫ్‌ను ఆ పదవి నుంచి తొలగించి ఆమె పైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లంచం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంబంధం లేకుండా విచారణ జరిపించాలని రాహుల్ గాంధీ కోరారు. ‘అదానీ అరెస్టు కాదని, ఆయనపై విచారణ జరగదని నేను గ్యారంటీ ఇస్తాను. ఎందుకంటే ఆయన్ను మోదీ కాపాడుతున్నారు‘ అని రాహుల్ గాంధీ ఆరోపించారు.

# తెలంగాణలో శత్రు(ఎనిమీ) ఆస్తుల లెక్క తేల్చండి

మొదటిపేజీ తరువాయి..

రెవిన్యూ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్, హెూంశాఖ సహాయ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి అంద్ర వంశీ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, హైదరాబాద్, సికింద్రాబాద్, వికారాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు హాజరయ్యారు. 1962లో చైనీస్ దండయాత్ర, 1965 నుండి 1971 వరకు నిర్వహించిన ఇండో–పాక్ యుద్ధం అనంతరం భారత్ నుండి వెళ్లిపోయి పాకిస్తాన్, చైనాలో స్థిరపడి ఆయా దేశాల పౌరసత్వం తీసుకున్న వ్యక్తులకు సంబంధించి భారత్ లో ఉన్న ఆస్తులను శత్రు(ఎనిమీ ప్రాపర్టీ) ఆస్తులుగా ప్రభుత్వం గుర్తించింది. వీటి సంరక్షణ బాధ్యతలను కస్టోడియన్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా(సెపీ)కు అప్పగించింది. తెలంగాణ, ఏపీతోపాటు దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాల్లో, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో దాదాపు 13 వేల వరకు శత్రు ఆస్తులున్నట్లు కేంద్రం వద్ద రికార్డులున్నాయి. వీటి మార్కెట్ విలువ వేల కోట్లు ఉన్నట్లు గుర్తించింది. ఎనిమీ ప్రాపర్టీ చట్టంలోని సెక్షన్ 8(ఏ) ప్రకారం ఈ ఆస్తులను విక్రయించే అధికారం కేంద్రానికి ఉంది. అయితే నాటి నుండి నేటి వరకు ఈ ఆస్తులు చాలా చోట్ల అన్యాక్రాంతమయ్యాయి. మరికొన్ని ఆస్తులకు సంబంధించి న్యాయ వివాదాలు నడుస్తున్నాయి.

ఈ నేపథ్యంలో గురువారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తెలంగాణలోని ఎనిమీ ఆస్తుల వివరాలపై దాదాపు 2 గంటలపాటు ప్రత్యేకంగా సమీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా 234 శత్రు ఆస్తులున్నాయని పేర్కొన్న అధికారులు రంగారెడ్డిలో 180, హైదరాబాద్ లో 44, కొత్తగూడెంలో 7, వికారాబాద్ లో 3 శత్రు ఆస్తులున్నాయని వివరించారు. వీటిలో మెజారిటీ స్థలాలు అక్రమణలకు గురయ్యాయని, నిర్మాణాలు కూడా ఉన్నాయని తెలిపారు. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి మియాపూర్, కొత్వాల్ గూడ లో, హైదరాబాద్ చిక్కడపల్లి, ముషీరాబాద్ తోపాటు పాతబస్తీలోనూ విలువైన ఆస్తులు అన్యాక్రాంతమైనట్లు అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ తక్షణమే ఆయా ఆస్తుల రికార్డుల పరిశీలన, సర్వే నిర్వహణకు సెపీ ఆధ్వర్యంలో ప్రత్యేక టీం ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున రికార్డుల పరిశీలన, సర్వే నిర్వహణ కోసం ప్రత్యేకంగా బృందాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వీరిద్దరి ఆధ్వర్యంలో జాయింట్ కమిటీగా ఏర్పాటై డిసెంబర్ నెలాఖరులోగటా రికార్డుల పరిశీలనతోపాటు సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. జనవరి తొలివారానికల్లా తెలంగాణలోని ఎనిమీ ఆస్తుల వివరాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరారు. ఆ నివేదిక ఆధారంగా శత్రు ఆస్తులపై తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

చట్టాల ఆమోదానికి రేవంత్ సర్కారు సన్నద్ధం చేస్తోంది. ఆర్ఓఆర్ చట్టాన్ని ఆమోదించాలని చూస్తోంది. రైతు, కులగణన సర్వేపై కూడా సమావేశాల్లో చర్చించే అవకాశం కనిపిస్తోంది. అసెంబ్లీ సమావేశాలతో పాటు మంత్రివర్గ విస్తరణ మీద కూడా ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది.
డిసెంబర్ 7వ తేదీతో రేవంత్ సర్కార్ ఏడాది కాలం పూర్తి చేసుకోనుంది. దీంతో మంత్రివర్గ విస్తరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిసింది. అయితే మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని వినిపిస్తోంది. కానీ ఆలోపే మంత్రివర్గాన్ని విస్తరించేందుకు కసరత్తు జరుగుతోందని కూడా సమాచారం అందుతోంది. మరోవైపు పంచాయతీ ఎన్నికలపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. పంచాయతీ ఎన్నికలకు ముందే ఆసరా పెన్షన్, రైతు భరోసా పథకం కింద ఇచ్చే మొత్తాన్ని పెంచేందుకు రేవంత్ సర్కారు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఎలక్షన్స్‌కు ముందు పెన్షన్, రైతు భరోసాను పెంచితే ప్రభుత్వానికి మంచి పేరుతో పాటు పార్టీకి మైలేజీ వస్తుందని భావిస్తున్నారట. అసెంబ్లీ సమావేశాలు, పంచాయతీ ఎన్నికల మీద ఫోకస్ పెట్టిన సీఎం రేవంత్.. అందుకు అనుగుణంగా కులగణను చేపట్టారు. మరోవైపు కొండపోచమ్మ సాగర్ దగ్గరలోని మాజీ మంత్రి హరీష్ రావు ఫామ్‌హౌస్‌పై విచారణ జరిపించాలని నిర్ణయించారు. గత పదేళ్లలో కెసిఆర్ ప్రభుత్వం చేసిన అవినీతికి సంబంధించి అసెంబ్లీలో వాడీవేడీ చర్చకు ప్రభుత్వం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

# రేవంత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి..

రావు మండిపడ్డారు. భూ కబ్జాలకు పాల్పడుతున్నాడని సీఎం చేసిన తప్పుడు ఆరోపణలపై ఘాటుగా స్పందించారు.గురువారం అందోల్ మండలం మాసాన్‌పల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంగనాయక సాగర్ దగ్గర ఇరిగేషన్ భూములను కబ్జా చేశానని నాపై రేవంత్ రెడ్డి తప్పుడు ఆరోపణ చేశాడు.పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనిపిస్తుంది అన్నట్లు కబ్జాలు చేసే చరిత్ర నీదని ధ్వజమెత్తారు. రైతుల పట్టా భూములను ధరణి ద్వారా13 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు వివరించారు. ఒక గుంట కానీ, ఒక ఎకరా కానీ ఇరిగేషన్ భూమి కానీ, ప్రభుత్వ భూమి కానీ తీసుకున్నట్లు నా చరిత్రలో లేదని స్పష్టం చేశారు. ఏ భూమిని అయితే నేను రిజిస్ట్రేషన్ చేసుకున్నానో ఆ భూమిలోనే ఉన్నాను. నువ్వు ఎప్పుడు వస్తావో చెప్పు రేవంత్ రెడ్డి.. నీ సమక్షంలోనే సర్వే చేద్దాం. నువ్వు ఎన్ని బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసినా భయపడేది లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున రైతుల పక్షాన నిన్ను ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రేవంత్ రెడ్డి రైతులకు తొమ్మిది హామీలను అమలు చేస్తామని ప్రకటించారు. ఇందులో ఏ ఒక్క హామీనైనా నెరవేర్చగలిగాడా అని ప్రశ్నించారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం వడ్ల కొనుగోళ్లలో సైతం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులకు మద్దతు ధర కల్పించడంలో, పెట్టుబడి సాయం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. రాష్ట్రంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

మరోపక్క సివిల్ సప్లై కమిషనర్ 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంట ామని ప్రకటించారు. దీని ఆంతర్యమేమిటని నిలదీశారు. మధ్యలో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎక్కడికి పోయిందో చెప్పా లన్నారు. రైతులు పండించిన ధాన్యంలో సగం దళారుల పాలయింది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..దళిత, గిరిజన, అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి ఆ భూములను రాష్ట్ర ప్రభుత్వం కొల్లగొడుతున్నది. కంపెనీ నిర్మాణాల కోసం ఆ భూములను తన అప్పులకు కట్టబెట్టే ప్రయత్నం సీఎం చేస్తున్నాడు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న కేటీఆర్ పై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు.

# మరో వివాదంలో అదానీ గ్రూపు

మొదటిపేజీ తరువాయి..

తెలియజేసి నిధులు సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించినట్లు పేర్కొంది. అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా.. ఆ కంపెనీ రుణ దాతలు, పెట్టుబడిదారుల నుంచి 3 బిలియన్ డాలర్లకు పైగా రుణాలు, బాండ్లను సేకరించిందని ఆరోపిస్తూ న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు అభియోగాలు మోపారు. ఇదే సమయంలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకు పైగా సమీకరించిందని అందులో ఆరోపించింది. దీనిపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. అయితే తమపై వచ్చిన ఆరోపణలపై అదానీ గ్రూప్ స్పందించింది. సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి లంచం ఇవ్వజూపారంటూ వచ్చిన అభియోగాలను తోసిపుచ్చింది. అదానీ గ్రూపుపై అమెరికా ప్రాసిక్యూటర్లు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని కొట్టి పారేసింది. చట్టాలకు లోబడి తమ గ్రూపు నడుచుకుంటోందని వివరణ ఇచ్చింది. న్యాయపరంగా ముందుకెళ్లే అంశాన్ని పరిశీలిస్తున్నా మని పేర్కొంది. సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడంలో భాగంగా అదానీ గ్రూపు రూ.2,100 కోట్లు భారత అధికారులకు లంచం ఇవ్వజూపిందన్న ఆరోపణలతో పాటు, దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చారంటూ అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. గౌతమ్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదైనట్లు అక్కడి అధికారులు పేర్కొన్నారు. ఈనేపథ్యంలో అదానీ గ్రూపు స్టాక్స్ భారీగా పడ్డాయి. ఈ వ్యవహారం రాజకీయంగానూ దుమారం రేపింది. దీంతో కాంగ్రెస్, భాజపాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. అదానీ గ్రూపుపై పెద్దఎత్తున ఆరోపణలు రావడంపై ఆ గ్రూపు స్పందించింది. అవి కేవలం నేరారోపణలు మాత్రమేనని అదానీ గ్రూపు ప్రతినిధి పేర్కొన్నారు. దోషులుగా రుజువయ్యే వరకు నిందితులను నిర్దోషులుగానే భావించాల్సి ఉంటుందన్నారు. పాలనా వ్యవహారాల్లో, పారదర్శకత విషయంలో అదానీ గ్రూపు ఎప్పుడూ అత్యున్నత ప్రమాణాలు పాటిస్తుందన్నారు. తాము కార్యకలాపాలు నిర్వహించే ప్రతిచోటా వీటిని పాటిస్తూ వస్తున్నామన్నారు. చట్టాలను గౌరవిస్తూ, వాటికి లోబడి నడుచుకుంటున్నందున వాటాదారులు, భాగస్వాములు, ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదానీ గ్రూపు ఓ ప్రకటనలో పేర్కొంది.

### చట్టాలకు లోబడే నడుచుకుంటాం

మొదటిపేజీ తరువాయి..ు

నమోదయ్యాయని అమెరికా అధికారులు పేర్కొన్నారు. ఈ దెబ్బతో అదానీ స్టాక్స్ భారీగా పతనం అయ్యాయి. మరోవైపు రాజకీయాల్లోనూ ఈ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. అదానీ గ్రూప్స్ కంపెనీలతో ఒప్పందం చేసుకున్న ప్రభుత్వాలపై విమర్శలు వస్తున్నాయి. ఈ వ్యవహారంతో బీజేపీపై నేతలు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. దేశంలో ప్రధాని అండతో అదానీ కుంభకోణాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## వచ్చే నెల తొలివారంలో టీజీపీఎస్సీ గ్రూప్ 2 హాల్ టికెట్లు విడుదల

హైదరాబాద్,నవంబర్21(వెలుతురు):
తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇప్పటికే టీజీపీఎస్సీ విడుదల చేసిన సంగతి తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఆయా రోజుల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ 1, 3 పరీక్షలు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్ 2, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. ఇక గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను డిసెంబర్ 9 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని టీజీపీఎస్సీ తెలిపింది. ఈ మేరకు తాజాగా ప్రకటన జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 783 గ్రూప్ 2 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ ఉద్యోగాలకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే.మొత్తం 18 విభాగాల్లో 783 పోస్టులను టీజీపీఎస్సీ భర్తీకి గత ఏడాది గ్రూప్ 2 ఉద్యోగ ప్రకటన జారీచేసిన సంగతి తెలిసిందే. 2023 జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు కూడా స్వీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5,51,943 మంది అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే మూడు సార్లు వివిధ కారణాలతో గ్రూప్ 2 పరీక్ష వాయిదా పడింది. మరోవైపు గ్రూప్ 2 పోస్టుల సంఖ్య పెంచాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.
దీనిపై ఇప్పటి వరకు స్పదించని రేవంత్ సర్కార్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసుకుంటుంది. గత డీఎస్సీలో కూడా ప్రభుత్వం ఇలాంటి వైఖరే అనుసరించింది. డీఎస్సీ పరీక్షలను నెల రోజుల పాటు వాయిదా వేయాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు నిరసనలు చేపట్టినా.. కనీసం పట్టించుకోకుండా మొండి వైఖరితో పరీక్షలు నిర్వహించింది. కనీసం గ్రూప్ 2 పోస్టుల పెంపు విషయంలో అయినా సర్కార్ కరుణిస్తుందేమోనని నిరుద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్నారు. కానీ ప్రభుత్వ తీరు ఇందుకు భిన్నంగా ఉండటం గమనార్హం. ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే..

## అదానీతో అనుబంధం దేశానికే అవమానం

మొదటిపేజీ తరువాయి..

నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆసక్తికర ట్వీట్ చేశారు. అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు.. భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడని విమర్శించారు. అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం, అరిష్టమన్నారు. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఎంత ఇవ్వజూపిండో, మూసీలో అదానీ వాటా ఎంతో అంటూ ప్రశ్నించారు. ఇలాంటి మోసగాడికి.. దగాకోరుకా.. తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారంటూ మండిపడ్డారు. తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలని.. అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలు అన్నీ బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయు క్తులలో మీ భడే భాయ్ వాటాఎంత ? మీ అదానీ భాయ్ వాటా ఎంత? మీ హైకమాండ్ వాటా ఎంత? అంటూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా నిలదీశారు.గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్‌తో పాటు మరో ఏడుగురిపై అభియోగాలు నమోదయ్యాయి. అదానీ, అనుబంధ సంస్థలు 20 సంవత్సరాల్లో రెండు బిలియన్ డాలర్ల లాభం పొం సోలార్ పవర్ ప్లాంట్ ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు 265 మిలియన్ డాలర్ల లంచాలు ఇవ్వ జూపినట్లుగా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అమెరికాతో పాటు ఇంటర్‌నేషనల్ ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధులను సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించారని అభియోగాలు మోపారు.అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా కంపెనీ మూడు బిలియన్ డాలర్లకుపైగా రుణాలు, బాండ్లను సేకరించినట్లుగా న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకుపైగా సేకరించినట్లుగా ఆరోపించింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించలేని రేవంత్.. మహిళలను కోటీశ్వరులను చేస్తాడట అంటూ మండిపడ్డారు. రోజుకో గురుకుల పాఠశాలలో ఆహారం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నడూ లేనిది గురుకుల పాఠశాల్లో ఇప్పటి వరకు 40 మందికి పైగా విద్యార్థులు మరణించారని చెప్పారు.

పిల్లలు పిట్టల్లా రాలుతుంటే దిద్దుబాటు చర్యలు తీసుకోకుండా వేదికల మీదికెక్కి పిట్టలదొర మాటలు చెబుతున్నాడని విమర్శించారు. తల్లికి బువ్వ పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయించాడట అని ఎద్దేవా చేశారు. దవాఖానల్లో విద్యార్థులు, చెరసాలలో రైతన్నలు, ఆందోళనలో నిరుద్యోగులు.. జాగో తెలంగాణ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది

మొదటిపేజీ తరువాయి..

పెంచదు. పోలీసులు అవినీతికి పాల్పడకూడదు. ఐపీఎస్ లాంటి ఉద్యోగంలో కూడా జీతాలు అంతంత మాత్రమే. పోలీస్ శాఖలో మెల్లమెల్లగా జీతాలు పెరుగుతూనే ఉంటాయి. పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది. ఒక పరిస్థితిలో నేను కూడా రాజీనామా చేసి వెళ్ళలనుకున్నా. శిక్షణ తీసుకున్నవారు మీ సేవల ద్వారా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురండి‘ అంటూ సీపీ ఆనంద్ పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 8,047 మంది పోలీస్ కానిస్టేబుల్స్ శిక్షణ పొందారని.. ఇందులో 4,100 సివిల్, 3,685 మంది ఏఆర్ 2,028 కమ్యూనికేషన్స్, 18 మంది పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఉన్నారని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ..
ఇందులో నుంచి హైదరాబాద్ పోలీస్ శాఖకు 1,128 మందిని ట్రైనింగ్ కోసం కేటాయించినట్లు చెప్పారు. ఇప్పుడు 747 మంది దీక్షత్ పాసింగ్ అవుట్ పరేడ్ చేశారన్నారు. 3,081 మంది మహిళల కానిస్టేబుల్స్ పోలీస్ శిక్షణ పొందారన్నారు. 1992లో తాను ఐపీఎస్ శిక్షణ పొందాను పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. అప్పుడు 80 మంది ట్రైనీ ఐపీఎస్‌లు పాల్గొన్నాం. వర్షం పడుతున్నా పరేడ్ పూర్తి చేశాం‘ అంటూ ఆనాటి విషయాలను గుర్తుచేశారు సీపీ. శిక్షణ పొంది పోలీస్ శాఖలో 35 ఏళ్లు గడపబోతున్నారని... శిక్షణ పొందిన వారు అకుంఠిత దీక్షతో పని చేయాలని సూచించారు. పోలీసులు రాజ్యాంగానికి విధేయత చూపాలన్నారు. పోలీసులు నిజాయితీగా, న్యాయంగా పనిచేయాలని తెలిపారు. ప్రజల మాన, ప్రాణాలు కాపాడడంలో కర్తవ్యం నెరవేర్చాలని స్పష్టం చేశారు. పోలీస్ డ్యూటీ అంటే ఒత్తిడితో కూడుకున్నదని ఆయన తెలిపారు.

అలాగే పోలీసులకు సీపీ ముఖ్య సూచన చేశారు. కాగా.. తెలంగాణా పోలీస్ అకాడమీలో కానిస్టేబుల్స్ నాలుగవ పాసింగ్ ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి డీజీపీ జితేందర్, పోలీసులు ఉన్నతాధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఆర్, సివిల్, ఎస్ఏఆర్‌సీపీఎల్, ఐటీ, సీఏఎస్‌పీటీఓ విభాగాలకు చెందిన 8,047 మంది స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ విజయవంతమైంది. ఫిబ్రవరి21, 2024లో స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ మొదలైంది. రాష్ట్రంలో మొత్తం 19 ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ జరిగింది. కానిస్టేబుల్ శిక్షణ పొందిన వారిలో 5709 పురుషులు, 2338 మహిళ అభ్యర్థులు ఉన్నారు. ట్రైనీ కానిస్టేబుల్స్‌కు సమగ్రంగా అన్ని అంశాలపై శిక్షణ పూర్తి అయ్యింది. సివిల్, క్రిమినల్, సైబర్ కేసులు, ఎన్‌డీపీఎస్ యాక్ట్, క్రైమ్, సెల్ఫ్ డిఫెన్స్ ఇలా చాలా అంశాలపై ట్రైనింగ్ జరిగింది. కానిస్టేబుల్స్‌లో గ్రాడ్యుయేషన్ 5470 , పోస్ట్ గ్రాడ్యుయేషన్ 1361 చదివిన వారు ఉన్నారు. ఇందులో టెక్నికల్1755, నాన్ టెక్నికల్ 5505, లా పూర్తి చేసుకున్న వారు 15 మంది ఉన్నారు. నేడు పాసింగ్ ఔట్ పరేడ్ తరువాత తెలంగాణ పౌరుల సేవలో 8,047 మంది కానిస్టేబుల్స్ పాల్గొననున్నారు.

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల మీద ఉన్న శ్రద్ధ
# బీసీలపై ప్రధాని మోడీ లేకపాయే..!

**- ఆగ్రహం వ్యక్తం చేసిన బీసీ నేత లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 21:** ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల మీద ఉన్న శ్రద్ధ బీసీ రిజర్వేషన్ల పెంపు మీద లేకపాయే నేనూ బీసీ ప్రధానిని అని చెప్పుకునే నరేంద్ర మోదీకి అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విచారం వ్యక్తం చేశారు. చరిత్రలో మొదటిసారిగా ఉన్న జనాభా కంటే ఎక్కువ రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందని లింగంగౌడ్ అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తున్న పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం రాత్రికి రాత్రే ఎలాంటి అధ్యయనం లేకుండా ఈడబ్ల్యూఎస్ పేరు మీద అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు కట్టబెట్టారని ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచమని అడిగితే మీరు ఎంత శాతమని ?? మీకు ఏ లెక్కలున్నాయని అడుగుతున్న కేంద్ర ప్రభుత్వం మరి ఇప్పుడు ఏ లెక్కలున్నాయని అగ్రవర్ణాలకు ఒక్క రోజునే రాత్రికి రాత్రే 10 శాతం రిజర్వేషన్లు కల్పించారని లింగంగౌడ్ ప్రశ్నించారు. బీసీలకు కూడా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు.


# గాంధీ భవన్ ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి

**-300 ప్రజా సమస్యల వినతులు స్వీకరించిన భట్టి**

**వినతుల పరిష్కారంకు కృషి**

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 21:** గురువారం మంత్రుల ముఖాముఖి కార్యక్రమం లో భాగంగా గాంధీ భవన్ లో కార్యకర్తలను, ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమస్యలపై ఇచ్చిన వినతి పత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 3 వందలకు పైగా వినతులు వచ్చాయి, వినతుల్లో ముఖ్యంగా ఇళ్ల, పెన్షన్ల సమస్యలు, జూనియర్ లెక్చరర్ల పోస్టుల భర్తీ,





ట్రాన్స్కో-జెన్కోలో ఖాళీల భర్తీ వంటి సమస్యలు లేవనెత్తారు, వారికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చివాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకే పార్టీ పదవులు కట్టబెడుతుందని అందుకు నిదర్శనమే నిన్న మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య నియామకం జరిగిందన్నారు,ఎవ్వరూ అధైర్య పడకండి మనది ప్రజల పాలన , ప్రజా ప్రభుత్వం, ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తామనీ భట్టి విక్రమార్క అన్నారు.గత ప్రభుత్వానిది గడిలా పాలన. మాది ప్రజా పాలన అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తాము నిత్యం పని చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏమ్మెల్యే శంకర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు అద్దంకి దయాకర్. తదితరులు పాల్గొన్నారు.



## ఎస్టి పి కార్మికుల కోసం
# ఉచిత వైద్య శిబిరం

**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 21:** శ్రీ రామానుజ సేవా ట్రస్ట్, జనహిత సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కిమ్స్ ఆసుపత్రి సహకారంతో అంబర్‌పేట్‌లోని మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్ టి పి) లో పనిచేస్తున్న కార్మికుల కోసం గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

ఈ వైద్య శిబిరాన్ని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కే.అశోక్ రెడ్డి, ఐఏఎస్, జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్, ఐఏఎస్, ఎస్ టి పి జిఏమ్




సుబ్రమణ్యం, శ్రీ రామానుజ సేవా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ జీవీ. ధనుంజయ్ లతో కలిసి ఆయన శిబిరాన్ని ప్రారంభించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో పనిచేసే కార్మికులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. కార్మికులతో స్వయంగా మాట్లాడారు. ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. తమ సంస్థ లో పనిచేస్తున్న కార్మికుల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. అనంతరం ఎస్ టి పి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ శిబిరంలో ఆర్థోపెడిక్, జనరల్ ఫిజీషియన్, గైనకాలజి విభాగాల వైద్యులు బీపీ, షుగర్, హిమోగ్లోబిన్, ఇసిజి లను పరీక్షించి, వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని మందులను అందజేశారు. భారత్ వికాస్ పరిషత్ ద్వారా హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్నవారికి ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను అందజేశారు. ఈ శిబిరంలో జలమండలి ఆఫీసర్ పీ అండ్ ఏ మహేష్ కుమార్, రామంతాపూర్ డివిజన్ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్, డీజీఎం లు రాజ్ కుమార్, నాగేశ్వర రావు, వినోద్ కుమార్, మేనేజర్ లు కల్యాణి, భానుచందర్, జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు నర్సింహమూర్తి, వెంకట నారాయణ, నర్సింగ్ రావు, భారత్ వికాస్ పరిషత్ కన్వీనర్ సదాశివ రెడ్డిలు పాల్గొన్నారు.





## ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ
# పనితీరు భేష్..

**సీడీటీఐ శిక్షణా తీరును అభినందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**సీఎఫ్ఎస్ఎల్, ఎన్ఎఫ్సీఎల్, సీడీటీఐ సంస్థలను సందర్శించిన కేంద్ర మంత్రి**

**ప్రతి విభాగాన్ని పరిశీలించిన బండి సంజయ్**

**అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దడం అభినందనీయమన్న కేంద్ర మంత్రి**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 21:** భారతదేశంలో ఎక్కడ ఎలాంటి నేరాలు జరిగినా నిందితులను పట్టుకునేందుకు దోహదపడే వ్యవస్థ సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ (సీఎఫ్ఎస్ఎల్) అని కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. హత్యలు, అత్యా చారాలు, దొంగతనాలతోపాటు నార్కొటిక్, సైబర్, మనీ లాండరింగ్ నేరాలకు పాల్పడిన దోషులను పట్టుకునేందుకు దొహదపడేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో సీఎఫ్ఎస్-ఎల్ సంస్థను తీర్చిదిద్దిం దని పేర్కొన్నారు. గురువారం రోజున మధ్యాహ్నం మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌తో కలిసి హైదరాబాద్ రామాంతాపూర్‌లోని సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ (సీఎఫ్ఎస్ఎల్), నేషనల్ సైన్స్ ఫోరెన్సిక్ లాబోరేటరీ (ఎన్సీఎఫ్ఎల్), సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ (సీడీటీఐ) సంస్థలను కేంద్ర మంత్రి సందర్శించారు. మధ్యాహ్నం 2 గంటలకు విచ్చేసిన బండి సంజయ్ దాదాపు రెండున్నర గంటలపాటు అక్కడే గడిపారు. ఆయా సంస్థల్లోని ప్రతి విభాగానికి వెళ్లి పరిశీలించారు. అధికారులతో సమా వేశమై ఆయా విభాగాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. దక్షిణ భారత దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఈ సంస్థలు హైదరాబాద్ లో ఉండటం గర్వకారణమన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి వేలాది



కేసుల పరిష్కారానికి ఈ సంస్థలను సంప్రదించడంతోపాటు నేర పరిశోధనకు అవసరమైన ప్రామాణిక పత్రాలను సీఎఫ్ఎల్ఎల్ అందజేస్తోందని అధికారులు కేంద్ర మంత్రికి వివరించారు.

తొలుత సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీని సంద ర్శించిన బండి సంజయ్ ను సంస్థ జాతీయ విభాగం డైరెక్టర్ ఎస్.కే.జైన్, హైదరాబాద్ ఇంఛార్జ్ రాజీవ్ గిరోటీ స్వాగతం పలికారు. ఈ సంస్థ ఉన్నతాధికారులతో సమావేశమైన కేంద్ర మంత్రి సీఎఫ్ఎస్ఎల్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ ఫోరెన్సిక్ డివిజన్, ఆక్సిజన్ ఫోరెన్సిక్ డివిజన్, డీఎన్ఏ, బయాలజీ డివిజన్, నార్కోటిక్, కెమిస్ట్రీ డివిజన్, ఫిజిక్స్ డివిజన్, సైకాలజీ డివిజన్ తోపాటు డాక్యుమెంటేషన్ డివిజన్లను సందర్శించారు. క్లిష్టమైన కేసుల పరిష్కారంలో అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ కార్యాచరణపై అధికారులను అడిగి తెలుసుకోవడంతోపాటు కేంద్రం నుండి అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు తగిన ప్రతిపాదనలను కోరారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ చేతులు మీదుగా సంస్థ ఆవరణలో మొక్కలు నాటారు.

అనంతరం ఎన్సీఎఫ్ఎల్, సీడీటీఐ సంస్థలను కేంద్ర మంత్రి సందర్శించారు. అక్కడ సైతం ప్రతి విభాగాన్ని సంద ర్శించారు. అధికారులతో సమావేశమయ్యారు. ఆయా సంస్థల పనితీరుపై సంబంధిత శాఖ అధికారులు పవర్ పాయింట్ ఇచ్చారు.

పోలీసులకు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు, న్యాయవాదు లకు ఇప్పటి వరకు 39,167 మందికి సీటీడీఐ అధికారులు ప్రత్యేక శిక్షణనివ్వడంతోపాటు సైబర్ నేరాలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పిస్తున్న విషయాన్ని తెలుసుకున్న కేంద్ర మంత్రి సంస్థ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.





# పీఎం జన్ మన్ పథకంతో ఆదివాసీల అభివృద్ధికి కృషి

**అదిలాబాద్ జిల్లా మొలల గుట్ట పోతుగూడలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ నగేష్, ఎంఎల్ఏ పాయల్ శంకర్**

**ఆదిలాబాద్ వెలుతురు నవంబర్ 21:** దేశ వ్యాప్తంగా ఉన్న మారుమూల ప్రాంతాల్లోని ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్(పీఎం జన్ మన్ యోజన)పథకంలి ప్రవేశ పెట్టిందని అదిలాబాద్ ఎంపీ నగేష్, ఎంఎల్ఏ పాయల్ శంకర్ అన్నారు. గురువారం అదిలాబాద్ జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాలైన పొతూగూడ, మొలల గుట్టలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎం జన్ మన్ యోజన పథకం ఆదివాసీ, గిరిజన గ్రామాలకు వరంగా అభివర్ణించారు. ఈ పథకం ప్రవేశ పెట్టిన మోడీ గారికి మనమందరం రుణపడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా మరో ఐదు ఏళ్ళులో గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందనున్నట్లు వారు ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ ప్రాంతంలో నెట్ వర్క్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

గతంలో ఎన్నో ప్రభుత్వాలు ఎంతో మంది ప్రధాన మంత్రులు పనిచేశారు కానీ ఏ ఒక్క పార్టీ గిరిజనుల కోసం



గిరిజనుల సంక్షేమాని కోసం పాటుపడింది లేదని ఆయన అన్నారు పార్టీలకతీతంగా జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాలను ఎంపిక చేసి ఆ గ్రామంలో మంచినీటి వసతి రోడ్డు సౌకర్యం విద్య వైద్య ఆరోగ్య స్థితులను మెరుగుపరచడమే ధ్యేయంగా నేరుగా నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు గ్రామానికి సిగ్నల్ సమస్య ఉందని నెట్వర్క్ సరిగా రావడం లేదని గ్రామస్తులు చెప్పారని ఈ విషయంలో ఇప్పటికే నేను పార్లమెంట్ సభ్యుడు నగేష్ గారు చర్చించామని అన్నారు జిల్లాలో నెట్వర్క్ లేని గ్రామాలను గుర్తించి ప్రతి ఒక్క గ్రామానికి సిగ్నల్ వచ్చేలా కృషి చేస్తామని ఆయన అన్నారు అదిలాబాద్ దేశవ్యాప్తంగా వెనుకబడిన గిరిజన గ్రామాల్లో



యువత ఉపాధి కల్పించడంతోపాటు కనీస సౌకర్యాలు కల్పించే ధ్యేయంగా ప్రధానమంత్రి నిధులు మంజూరు చేశారని ఆయన అన్నారు గిరిజన గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి ప్రణాళికబద్ధంగా పూర్తి చేయడమే లక్ష్యంగా నిధులు మంజూరు అవుతాయని ఆయన అన్నారు ఈ సందర్భంగా రూపాయల 60 లక్షల వేయంతో నిర్మించనున్న పనులకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంతోష్ దయాకర్ సుభాష్ అశోక్ రెడ్డి స్వామి అశోక్. ముకుంద్. తుకారం ధరం పాల్ .పటేల్ తదితరులు పాల్గొన్నారు

# గురుకులాలా? నరక కూపాలా?

**సిఎం ఆదేశాలకే లెక్కలేదా?**

**భోజనం వికటించి ఆసుపత్రుల పాలౌతున్న విద్యార్థులు**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 21:**

ఇటీవల కాలంలో అనేక గురుకులాలు, హాస్టళ్లు, ప్రభుత్వ విద్యాలయాల్లో ఫడ్ పాయిజన్ తో పిల్లలు తరచుగా అనారోగ్యం పాలౌతున్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇక నుండి కలెక్టర్లందరు విధిగా ప్రభుత్వ విద్యాసంస్థలు తనిఖీలు చేయాలనీ ఆదేశించారు. నాతో పాటుగా ఎమల్యేలు, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా తనిఖీలు చేస్తామని అన్నారు.

కానీ వాస్తవం అందుకు అణుగుణంగా లేదు. ప్రతి రోజూ ఏదో ఒక చోట ఫుడ్ పాయిజన్ తో బడి పిల్లలు ఆసుపత్రుల పాలౌతున్నారు. గురుకులాల్లో కుక్క కాట్లు, ఎలుకలు పందికొక్కులు, పాము కాట్లు సర్వసాధారణం అయిపోయాయి. గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలపై పటిష్టమైన పర్యవేక్షణ సరిగా లేనందున, ముఖ్యమంత్రి గారు స్వయంగా సంబంధిత విభాగాల శాఖాదిపతులతో సమీక్షా సమావేశం నిర్వహించి కఠినమైన ఆదేశాలు ఇస్తే తప్ప ఈ సమస్యలకు ఫుల్ స్టాప్ పడదని, అందుకు వెంటనే ముఖ్యమంత్రే చొరవ తీసుకోవాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం (బిహెచ్ఎస్ఎస్) విజ్ఞప్తిచేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు డా గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ సంఘటనలు అనేకం జరుగుతున్నవి.

నాణ్యమైన భోజనము పెట్టడము లేదని కామారెడ్డి జిల్లా



బీబీపేట కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థినులు గత ఆదివారము తల్లిదండ్రుల తో కలిసి గంట పాటు ధర్నా నిర్వహించారు.

వాంకిడి గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థి విషాహారంతో అనారోగ్యం పాలై 20 రోజులుగా నిమ్స్ లో వెంటిలేటర్ పై ఇప్పటికీ కొట్టుమిట్టాడుతున్నడు. పాముకాటుకు గురైన ఓ విద్యార్థి నల్లగొండ జిల్లాలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

తాజాగా నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు విషాహారం తో (ఫుడ్ పాయిజన్) దాదాపు 100 మంది విద్యార్థులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్నారు. ఇందులో 16 మంది విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉండడంతో మక్తల్ మరియు జిల్లా కేంద్ర ఆసుపత్రికి పంపించి చికిత్స అందిస్తున్నారు. మధ్యాహ్న భోజనం సరిగా ఉండడంలేదని ప్రధానోపాధ్యయులు, ఉపాధ్యాయులకు చెప్తున్నా పట్టించుకోవడం లేదని, పైగా పిల్లలను భయపెడుతూ విషయం బయటకు రాకుండా చూస్తున్నారని ఆరోపిస్తూ విధ్యార్థుల తల్లిదండ్రులు నిన్నటి రోజున ధర్నాకు కూడా దిగారు. ఈ పాఠశాలలో ఇటీవలకాలంలో ఫుడ్ పాయిజన్ కావడం ఇది మూడవసారి అని విద్యార్థులు చెప్తున్నారు.

ఐతే నారాయణపేట జిల్లా మాగనూరు పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి నిన్న అస్వస్థతకు గురైన సంఘటనపై సీ ఎం రేవంత్ రెడ్డి గారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధిత విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని విద్యార్థులకు పోషకాహారం అందించే విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని,ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇకముందు ఇలాంటి ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగితే ఆయా జిల్లాల కలెక్టర్లు, డి ఇ ఓ లను బాధ్యులను చేస్తూ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తుంది. గురుకులాలు, హాస్టళ్లు, ప్రభుత్వ స్కూళ్ళల్లో పెట్టే భోజనము నాణ్యతలో మార్పు రావడం లేదని, పిల్లలకు పోషక విలువలతో కూడిన భోజనము పెట్టేలా అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలనీ వారు కోరారు.


**ఇంజమూరి రఘునందన్,**
సెల్ : 9866102962
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్)




# సంపాదకీయం

## ఐరాస దాని ఉనికి ఎక్కడ?

ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టుపై జర్మనీ, అమెరికాలు చేసిన వ్యాఖ్యలకు మన విదేశాంగ శాఖ ఘాటుగా సమాధానమిచ్చింది. వాటి కనుసన్నల్లో పని చేస్తున్న ఐక్యరాజ్య సమితి సైతం ఈ అంశంలో జోక్యం చేసుకుంటూ మనదేశానికి ఎన్నికల విషయంలో సలహా ఇచ్చింది. కేజ్రీవాల్ అరెస్టు నేపథ్యంలో మనదేశంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తగిన జాగ్రత్తలు పాటించాలని ఐరాస సూచించింది.

అయితే, ఐరాస మన ఎన్నికల విషయంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉంది. ఐరాస పేరుకు మాత్రమే ఉంది. తన ఉనికిని అది కాపాడుకోలేకపోతోంది. దేశాల మధ్య ఘర్ష ణలను నివారించడం, ప్రపంచంలో ఎక్కడా యుద్ధాలు జరగకుండా చూడటం, శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పటం ఇవీ ఐక్యరాజ్యసమితి స్థాపనోద్దేశ్యాలు. ఆ సంస్థ ఏర్పడిన నాటి నుంచి తన బాధ్యతలను నెరవే ర్చిన దాఖలాలు ఏవీ లేవు. కనీసం ఉద్రిక్తతలను తగ్గిం చేందుకు కృషి చేసిన దృష్టాంతాలు కూడా లేవు. దేశాల మధ్య యుద్ధాలు సంభవించినప్పుడు శాంతిని పాటిం చాలంటూ ఒక ప్రకటన జారీ చేసి ఊరుకుంటుంది. ఐక్యరాజ్య సమితిని ప్రపంచంలో ఏ దేశమూ పట్టించు కోవడం లేదు. వియత్నాం,ఇరాక్-ఇరాన్‌యుద్ధం, అఫ్గాన్‌లో అంతర్యుద్ధంఇలా చెప్పుకుంటూ పోతే ప్రపంచంలోని వివిధ దేశాల్లో జరిగిన ఘర్షణలను నివా రించడంలో సమితి పూర్తిగా విఫలమైంది.

తాజాగా, ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య, ఉక్రెయిన్-రష్యాల మధ్య యుద్ధాలను సమితి



నివారించలేకపోయింది. సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనీ గుటెరెస్ పాలస్తీనాలోని గాజా ప్రాంతంలోని పరిస్థితిని కళ్ళారా చూసి మానవీ య సాయాన్ని తక్షణం అందించాలనీ, ఆహారం, ఇతర సామగ్రి సరఫరా గాజాలోని అన్ని ప్రాంతాలకూ నిరా టంకంగా జరిగేలా చూడాలని గత వారం విజ్ఞప్తి చేశారు. అయినా ఎవరూ పట్టించుకోలేదు. తాజాగా, అంతర్జాతీ య న్యాయస్థానం ఈ విషయమై ఇజ్రాయెల్‌కి ఆదేశాలు జారీ చేసింది. సమితి ఆదేశాలను ఏ దేశమూ ఖాతరు చేయడం లేదనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏం కావా లి? అటువంటి సంస్థ మన దేశంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా, సక్రమంగా జరుగుతుందని ఆశిస్తున్నట్టు ప్రకటించింది. మన దేశంలో సార్వత్రిక ఎన్నికలు క్రమం తప్పకుండా జరుగుతున్నాయి. ఇప్పుడు 18వ సార్వత్రి క ఎన్నికలకు దేశం యావత్తు సిద్ధమవుతోంది.

ఈ తరుణంలో భారత్‌లో ఎన్నికలను ఎలా జరపాలో, ఎటువం టి జాగ్రత్తలు తీసుకోవాలో ఐక్యరాజ్య సమితి సుద్దులు చెప్పడాన్ని ఏమనుకోవాలి? గడువు ప్రకారం ఎన్నికలు జరిపించకుండా, మొత్తం అధికారాన్ని తమ చేతుల్లోకి తీసుకుని, రాజ్యాంగాలను మార్చివేస్తూ అధికార పీఠాల పై శాశ్వతంగా తిష్టవేస్తున్న సైనికాధికారులు, నియంత ల జోలికి వెళ్ళకుండా ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వా మ్య దేశమైన మనదేశానికి సలహాలివ్వడాన్ని ఏమనుకో వాలి? ఇజ్రాయెల్,రష్యాలు సాగిస్తున్న యుద్ధంలో పాల స్తీనా, ఉక్రెయిన్‌లలో వేలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ మారణహోమాలను నివారించలేక పోయిన సమితికి భారత్‌లోని అంతర్గత పరిస్థితిని గురించి మాట్లాడే హక్కు ఎక్కడిది? భారత్‌లో జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటువేసేందుకు తగిన వాతావరణాన్ని కల్పించాలంటూ సలహా ఇవ్వడం సమితి దుస్సాహసం కాక మరేమిటి? కొద్ది రోజుల క్రితం భద్రతా మండలి తొలిసారిగా ఇజ్రాయెల్ దళాల దాడు లు ఆపాలని కోరుతూ చేసిన తీర్మానంపై అమెరికా ఓటిం గ్‌లో పాల్గొనలేదు. మొత్తం 15 దేశాల్లో 14దేశాలు ఈ ఓటింగ్‌లో పాల్గొన్నాయి. అగ్రరాజ్యమైన అమెరికాకి ఇజ్రాయెల్ ఆప్త దేశమన్న సంగతి యావత్ ప్రపంచానికీ తెలుసు. అగ్రరాజ్యం హోదాను వెలగబెడుతున్న అమెరి కాను ఎందుకు ఓటింగ్‌లో పాల్గొనలేదని సమితి ప్రశ్నించిందా? ఆ తీర్మానంపై వీటో చేయకపోవడమే గొప్ప అన్నట్టు సమితి ప్రధానకార్యదర్శి గుటెరెస్ వ్యాఖ్యానించారు.

ఇలాంటి సందర్భాల్లోనే అగ్రరాజ్యం స్పందించాలి. లేకపోతే దానికి ఆ హోదా ఎందుకు? ఈ విషయమై చెప్పేవారెవరు? భారత్‌లో ఏ చిన్న సంఘట న చోటు చేసుకున్నా, స్పందించే దేశాలు అమెరికాను ప్రశ్నించలేవు. అలాగే, ఆర్థికరంగంలో అమెరికాతో పోటీ పడుతూ అగ్రరాజ్యస్థానంపై ఆశలు పెట్టుకున్న చైనాలో సైతం మానవ హక్కులు అధ్వాన్నంగా ఉన్నా యి. చైనా, రష్యాలలో అధ్యక్షులుగా ఉన్న జిన్‌పింగ్, పుతిన్‌లు జీవితకాల అధ్యక్షులుగా కొనసాగేందుకు రాజ్యాంగాలను మార్చేస్తున్నారు. ఐక్యరాజ్య సమితి ముందుగా తన బాధ్యతలను నెరవేర్చి భారత్ వంటి దేశాలకు సలహాలిస్తే సమంజసంగా ఉంటుంది.

## మూడో ప్రపంచ యుద్ధం తప్పదా..?

### పలు దేశాల మధ్య రోజురోజుకూ పెరుగుతున్న ఉద్రిక్తతలు

పలు దేశాల మధ్య నెలకొన్న వివాదాల నేపథ్యంలో యుద్ధ మేఘాలు బలంగా కమ్ముకున్నాయి. ఇప్పటికే /ఉకట్రయిన్ - రష్యా, ఇజ్రాయెల్- ఇరాన్ దేశాల మధ్య యుద్ధం కొనసాగుతున్నది. రెండు వైపులా ప్రాణ, ఆస్తి నష్టం విపరీతంగా జరిగింది. అయినా ఆయా దేశాలు వెనక్కి తగ్గడం లేదు. ఏ క్షణాన ఏ బాంబు వచ్చి తమపై పడుతుందోనని ఆయా దేశాల్లో సామాన్యులు భిక్కు భిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజల కష్టాలు మామూలుగా లేవు. పిల్లలు, పెద్దలు, మహిళలు ఇలా మరణాల రేటు విపరీతంగా ఉంది. యుద్ధోన్మాదం కారణంగా ఆయా దేశాల్లో ఆహార నిల్వలు భారీగా తగ్గిపోయాయి. ఇక అగ్రదేశాలు కూడా ఇరువర్గాల పక్షాన నిలబడ్డాయి. రష్యాలి- ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమై ఇప్పటికే ఏడాది దాటింది. చిన్న దేశమైన ఉక్రెయిన్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. తాజాగా అమెరికా అందించిన మిస్సైళ్లను రష్యా పై ప్రయోగించింది. దీంతో రష్యాకు కలుక్కుమంది. వెంటనే తమ అణు విధానాన్ని మార్చుకుంటున్నట్లు ప్రకటించింది. దీంతో అప్రమత్తమైన అమెరికా హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా గనుక రంగంలోకి దిగితే ఇక నాటో దేశాల దళాలు కూడా ఈ యుద్ధంలో పాల్గొనే అవకాశం ఉంది. రష్యాకు గట్టి బుద్ధి చెప్పాలని అమెరికా కూడా భావిస్తున్నట్లు కనిపిస్తున్నది. ఇక హమాస్, ఇరాన్, ఇజ్రాయెల్ ల మధ్య ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేలా లేవు. ఇజ్రాయెల్ వరుస దాడులతో ఇరాన్ లో విధ్వంసం కొనసాగుతున్నది. ఇప్పటికే హమాస్ నేతలను మట్టుబెట్టిన ఇజ్రాయెల్ ఇక ఇరాన్ కు గట్టి బుద్ధి చెప్పాలని భావిస్తున్నది. ఇజ్రాయెల్ దళాల దూకుడుకు ఇరాన్ అడ్డుకట్ట వేయలేకపోతున్నదనే వార్తలు బయటకు వస్తున్నాయి. ఏ క్షణమైన ఈ యుద్ధం మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తున్నది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకోవడమే



దీనికి కారణంగా కనిపిస్తున్నది. మరోవైపు ప్రపంచంలోని పలు దేశాల్లో పరిస్థితులు కూడా ఇలాగే ఉన్నాయి. ఇక ఇండియా విషయానికి వస్తే శత్రువు చుట్టు పక్కలా పాగా వేసేందుకు ప్రణాళిక లు వేస్తున్నాడు. ఇప్పటికే పలు మార్లు కవ్వింపు చర్యలకు దిగాడు. అటు పాకిస్థాన్‌తో కలిసి కుట్రలు చేస్తున్నట్టు సమాచారమందుతున్నది. అటు తైవాన్ పై దురాక్రమణకు సిద్ధమవుతున్నట్లుగా నే చైనా దళాలు పలు చర్యలు చేపట్టారు. మిలటరీ ఆపరేషన్లు, వైమానిక కవాతులు ఇటీవల నిర్వహించారు. భారత్ చుట్టూ ఉన్న సముద్ర జలాలతో పాటు ఈశాన్య రాష్ట్రాలపై తమ అధిపత్యం కొనసాగాలని చైనా పాలకులు భావిస్తున్నారు. అందుకే సరిహద్దు వెంట కొన్ని కవ్వింపు చర్యలకు దిగుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో భారత్. కు ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త వాతావరణం ఎటు దారి తీస్తుందోననే ఉత్కంఠ నెలకొంది.

# కాలుష్య కారకులే ఖర్చు భరించాలి

ఆచరణ లేకుంటే అంతర్జాతీయ అంగీకారాలన్నీ యేళ్ల తరబడి వెక్కిరింపుల తెల్లకా గితాలే! వాతావరణ మార్పు దుష్పరిణామాలను ఎదుర్కొనేందుకు అజర్‌బైజాన్‌లోని 'బాకు'లో ఇపుడు జరుగుతున్న భాగస్వామ్య పక్షాల సదస్సు, 'కాప్29' తీరు ఇందుకు భిన్నంగా ఏం లేదు. సదస్సు మొదలై వారం దాటినా. 'ఎడతెగని భేటీ లు ముందుకుపడని అడుగులు' అన్నట్టుంది పరి స్థితి! అందుకే, భారత్ తన తీవ్ర అసంతృప్తిని, ఆగ్రహాన్నీ వ్యక్తం చేసింది. మాట ప్రకారం, ఇస్తానన్న 'క్లైమెట్ ఫైనాన్స్' నిధుల విడుదలపై నిబద్ధత చూపండని అభివృద్ధి చెందిన దేశాలను డిమాండ్ చేసింది. మరోవంక అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండో దఫా ఎన్నికవడంతో మొత్తం 'క్లైమెట్ ఫైనాన్స్' నిధి మీదే నీలినీడలు కమ్ముకున్నాయి. మాటలకు చేతలకు పొంతన లేని సంపన్న దేశాల వైఖరి, 'ఐక్యరాజ్యసమితియుఎన్' లక్ష్యాలనే దెబ్బతీసేలా ఉంది. 'ఎందుకీ పరి స్థితి? ఎవరు కారకులు?' అన్న ప్రశ్నలు తలెత్తడం సహజం!

తిండికి తిప్పరాజు పనికి పోతరాజు' అనేది పాతబడిన సామెత. ప్రపంచంలో కొన్ని సంపన్న దేశాల వైఖరి అలానే ఉంది. అభివృద్ధి చెందిన దేశాలు ఆ స్థితిని సాధించడంలో ప్రకృతి వనరుల్ని ఇబ్బడి-ముబ్బడిగా వాడుకున్నాయి. దేశాలు అంగీకరించి, సంతకాలు పెట్టాయి. ఏటా భేటీ అవుతున్నాయి. పారిశ్రామికీకరణ కాలంనాటి సగటు ఉష్ణోగ్రతలపై, 2 డిగ్రీల సెల్సియస్‌కు మించి ఉష్ణోగ్రతలు పెరగనీయకుండా నియంత్రించాలని 'పారిస్ సదస్సు-2015'లో నిర్ణయించారు. పర్యావరణవేత్తలు అంచనా వేసిన దాని కన్నా వేగంగా ప్రమాదం ముంచుకు వస్తోందని చెప్పిన, 'వాతావరణ మార్పులపై అంతర్ ప్రభుత్వాల బృందం' (ఐపిసిసి) నివేదికల్ని బట్టి తర్వాత ఆ లక్ష్యాన్ని కూడా సవరించారు.

1.5 డిగ్రీల సెల్సియస్ లోపలే కట్టడిచేయాలని కొత్త లక్ష్యం నిర్దేశించారు. దీనికి, ప్రధానంగా శిలాజ ఇంధనాల వినియోగాన్ని కట్టడి చేసి, సౌరపవన -జల-హైడ్రోజన్ విద్యుత్తు వంటి పునర్వినియోగ -పునరుత్పాదక ప్రత్యామ్నాయ ఇంధనాల వైపు మళ్లాలని నిర్ణయించారు. యేటా భాగస్వామ్య పక్షాలు పాల్గొంటూ 'కాప్' సదస్సులు నిర్వహించి, ఎప్పటికప్పుడు లక్ష్యాల సాధన దిశలో నడకను సమీక్షించుకుంటున్నాయి. అలాంటి 29వ సదస్సు ఇప్పుడు అజర్‌బైజాన్ (పాత రష్యా సంయుక్త రాష్ట్రాల్లో భాగం) లోని 'బాకు'లో జరుగుతోంది. ఈ పరంపరలో 15వ సదస్సు కోపన్‌హెగన్ (డెన్మార్క్)లో, 2009 లో జరిగినప్పుడు ఒక నిర్దేశిత లక్ష్యాల' (ఎన్‌సిక్యూజీ) ప్రకారం నిధిని పెంచాల్సి ఉండగా, ఇవ్వని ఆర్థిక సహాయాన్ని ఇచ్చేసినట్టు చెప్పటమేమిటని ఆశ్చర్యపోతున్నాయి. 'మేము వివిధ రకాల ఆర్థిక సహాయాలకు సంసిద్ధంగా ఉన్నాం, పారదర్శకంగా ఉన్నాం' అని చెబుతారే తప్ప ఏదీ విదిల్చటం లేదని అభివృద్ధి చెందిన దేశాలపై విమర్శ ఉంది. 'ఇదుగో అదుగో అంటూ తీవ్ర జాప్యం చేస్తున్నారు, ఈ విషయాన్ని భారత్ తీవ్రంగా పరిగణిస్తోందని కాప్- 29లో భారత్ వైపు నుంచి సంప్రదింపుల్లో పాల్గనే డిప్యూటీ నరేశ్ సాహ పేర్కొన్నారు.

ఎక్కువ జనాభాతో, తక్కువ కర్బన ఉద్గారాలకు కారణమవుతున్న దక్షిణ ప్రపంచం (సౌత్ గ్లోబ్) 'వాతావరణ మార్పు' దుష్పరిణామాల్ని ఎదుర్కొనే, తగ్గించుకునే, అవర్చుకునే ఆర్థిక- సాంకేతిక వనరుల లేమితో సతమతమవుతోందని ఆయన పేర్కొన్నారు. వాతావరణ మార్పు దుష్ప్రభావాల వల్ల ఎక్కువగా నష్టపోయేది వెనుకబడిన, అభివృద్ధి చెందుతున్న దేశాలేనని ఐపిసిసి నివేదికలు కూడా చెబుతున్నాయి. రుతుక్రమం మారటం వల్ల అసాధారణ ఎండలు, వానలు, చలి తీవ్రతకు తోడు అతి, -అనావృష్టి వల్ల కరవులు-, వరదలు తలెత్తి ఆహారోత్పత్తి గణనీయంగా తగ్గే ప్రమాదన్ని కూడా ఈ నివేదికలు హెచ్చరించాయి.



వాతావరణ కాలుష్యానికి కారణమయ్యాయి. కాలక్రమంలో అదేమో, అందరి సమస్య అయి కూర్చుంది. 'ఇప్పటికే హద్దులు దాటాం, బొగ్గు, పెట్రోలు, సహజ వాయువు వంటి శిలాజ ఇంధనాలను అడ్డదిడ్డంగా వాడటం వల్ల పర్యావరణం పాడై వైపరీత్యాలు వస్తున్నాయి, అందుకని పరిమితులు విధించుకుందాం, సహజవనరుల్ని ఇకపై ఎవరమూ వాడొద్దు, ప్రత్యామ్నాయాలకు వెళ్దాం' అంటూ, అభివృద్ధి చెందిన దేశాలు ఇప్పుడు నీతి సూక్తులు వల్లిస్తున్నాయి. ఎలా ఉందంటే, నూరు ఎలకల్ని తిన్న పిల్లి 'హజ్'కు బయల్దేరినట్టుంది. 'అలా కాదు, ఇన్నేళ్లుగా మీరే అన్నీ అనుభవించారు, మీ జనాభాకు మించి ఎన్నో రెట్లు అధికంగా ఉమ్మడి ఆస్తి అయిన ప్రకృతి సహజ వనరుల్ని వాడారు, ఇంకా వాడుతున్నారు.

అలా, ఈ ప్రపంచ ప్రమాదం మీరే తెచ్చిపెట్టారు. మేం ఇప్పుడిప్పుడే అభివృద్ధి బాటపట్టాం. మమ్మల్ని అవేవీ వాడొద్దంటే ఎలా? మీ బాధ్యత ఎక్కువ కనుక కొంచెం నిధులు, కొంచెం సాంకేతిక సహాయం మాకు అందించండి, అందరం కలిసి పరిస్థితిని మెరుగుపరుద్దాం' అన్నాయి, అభివృద్ధి చెందుతున్న సమాజాలు. ఇది సమంజసమైన ప్రతిపాదనే అని యుఎన్ సమక్షంలో ప్రపంచ దేశాలు అంగీకరించాయి. 1972 లో స్టాక్‌హోమ్ (స్వీడన్)లో జరిగిన ప్రపంచ పర్యావరణ సదస్సు నుంచి ఎన్నెన్నో భేటీలు జరిగాయి. 1992 రియో (బ్రెజిల్) 'ధరిత్రి సదస్సు', 1992లోనే యుఎన్ ప్రత్యేక సదస్సు న్యూయార్క్‌లో జరిగాయి. 1997 క్యోటో (జపాన్) ప్రోటోకాల్ ఏర్పడింది. 'సమస్య ఉమ్మడిదే కానీ, వారి వారి పరిస్థితి సామర్థ్యాలను బట్టి విభిన్న బాధ్యతలు' అనే అంగీకారం కుదిరింది. 2002లో జోహనెస్‌బర్గ్ (దక్షిణాఫ్రికా) లో జరిగిన సుస్థిరాభివృద్ధి సదస్సు కూడా కీలకమైందే!

### దయ కాదు బాధ్యత

వాతావరణ కాలుష్యం, ముఖ్యంగా శిలాజ ఇంధనాల వినియోగం వల్ల కర్బన ఉద్గారాలు వాతావరణంలోకి వచ్చి భూగ్రహం వేడెక్కుతోంది. దాని ఫలితంగా 'వాతావరణ మార్పు' ఎన్నో అనర్థాలకు కారణమవుతోంది. ఆ దుష్పరిణా మాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు యుఎన్ నిర్దేశించిన ఫ్రేమ్‌వర్క్ ప్రకారం నడుచుకునేలా దాదాపు రెండొందల నిర్దిష్ట అంగీకారం కుదిరింది. వాతావరణ మార్పు విపరిణామాల్ని ఎదుర్కొంటూ, వాటి ప్రభావాల్ని తగ్గించేందుకు ఒక నిధిని ప్రతిపాదించారు.

అభివృద్ధి చెందిన దేశాలు ఉమ్మడిగా ఏటా లక్ష కోట్ల (వంద బిలియన్) డాలర్ల చొప్పున ఆర్థిక సహాయం (క్లైమెట్ ఫైనాన్స్) అభివృద్ధి చెందుతున్న దేశాలకు అయిదేళ పాటు అందిస్తామని, 2020 నుంచి అది మొదలవుతుందని ప్రకటించాయి. సమస్య అందరిది, ప్రభావాలు ఉమ్మడిగానే ఉన్నాయి, కాని కారకుల్లో వ్యత్యాసాలున్నాయనే కారణంగానే అభివృద్ధి చెందిన దేశాలు ఈ బాధ్యత తీసుకున్నాయి. ఆర్థిక సహాయంతో పాటు సాంకేతిక సహాయాన్ని, ఉపకరణాల్ని అందించాలనే అంగీకారం కుదిరింది. ప్రతి కాప్ సదస్సులోనూ దీనిపై చర్చిస్తారు. కానీ, కార్యాచరణలో ఏమీ ఉండట్లేదు. అందుకే, అడుగు ముందుకు పడట్లేదు.

2030 నాటికి భూతాపోన్నతిని 1.5 డిగ్రీల సెల్సియస్ లోపు నియంత్రించాల్సిన లక్ష్యాలు కళ్ల ముందుంటే, క్లైమెట్ ఫైనాన్స్ సమకూర్చే ప్రక్రియనే లేదు. ఎప్పుడో 2020 లోనే మొదలు కావాల్సింది. ఏది 'క్లైమెట్ ఫైనాన్స్' అనేది స్పష్టపరిచే నిర్వచనమే లేకపోవడం కాప్- 29 సదస్సులోనే ఓ హాస్యాస్పదంగా మారింది. 'ఆర్గనైజేషన్ ఆఫ్ ఎకనమిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్' (ఒఇసిడి) కథనం ప్రకారం, అభివృద్ధి చెందుతున్న దేశాలకు యేటా లక్ష కోట్ల (వంద బిలియన్) డాలర్ల అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక సహాయ లక్ష్యాలను ఎప్పుడో సాధించామని ఒక ప్రకటన ఇచ్చారు. ఆశ్చర్యపోవడం కాప్ నిర్వహకుల వంతైంది. ఎందుకంటే, 'ఆక్స్‌ఫామ్ 2022' నివేదిక ప్రకారం, ఇంకా 75 శాతం లక్ష్యాలు అభివృద్ధి చెందిన దేశాలు బాకీ ఉన్నట్టు పేర్కొంది.

'క్లీన్ ఎనర్జీ రంగంలో, ప్రాజెక్టుల్లో సంప్రదాయ వ్యాపార పెట్టుబడులే ఆర్థిక సహాయమా? అంతకు మించి ఇచ్చే సహాయమా స్పష్టం చేయాలని, 'క్లైమెట్ ఫైనాన్స్'ని విస్పష్టంగా నిర్వచించాలని అభివృద్ధి చెందని మూడో ప్రపంచ సమాజాలు కోరుతున్నాయి. పదిహేనేళ్ల కిందటి అంచనాలకు, తాజా పరిస్థితికి ఎంతో వ్యత్యాసం ఉందని, నిజానికి సహాయ నిధిని ఇంకా పెంచాల్సి ఉందనే డిమాండ్ వస్తోంది. 'నూతన ఉమ్మడి

### కారకులే ఖర్చు భరించాలి

చైనా, ఆమెరికా, ఐరోపా సంఘం వంటి దేశాలు, సమాజాల కర్బన ఉద్గారాలు అసాధారణ స్థాయిలో ఉన్నాయి. యేటా పెరుగుతున్నాయి. శిలాజ ఇంధనాల వినియోగం-కాల్చడంతో పాటు ఆయా దేశాల్లోని మానవ చర్యల వల్ల కార్బన్ డైయాక్సైడ్, ఇతర కర్బన ఉద్గారాలు (గ్రీన్‌హౌజ్ గ్యాసెస్) వాతావరణంలోకి విడుదలై భూగ్రహాన్ని వేడెక్కిస్తున్నాయి. ఫలితంగా వాతావరణ మార్పులు జరిగి, ధ్రువాల వద్ద మంచు కరిగి, సముద్ర మట్టాలు పెరిగి. మరిన్ని ఉపద్రవాల పరిస్థితిని పెంచుతోంది. జీవవైవిధ్యానికి పెనుప్రమాదం ఏర్పడింది. ఇప్పటికే పలు జాతులు అంతరించిపోయాయి. మరెన్నో జంతు-వృక్ష జీవజాతులు అంతరించిపోయే ప్రమాదపు అంచుల్లో తచ్చాడుతున్నాయి.

చైనా, అమెరికా, భారత్, ఐరోపా సంఘం, రష్యా, బ్రెజిల్. ఈ ఆరు కలిసి ప్రపంచ జనాభాలో 50.1 శాతానికి ఆశ్రయమిస్తున్నాయి. స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో 61.2 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ప్రపంచంలో వినియోగంలో ఉన్న మొత్తం శిలాజ ఇంధనాల్లో 63.4 శాతం వాటాను ఇవి పొందుతున్నాయి. అదే సమయంలో, 61.6 శాతం కర్బన ఉద్గారాల (గ్రీన్‌హౌజ్ గ్యాసెస్) కు కారణమవుతున్నాయి.

ప్రఖ్యాత భారత న్యాయ కోవిధుడు, దివంగత జస్టిస్ కృష్ణఅయ్యర్, మన సుప్రీం కోర్టు వేదికగా ఒక చారిత్రక తీర్పు ఇస్తూ, కాలుష్య కారకులైన వారే పరిస్థితిని సరిదిద్దాలి, అందుకయ్యే ఖర్చు భరించాలి, బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని చెప్పారు. అటువంటి ప్రోటో కాల్స్ అంతర్జాతీయంగా కూడా ఉన్నాయి. తలసరి ఇంధన వినియోగం-ఉద్గారాల విడుదల లెక్కలు చూసినా, స్థూలంగా వారు వాతావరణంలోకి వెలువరిస్తున్న మొత్తం కర్బన ఉద్గారాల పరంగా చూసినా. కొన్ని దేశాలే ప్రపంచ పర్యావరణానికి ఎక్కువ నష్టం కలిగిస్తున్నాయి. కారకులే దిద్దుబాటు చర్యల ఖర్చయినా, నష్టరిహారాలైనా భరించాల్సిందే! ఇదే సహజ న్యాయ సూత్రం!!

# సీఏఏ అమెరికాకు ఏం పని!

మన ఆంతరంగిక వ్యవహారాలలో అమెరికా జోక్యం చేసుకుంటోంది. గతంలో కూడా ఇలా జోక్యం చేసుకు న్నప్పుడు మన విదేశాంగ శాఖ ఘాటైన సమాధానం ఇచ్చింది. అయినప్పటికీ అమెరికా తన బుద్ధి మార్చు కోలేదు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి విషయంలో భారత్ స్పష్టమైన వైఖరి తీసుకోవాలంటూ అమెరికా సుద్దులు చెప్పింది. దానిపై మన దేశం భారత విదేశాంగ విధానం స్వతంత్రమైనదని ఘాటైన సమాధానమిచ్చింది.

ఇప్పుడు మళ్ళీ మన దేశంలో పౌరసత్వ సవరణ చట్టంపై అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూమిల్లర్ చేసి న ప్రకటనపై మన విదేశాంగ శాఖ అదే స్థాయిలో సమా ధానమిచ్చింది. సిఏఏ చట్టంపై భారత ప్రభుత్వ నోటిఫి కేషన్‌ను నిశితంగా పరిశీలిస్తున్నామని మిల్లర్ అన్నారు ఇందులో పరిశీలించడానికి ఏముంది? ఈ నోటిఫికేషన్ ఎంతో పారదర్శకంగా ఉన్నప్పుడు అమెరికా పనికట్టు కుని ఈ ప్రకటన చేయడంలో ఆంతర్యం ఏమిటని మన విదేశాంగ ప్రతినిధి ప్రశ్నించారు. పైగా, ఈ నోటిఫికేషన్ పట్ల తాము ఆందోళన చెందుతున్నామంటూ మిల్లర్ చేసిన వ్యాఖ్యపై మన విదేశాంగ శాఖ ఆక్షేపణ తెలిపింది. అమెరికాని ఆందోళనకు గురి చేసేటంతటి విషయాలేవీ ఈ నోటిఫికేషన్‌లో లేవని మన విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌ల నుంచి వచ్చి న ముస్లిమేతరులకు పౌరసత్వాన్ని కల్పిస్తామన్న భారత ప్రభుత్వ నోటిఫికేషన్‌లో అమెరికా ఆందోళన చెందాల్సి న అంశాలేవీ లేవు. ఈ మూడు దేశాల నుంచి భారత్‌కి వచ్చి పౌరసత్వం లేకుండా ఏళ్ళ తరబడి జీవిస్తున్న వారి కి పౌరసత్వం కల్పించడం తన విధిగా భావించి కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. పైగా ఇది అప్పటికప్పుడు తీసుకున్న నిర్ణయం కాదు. పార్లమెంటు నాల్గేళ్ళక్రితం ఆమోదించి చట్టరూపం ధరించిన బిల్లును ఇంతకాలా నికి కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.

ఈ చట్టాన్ని అమలు జేయడం వల్ల ఉత్పన్నమయ్యే పరిణా మాలను ఎదుర్కోవల్సింది భారత్, ఇందుకోసం అమెరికా సాయంకోరలేదు. పైగా, సర్వసత్తాక ప్రతిపత్తి కలిగిన దేశంగా




భారత్‌కి ఆ హక్కుఉంది. అమెరికాలో వలస వాద చట్టాల అమలుపై గతంలో వ్యక్తం అయిన అసంతృప్తి, ఆగ్రహాల గురించి భారత్ ఎటువంటి వ్యాఖ్య చేయలేదు. అమెరికా అధ్యక్షునిగా రెండో సారి విజయం సాధించేందుకు డొనాల్డ్ ట్రంప్ ఇమ్మిగ్రేషన్ చట్టాల్లో మార్పులు తీసుకుని రానున్నట్టు ప్రకటించారు. దానిపై అక్కడ ఆందోళన వ్యక్తం అయింది. డిఫర్డ్ యాక్షన్ ఫర్ చైల్డ్ ఎరైవల్స్ (డిఇసిఏ) విషయంలో ఇప్పటికీ విమర్శ లు వెల్లువెత్తుతున్నాయి.

దేశాధ్యక్ష పదవికి ట్రంప్ మళ్ళీ రిపబ్లికన్ అభ్యర్థిగా తలపడుతున్నారు. ఇది పూర్తిగా ఆ దేశపు ఆంతరంగిక సమస్యగా భారత్ భావిస్తోంది. అందుకే స్పందించలేదు. మెరిట్ ఆధారిత ఇమ్మిగ్రేషన్ విధానం వివాదాస్పదమైంది. దీనిపై పలువురు ఆందోళ నలు వ్యక్తం చేస్తున్నారు. అలాగే, అమెరికా తీసుకునే నిర్ణయాల్లో కొన్ని ఇతర దేశాల నుంచి వచ్చిన వారికి ఇబ్బందికరంగా ఉన్నాయి. వాటిపై కూడా ఆందోళనలు జరుగుతున్నాయి. ఇవన్నీ పక్కన పెట్టి మన దేశంలో పౌరసత్వ సవరణ చట్టంపై అమెరికా ఆందోళన వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉంది.

పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) పై మన దేశంలో నాల్గేళ్ళ క్రితమే ఆందోళనలు జరిగాయి. మళ్ళీ ఆందోళనలకు ప్రతిపక్షాలు సమాయ త్తమవుతున్నాయి. ఇలా ఆందోళనకు ఉపక్రమిస్తున్న వర్గాలు, వ్యక్తులను పురికొల్పడం కోసమే అమెరికా విదేశాంగ ప్రతినిధి ఈ ప్రకటన చేసినట్టు ఉంది. పౌరసత్వ సవరణ చట్టం ఏ దేశపు జాతీయత లేని వ్యక్తుల సమస్యల ను పరిష్కరిస్తుందని మన విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అన్నారు. మానవహక్కుల విషయంలో భారత్ ఎంతో కాలంగా అనుసరిస్తున్న విధానాలకు అనుగుణం గానే దీనిని రూపొందించినట్టు స్పష్టం చేశారు. భారత్ లో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందంటూ అమెరికా ఐక్యరాజ్య సమితి వేదికలపై కూడా గగ్గోలు పెడుతోంది. మానవహక్కులకు భారత్‌లో లభిస్తున్న గౌరవం, సమున్నత స్థానం మరే దేశంలోనూ లేదు.

ఆ మాటకొస్తే అమెరికా మిత్ర దేశాలైన ఇజ్రాయెల్, ఆస్ట్రేలి యా, బ్రిటన్ తదితర దేశాల్లో మానవహక్కుల పరిస్థితి ఏమంత మెరుగుగా ఉందో ఇటీవల తరచూ వెలువడు తున్న వార్తలే ప్రత్యక్ష నిదర్శనం.

ఇజ్రాయెల్ అంతర్జాతీ య చట్టాలను ఉల్లంఘించి పాలస్తీనా స్థావరాలపై జరుపుతున్న దాడులు మానవతకే మచ్చగా ఉన్నాయని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు వ్యాఖ్యానించాయి

. అమెరికా తనకో న్యాయం, ఇతరులకో న్యాయం అన్నరీతిలో వ్యవహరిస్తోంది. కాశ్మీర్‌లో ప్రశాంతత గురించి అమెరికా దృష్టికి రాలేదు కాబోలు, అందుకే దాని గురించి ఇంతవరకూ వ్యాఖ్యానించలేదు. సీఏఏ వల్ల ఉత్పన్నమయ్యే మంచిచెడులను భారత్ ఎదుర్కొం టుంది. ఈ విషయంలో అమెరికా జోక్యం చేసుకోవల్సిన అవసరం లేదు. మన విదేశాంగ ప్రతినిధి ఇచ్చిన సమాధానం అంతరార్థం అదే.

# బీసీల హక్కుల పరిరక్షణకే బీసీ కమిషన్

## - తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్

**రంగారెడ్డి , వెలుతురు నవంబర్ 21**

సమాజంలో వెనకబడిన బలహీనవర్గాల ప్రజలు ఎంతమంది ఉన్నారో తెలిస్తే వారికి అవకాశాలు కల్పించేందుకు ఆస్కారం ఉంటుందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు.

గురువారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన స్థితిగతులు, వెనుకబాటుతనం, వారికి కల్పించాల్సిన అవకాశాలు తదితర అంశాలపై అధ్యయనం నిమిత్తం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో బీసీ కమిషన్ బహిరంగ విచారణ చేపట్టింది.

ఇందులో భాగంగా వివిధ కుల సంఘాలు, వ్యక్తులు ,సంస్థలతో విజ్ఞాపనాలను స్వీకరించిన అనంతరం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల పరిస్థితులను తెలుసుకొని వారి హక్కుల రక్షణ కోసం కృషి చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ బహిరంగ విచారణలు నిర్వహిస్తున్నదని, ఇప్పటివరకు 7 విచారణలు పూర్తి చేయగా, ఇది 8 వ దని అన్నారు. ఈ నెల 26 వరకు కమిషన్ బహిరంగ విచారణలు ఆయా జిల్లాల్లో కొనసాగుతాయని చెప్పారు.

బీసీ హక్కుల పరిరక్షణ కోసం బీసీ కమిషన్ పనిచేస్తుందని, బిసి కమిషన్ ఈ విషయంలో ముక్కుసూటిగా వ్యవహరిస్తుందని, బీసీలపై ఎక్కడైనా దాడులు జరిగినట్లయితే చర్య తీసుకునెందుకైనా బీసీ కమిషన్ వెనకాడదని తెలిపారు. రాష్ట్రంలో నిర్వహిస్తున్న సమగ్ర కుల సర్వే చారిత్రాత్మక నిర్ణయం అని, దీనివల్ల రాష్ట్రంలో జనాభాలో బి సి లు ఎంతమంది ఉన్నారో తెలుస్తుందన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో కోటి 15 లక్షల పైచిలుకు కుటుంబాలను రాష్ట్రవ్యాప్తంగా గుర్తించడం జరిగిందని, ఇందులో 87,000 మంది ఎన్యుమరేటర్లు ఇప్పటివరకు ఇండ్లకు వెళ్లి సమాచారాన్ని సేకరిస్తున్నారని, సమగ్ర కుటుంబ సర్వే వివరాలు పూర్తిగా పబ్లిక్ డొమైన్‌లోలో పెట్టడం జరుగుతుందని చెప్పారు. అయితే ఈ సర్వేపై కొందరు ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని, సమాజంలో వెనుకబడి, బలహీనంగా ఉన్న వారు ఎంత మందో తెలిస్తే మంచి అవకాశాలు కల్పించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. సమాజంలో బలహీనంగా ఉన్న వారి అభివృద్ధి కోరుకునే వారికి అందరూ సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇప్పటివరకు 65 నుండి 70% సర్వే పూర్తయిందని, రంగారెడ్డి జిల్లాలో 79.6%, మేడ్చల్ మల్కాజ్ గిరి 65.3%, వికారాబాద్ 74.5%




సర్వే పూర్తి చేయడం పట్ల ఆయన అభినందించారు.

అదేవిధంగా రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్ జిల్లాలో సైతం సర్వే బాగా నిర్వహిస్తుండడం పట్ల జిల్లాల యంత్రంగాలను అభినందించారు.

గురువారం నిర్వహించిన బహిరంగ విచారణ సందర్భంగా విశ్వకర్మ ,బ్రాహ్మణ, పూసల, రజక, కుమ్మర, కమ్మరి ,ఉప్పర అన్ని కుల సంఘాలు, ఇతర సంఘాల వారు వచ్చి వారి బాధలను, వారి కోరికలను విన్నవించుకున్నారని అన్నారు. ఈ బహిరంగ చర్చలో 72 పిటిషన్లు అందాయని తెలిపారు. రెండు సంవత్సరాల తొమ్మిది నెలల కాల పరిమితిలో బీసీ కమిషన్ బీసీలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

బీసీలకు జనాభా పరంగా రిజర్వేషన్లు కల్పించాలని, క్రిమిలేయర్ తొలగించాలని, ప్రమోషన్లలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, కుమ్మరులకు చెరువు మట్టిని ఉచితంగా ఇవ్వాలని, ముదిరాజులు, కుమ్మరి, బట్రాజ్ తదితర కులాలను బీసీ డీ నుండి ఏ కి మార్చాలని, రజకులను ఎస్సీలుగా గుర్తించాలని, పిచ్చకుంట్లను పూర్తిగా ఆ పేరు పిలవడం మానేసి వంశ రాజ్‌గా మాత్రమే పిలవాలని విజ్ఞాపనలు వచ్చాయని వాటన్నిటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని, బిసి కమిషన్ పై ఎలాంటి అపనమ్మకం అవసరం లేదని ఆయన తెలిపారు.

ఉదయం బహిరంగ విచారణ ప్రారంభానికి ముందు రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ బీసీ కమిషన్ బహిరంగ విచారణకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, ప్రత్యేకించి మెడికల్ పాయింట్, రిజిస్ట్రేషన్ సెంటర్, అఫిడవిట్ ఏర్పాటు చేయడంతో పాటు, జిరాక్స్ ,అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు.

తన స్వాగతోపన్యాసంలో బీసీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ బీసీలకు అన్యాయం జరగరాదన్నదే బీసీ కమిషన్ బాధ్యతని, ఈ బాధ్యత నెరవేర్చడానికి తాము ఎంతైనా కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు సమగ్ర కుటుంబ సర్వే పట్ల ఉన్న అపోహలను విడనాడి ఎన్యుమరేటర్లు అడిగిన సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. బీసీలలో ప్రస్తుతం చైతన్యం పెరిగిందని, సమాజంలో ఏ కులం వారు ఎంతమంది ఉన్నారో తెలిస్తే వారికి మంచి అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని ,దీంతో బీసీలకు మేలు చేసేందుకు అవకాశం ఉందని, ఈ విషయంపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు .

బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మీలు మాట్లాడారు.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్, డి ఆర్ డి ఓ శ్రీలత, రంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ అధికారి, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్ జిల్లా బీసీ సంక్షేమ అధికారులు,వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

---

## డిసెంబర్ 18న ఆర్ట్స్ కాలేజీ వేదికగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన

# విజయోత్సవ సభను ఎట్టి పరిస్థితిల్లో జరగనివ్వం..

### బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గదరాజు చందు.

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 21:**

420అంశాలు 6గ్యారంటీలతో నిరుద్యోగుల పేరు చెప్పి అధికారంలోకి వచ్చావ్..

ఏ ఒక్క గ్యారంటీ అమలు చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నావ్..

ఆర్ట్స్ కాలేజీ కాకుండా రాష్ట్రంలో ఎక్కడ పెట్టిన అడ్డుకుంటామని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నా..

420అంశాలు 6గ్యారంటీలతో నిరుద్యోగుల పేరు చెప్పి అధికారంలోకి వచ్చావ్.. ఏ ఒక్క గ్యారంటీ అమలు చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నావు.

1)మొదటి ఏడాదిలోనే

2 లక్షల ప్రభుత్వాల ఉద్యోగాలు,కల్పించలేదు .

2) 4000 నిరుద్యోగ భృతి, లేదు.

3) ప్రతి విద్యార్థికి 5 లక్షల విద్యా భరోసా కార్డు లేదు



4) విద్యారంగానికి బడ్జెట్లో ప్రస్తుత వాటా 6 నుండి 15 శాతానికి పెంపు

5) విశ్వవిద్యాలయాలలో ఉస్మానియా యూనివర్సిటీలో 1250 మందికి 350 మంది శాశ్వత ఆచార్యులు ఉన్నారు, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా..

విద్యారంగములో ఇన్ని సమస్యలు పెట్టుకొని ,డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ, నిరుద్యోగ సమాజానికి,మరియు తెలంగాణ రాష్ట్ర రైతంగానికి వెంటనే క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉంది ముఖ్యమంత్రి. కార్యకమములో BRSV కార్యదర్శి జీడీ అనిల్ ,ఓయూ BRSV నాయకులూ జంగయ్య ,క్యాదాసి రవి,కొంపెల్లి నరేష్ ,మిథున్ ప్రసాద్ శ్రీకాంత్ నాగేందర్ పవన్ కుమార్ అవినాష్ సాయి జాషువా తదితరులు పాల్గొన్నారు ...

---

# బహుజన సమాజ్వాది పార్టీ అధ్యక్షులుగా పట్నం రమేష్ కురుమ

### - పార్టీ బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తా

**తుర్కయంజాల్, వెలుతురు నవంబర్ 21**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీఎస్పీ పార్టీ బలోపేతానికి తమ శాయశక్తుల కృషి చేస్తానని నూతనంగా నియమితులైన పట్నం రమేష్ కురుమ అన్నారు. గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీఎస్పీ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు హాజరయ్యారు.పుర బీఎస్పీ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన పట్నం రమేష్ కురుమ, ఉపాధ్యక్షులు లపంగి



రాజులకు ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కమిటీ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ వారికి నియామక పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఎస్పీ పార్టీ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందని. తమకు ఈ బాధ్యత రావడానికి సహకరించిన జిల్లా, అసెంబ్లీ, మున్సిపాలిటీ నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు, అసెంబ్లీ కమిటీ ఉపాధ్యక్షులు గుండె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మచ్చ మహేందర్, కోశాధికారి బంగారిగల్ల మహేందర్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ నాయకులు యడవల్లి శ్యామ్, భూతం రమణ, చెక్క రంజిత్ కుమార్, నెమలి సత్యనారాయణ, అమరవరాపు రవి కుమార్, వాసుదేవ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఐఏఎల్ రాష్ట్ర మహాసభల పోస్టరు ఆవిష్కరణ

### ఐఏఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొమ్మగాని శ్రీనివాస్, తొగిటి మురళి

**వెలుతురు న్యూస్, సూర్యాపేట, నవంబర్ 21**

వరంగల్ జిల్లా కేంద్రంలో ఈనెల 30 డిసెంబరు 1న జరిగే ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఐఏఎల్ రెండవ రాష్ట్ర మహాసభలకు సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొని విజయవంతం చేయాలని ఐఏఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొమ్మగాని శ్రీనివాస్,తొగిటి మురళి పిలుపునిచ్చారు.

గురువారం జిల్లా కేంద్రంలోని బార్ అసోసియేషన్ హాల్ నందు రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టరు ఆవిష్కరణ. సూర్యాపేట జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి ఆవిష్కరించారు. ఐఏఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో న్యాయవాదుల సంక్షేమం వారి హక్కుల పరిరక్షణ కోసం ఐఏఎల్ కృషి చేస్తుందని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రజలకు చట్టాలు, హక్కులు అమలుకై నిరంతరం కృషి చేస్తుందన్నారు. జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్, హౌసింగ్ స్కీమ్, వృద్ధాప్యంలో ప్రవేశించిన సీనియర్ న్యాయవాదులకు సమగ్ర ఆరోగ్య పథకం, సంక్షేమ నిధి పెంపు వంటి చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని, అలాగే జూనియర్ మహిళా న్యాయవాదులకు ఆర్థిక సహకార ప్రోత్సహించాలి అని అన్నారు.




వృత్తిలో ఎదురవుతున్న సవాళ్ళు, న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, నూతన చట్టాలపై అవగాహనకు రాష్ట్ర మహాసభలో చర్చించి తీర్మానాలు రూపొందించనునట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ గౌరవ అధ్యక్షులు నాతి సవేందర్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల పెల్లి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డప్పు మల్లయ్య, సీనియర్ న్యాయవాదులు బిక్షమయ్య గౌడ్, వివి రావు, వేణుగోపాల్ రావు, పెండెం వాణి, కంచర్ల సతీష్ కుమార్, యరగాని వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ,వీరేష్ నాయక్, అనంతుల సందీప్, ఢాకా శ్రీనివాస్, డి కిషోర్, ఉపేంద్ర చారి, ఏడీండ్ల అశోక్, పోలోజు మధు, సుంకరి రవి, ఏం.గోపి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

---



## డ్రైనేజ్ పైప్ లైన్ సైజు పెంచి తొర్రూర్ రోడ్డు వరకు పొడిగించాలి : సిపిఎం

**తుర్కయంజాల్,వెలుతురు: నవంబర్ 21**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి లోనీ కమ్మగూడ నుండి డైరీ మీదుగా 22వ వార్డ్ ముగింపు సుందరయ్య నగర్ కాలనీ వరకూ మాత్రమే చేస్తున్న అంతర్గత డ్రైనేజీ పైప్ లైన్ ను మునగనూర్ చెరువు వరకు తొలగించాలని కోరుతూ గురువారం సిపిఎం ఆద్వర్యంలో మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయాంజాల్ మున్సిపల్ కన్వీనర్ డి.కిషన్ మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని కమ్మగూడ గ్రామంలోని 22వ వార్డు సాయిప్రియ నగర్, మస్కతి డైరీ, హైకోర్టు, ప్రగతి నగర్, నవ భారత్,ఆర్టిసి కాలనీలు తదితర చుట్టు పక్కల కాలనీల నుంచి వస్తున్న డ్రైనేజ్ వాటర్ పైప్ లైను సుందరయ్య కాలనీ దగ్గరలో వదిలేయడం జరిగిందనీ దీంతో ఇప్పటికే ఆ ప్రాంతంలో మురుగనీరు జామై తీవ్ర దుర్వాసన వస్తుందనీ లక్ష్మీనగర్, ఇందిరమ్మ కాలనీ, సుందరయ్య కాలనీ ప్రజలు డెంగ్యూ లాంటి విష జ్వరాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారనీ అన్నారు. పైప్ లైన్ సైజు పెంచి 23,24వ వార్డు గుండా తొర్రూరు రోడ్డు వరకు పొడిగించాలని పాలక వర్గాన్ని వారు డిమాండ్ చేశారు. బాధ్యులు సత్యనారాయణ, పొట్టేలు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అవంతి నగర్ కాలనీ పార్క్ చుట్టు గ్రీనరీ ఏర్పాటు: మహాలక్ష్మి రామన్ గౌడ్

**వెలుతురు, హిమాయత్ నగర్, నవంబర్ 21:**

హిమాయత్ నగర్ డివిజన్ హైదర్ గూడ.అవంతి నగర్ కాలనీ పార్క్ చుట్టు ప్రక్కల కాలనీ వాసులు గ్రీనరీ కావాలని కోరడంతో, స్థానిక కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ,ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ భాస్కర్ తో మాట్లాడి గురువారం నాడు పార్కు చుట్టూ పూల మొక్కలు నాటించడం జరిగింది, దినితో కాలనీవాసులు వెంకట్ రెడ్డి,జె పి బక్కోడియా,ప్రసాద్ ,కపిల్ అగర్వాల్ ,మోహన్లాల్ లు హర్షం వ్యక్తం చేశారు, ఈ



కార్యక్రమంలో ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులు ఫయాజ్, బ్లేస్సి, మరియు కాంగ్రెస్ సీనియర్ లీడర్స్ మహేష్ కుమార్, శేఖర్, జగదీష్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో గీత కార్మికుడు పెద్దగాని లచ్చయ్య గౌడ్ మృతి

### - ఆర్థిక సాయం అందించిన కంచుకట్ల సంపత్

**గట్టుప్పల, వెలుతురు నవంబర్ 21:** నల్గొండ జిల్లా గట్టుప్పల మండల కేంద్రంలో పెద్దగాని లచ్చయ్య గౌడ్ ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందారు. అతనికి ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు. ఈ విషయం మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ నామాపురం మాజీ సర్పంచ్ తెలుసుకొని వారి కుటుంబాన్ని ఓదార్చి లచ్చయ్య గౌడ్ గీత కార్మికుడు మృతిపట్ల వారిపవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు



మనోధైర్యాన్ని కల్పిస్తూ కుటుంబాన్ని తనశక్తి కొద్దిమేరకు 10000/- పదివేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసేచేతులు మిన్న అనేనానుడి దృష్టిలో పెట్టుకొని వారికి ఆర్థికంగా సపోర్ట్ చేయడం ఎంతో అభినందనీయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామని జగన్నాథం అన్నారు. వీరివెంట గట్టుప్పల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నామని బుచ్చయ్య సామల యాదయ్య పగిళ్ల శంకర్ గట్టుప్పల రైతు సమన్వయ వేదిక మండల నాయకులు చెరుపల్లి ఆంజనేయులు పెదగాని రాఘవేంద్ర గౌడ్ కంచుకట్ల సుభాష్ రాష్ట్ర కన్వీనర్ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం వార్డు మెంబర్ మాదగాని ఆంజనేయులు నా మాపురం మాజీ సర్పంచ్ భీమనపల్లి రాములు గట్టుప్పల గౌడ సంఘం నాయకులు మాదగాని గోపాల్ గౌడ్ ఎదగాని యాదయ్య గౌడ్ ఎండి రఫీ తదితరులు పాల్గొన్నారు.

## చౌదరి చెరువు మినీ ట్యాంక్ బండ్‌పై వెలగని సోలార్ స్ట్రీట్ లైట్స్

**వెలుతురు న్యూస్, సూర్యాపేట నవంబర్ 21**

ఉదయం, సాయంత్రం వేళలో.. ట్యాంక్ బండ్‌పై వాకింగ్ వచ్చే పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్యాంక్ బండుపై సరియైన పర్యవేక్షణ లేకపోవడంతో.. అస్తవ్యస్తంగా మారిన ట్యాంక్ బండ్, తక్షణమే సోలార్ స్ట్రీట్ లైట్లను పునరుద్ధరించి... సరి



అయిన పర్యవేక్షణ చేయాలని అధికారులను వేడుకుంటున్న పట్టణ ప్రజలు, మరియు మినీ ట్యాంక్ బండ్‌పై వాకింగ్ చేస్తున్న వాకర్లు





# సొంత డబ్బులతో గుంతలు పూడ్చిన కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు

**మేడిపల్లి, వెలుతురు:**
మేడిపల్లి నుండి పర్వతపూర్ వెళ్లే మెయిన్ రోడ్డు ప్రమాదాలకు పుట్టినిల్లుగా మారింది... పంచవటి కాలనీ, గ్రీన్ ల్యాండ్ కాలనీ మధ్యలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని వాహన దారులు వాపోతున్నారు.. గతంలో కురిసిన వానలకు గుంతలు పెద్దవి అవ్వడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, అయినా అధికారులెవరు పట్టించుకోవడం లేదని వాపోతున్నార కాలనీ వాసులు.. ఈ మేరకు తమ కాలనీలోని గుంటలతో వారు పడుతున్న ఇబ్బందులను మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, సామాజిక కార్యకర్త శ్రీలత భద్రునాయక్ దృష్టికి తీసుకొచ్చారు కాలనీ వాసులు.. దాంతో ఆమె వెంటనే స్పందించి తన సొంత డబ్బులతో గుంతలను పూడ్చినట్టు కాలనీ వాసలు తెలిపారు.. అంతేకాదు తానే స్వయంగా మరమ్మత్తులు చేసే పనిలో పాల్గొన్నారు.. గుంతలను పూడ్చి సమాజం కోసం నేను సైతం అంటూ చాటి చెప్పాలన్నారు. ఈ మేరకు శ్రీలత మాట్లాడుతూ.. పదవి ఉన్నా లేకున్నా, అధికారం ఉన్నా లేకున్నా, సమాజం కోసం నేను ఎప్పుడూ ముందుంటానని ఆమె తెలిపారు.. పే బ్యాక్ టూ సొసైటీ పేరుతో ఒక సామాజిక కార్యకర్తగా ప్రజల కోసం ప్రజలలో ఉంటానని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాకతీయ నగర్ కాలనీ అధ్యక్షురాలు శ్రీమతి భాగ్య శంకర్ రెడ్డి, నిర్మల, ఉమా, రాజు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు..

---

## బిఆర్ఎస్ పార్టీ బీఫామ్‌పై ఎమ్మెల్యేగా గెలిచి
# పదవులు అనుభవిస్తున్న అరికెపూడి గాంధీ

**బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేనా... కాంగ్రెస్ ఎమ్మెల్యేనా....? ప్రజలకు చెప్పి తీరాలి...**

**ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదు : తెలంగాణ ఉద్యమకారుడు మనీష్....**



**కూకట్‌పల్లి, నవంబర్ 21 (వెలుతురు):**
రెండుసార్లు బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన బీఫామ్ పైన ఎమ్మెల్యేగా గెలిచి పదవులు అనుభవించిన అరికెపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని తెలంగాణ ఉద్యమకారుడు మనీష్ డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ లో గత రెండు రోజుల క్రితం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు హాజరయ్యారు. కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇస్తూ బిఆర్ఎస్ కార్యకర్తలలో జోష్ నింపారు. వాటిని తట్టుకోలేక కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లను తిట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాజకీయ ప్రస్థానం మొదలై కౌన్సిలర్ నుండి వైస్ చైర్మన్ గా పదవులు చేపట్టేసి డివిజన్ ను అభివృద్ధి చేసిన ఎమ్మెల్యేను పిలిస్తే కాంగ్రెస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును కించపరిచే విధంగా మాట్లాడడం దుర్మార్గం అని మనీశ్ అన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం 365 రోజులు టెంట్ వేసుకొని దీక్షలు చేసిన శంబిపూర్ రాజు కేసీఆర్ తో పాటుగా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన ఉద్యమకారుడిని తక్కువ చేసి మాట్లాడితే ఉద్యమకారులు ఊరుకోబోరని హెచ్చరించారు. అరికెపూడి గాంధీ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే నా కాంగ్రెస్ ఎమ్మెల్యే నా కచ్చితంగా ప్రజలకు తేల్చి చెప్పాలని తెలంగాణ ఉద్యమ కారుడు మనీష్ అన్నారు.

---



**వెలుతురు, పెద్ద అంబర్ పేట్, నవంబర్ 21:**

## పెద్ద అంబర్‌పేట్‌లో ప్రారంభమైన
# పలు అభివృద్ధి పనులు

పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ 4వ వార్డులోని వివిధ కాలనీలలో నూతన డ్రైనేజీ, సీసీ రోడ్డు, పలు కాలనీల ఆర్చ్ పనులకు గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు కలిసి శ్రీకారం చుట్టిన కౌన్సిలర్ వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి ,మున్సిపాలిటీ 4వ వార్డులోని సాయి నగర్ కాలనీ ఫేస్-3 లో 15.5లక్షల రూపాయలు నిధులతో పసుమాముల రోడ్డు నుండి పీతాంబర్ ఇంటి వరకు నూతన డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయి.

అలాగే సాయి నగర్ కాలనీ ఫేస్-2,బ్యాంక్ కాలనీలలో 13 లక్షల రూపాయలతో ఢిల్లీ రాంరెడ్డి ఇంటి నుండివెంకటేశ్వర్లు ఇంటివరకు ఇటికల మహేందర్ రెడ్డి ఇంటి నుండి సైదులు ఇంటి వరకు వాటర్ ప్లాంట్ లింగం ఇంటి నుండి నరసింహ ఇంటి వరకు రామకృష్ణ ఇంటి నుండి గోపి ఇంటి వరకుసీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి.

అదేవిధంగా విఘ్నేశ్వర మరియు వీపీఆర్ నగర్ కాలనీ లలో 5 లక్షల రూపాయల నిధులతో ఆర్చ్ నిర్మాణ పనులను ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు తో కలిసి స్థానిక కౌన్సిలర్ వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, డీఈ సుమంత్, డిఈ శివానంద్,కాంట్రాక్టర్ మహేష్, పడమటి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

---






# జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించిన శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ

**నల్లగొండ వెలుతురు నవంబర్ 21:**
గురువారం రోజున మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి క్రీడా పోటీలను స్థానిక మేకల అభినవ స్టేడియం నందు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి ఐఏఎస్ గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ సువాస్ సెల్వాయి జీవితం వికలాంగులకు ఆదర్శమని అతడు టోక్యోలో జరిగిన పారా ఒలంపిక్స్ లో రెండుసార్లు మెడల్ సాధించి దేశానికి వన్నె తెచ్చారని కలెక్టర్ గారు అన్నారు అంగవైకల్యం అనేది



ఎవరికి అడ్డు కాదని ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి వైకల్యం అడ్డు రాదని ఆమె అన్నారు ఈరోజు రేపు జూనియర్ మరియు సీనియర్ దివ్యాంగులకు ఆటల పోటీలను నిర్వహిస్తూ జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను ఈ నెల 25 నవంబర్ నుండి జరిగే రాష్ట్రస్థాయిలో దివ్యాంగుల ఆటల పోటీలకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు జిల్లా స్థాయిలో జూనియర్ మరియు సీనియర్ దివ్యాంగులకు క్యారం చెస్ షాట్ పుట్ వీల్ చైర్ పరుగు పందెం పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు కలెక్టర్ స్వయంగా చెస్ గేమ్ లో పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో ఉత్సాహాన్ని నింపడం జరిగింది దివ్యాంగుల పరుగు పందెం పోటీలను జెండా ఊపి కలెక్టర్ గారు ప్రారంభించడం జరిగింది దివ్యాంగ క్రీడా పోటీలలో సోదర సోదరీమణులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని ఇందులో దివ్యాంగులు ప్రభుత్వ శాఖలు మరియు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు భాగస్వామ్యంతో నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కె.వి.కృష్ణవేణి గారు జిల్లా యువజన క్రీడ అధికారి విష్ణుమూర్తి గారు స్కూల్ గేమ్ ఫెడరేషన్ విమల గారు సిడిపిఓలు నిర్మల, లావణ్య కుమారి,హరిత ఫిజికల్ డైరెక్టర్స్ సఖీ స్టాఫ్ సునీత, నాగమణి, ఐసీపీఎస్ సిబ్బంది గణేష్ కార్యాలయ సిబ్బంది వెంకట్ రెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---



# గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 21:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ సర్కిల్ పరిధిలోని స్థానిక ఈద్గా మైదానం వెనకాల రైల్వే పట్టాల సమీపంలో ఓ వెంచర్ లో గుర్తు తెలియని మృతదేహం లభ్యమయింది. రోడ్డుపై నడుస్తున్న బాటసారుల సమాచారం మేరకు పోలీసులు రంగ ప్రవేశం చేసి మృతదేహాన్ని క్లూస్ కోసం పరిశీలించారు. ఎలాంటి క్లోజ్ దొరకకపోవడంతో సంగారెడ్డి నుండి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ని రప్పించి క్లోజ్ కోసం గాలించారు. అయినా ఎలాంటి ఫలితం లేకపోయింది. అనంతరం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివలింగం మాట్లాడుతూ మృతుడి వయస్సు సుమారు 40 నుండి 40 సంవత్సరాలు ఉంటుందని, ఈ శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ఏరియా ఆసుపత్రి మార్చురికి తరలించామని, మృతుని ఆచూకీ ఎవరికైనా తెలిసినచో ఇట్టి విషయాన్ని జహీరాబాద్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. శివలింగం 8712656731, పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం. కాశీనాథ్ 8712656731 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికులకు
# కనీస వేతనం 26వేలు ఇవ్వాలి

**కార్మికులకు వెంటనే పర్మనెంట్ చేయాలి...**

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్**

**జహీరాబాద్, వెలుతురు నవంబర్ 21:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలనీ, పర్మనెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కార్మికులకు వస్తున్న జీతాలు, సౌకర్యాలు సరిపోక అనేక ఇబ్బందులు



పడుతున్నారని ప్రభుత్వం వెంటనే కనీస వేతనం 26వేల వేతనం ఇవ్వాలనీ, కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలని కోరారు. లేనట్లయితే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్నారు.

## రావు కార్తీక్‌రావు ఆధ్వర్యంలో
# అయ్యప్ప మహా పడిపూజ

**ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన వద్దేపల్లి రాజేశ్వరరావు**

**కూకట్‌పల్లి, నవంబర్ 21 వెలుతురు:** కూకట్ పల్లీ అయ్యప్ప స్వామి ఆలయంలో రావు కార్తీక్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమం బుధవారం కన్నుల పండుగగా జరిగింది. మహాపడి పూజలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూకట్ పల్లీ వాస్తవ్యులు కార్తీక్ రావు స్వామి ఆహ్వానం మేరకు కూకట్ పల్లీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు యోగి శర్మ కరకములచే నిర్వహించిన పడి పూజలో వద్దేపల్లి





రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు కృపకుపాత్రులైనారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అల్పహార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కిషోర్

**వెలుతురు. పోచారం మున్సిపాలిటీ. నవంబర్ 21:**
పోచారం మున్సిపాలిటీ. అన్నోజ్ గూడ ప్రకాష్ రావ్ నగర్‌లో సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన రాసమల్ల గణేష్ - విమల దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం గురు వారం జరిగింది. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి నియోజకవర్గం మాజీ



ఎమ్మెల్యే గాదరి కిషోర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిషోర్ కు గణేష్ కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఈ గృహ ప్రవేశ కార్యక్రమంలో రాపర్తి కరుణాకర్. తండా వెంకటేష్ ( ఢిల్లీ). భాస్కర్ గుప్త.అంతటి జంగయ్య. ఎర్రోల భూపాల్. పెద్దగోని వెంకటేష్. పాక తదితరులు పాల్గొన్నారు.



## మిత్ర ఫ్యామిలీ దాబా, రెస్టారెంట్ ప్రారంభించిన్న మాజీ మంత్రి ఏ. చంద్రశేఖర్

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 21:**
సంగారెడ్డి జిల్లా జహిరాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారిలో ఉన్నటువంటి మిత్ర ఫ్యామిలీ దాభ, రెస్టారెంట్ ని కాంగ్రెస్ పార్ట్ మాజీ మంత్రి జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ చెంద్రశేఖర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గోని ధాబా యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, బ్లాక్ ప్రెసిడెంట్ హర్షద్ అలీ, నాయకులు సాంసాన్, శాఖీర్ అలీ, ముర్జల్, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారంలో 45 మంది బోనస్‌కు అర్హులు

**కొల్చారం, వెలుతురుని నవంబర్ 21:**
మండల కేంద్రమైన కొల్చారంలో 45 మంది రైతులు సన్న వడ్ల బోనస్ కు అర్హులుగా నిర్ధారణ అయినట్లు కొల్చారం ఏఈఓ వినీత భవాని అన్నారు. గురువారం ఏఈఓ మండల కేంద్రమైన కొల్చారంలో మిషన్ తో కొలతలు వేసి సన్న రకం ధాన్యాన్ని నిర్ధారించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఆరు మిల్లీమీటర్ల పొడవు, రెండు మిల్లీమీటర్ల వెడల్పు కలిగిన ధాన్యాన్ని సన్నాలుగా



గుర్తిస్తామన్నారు. గ్రామంలో 45 మంది రైతుల ధాన్యానికి కొలతలు వేయగా అందరి ధాన్యం సన్నాళ్లుగా నిర్ధారణ అయినట్టు తెలిపారు. వడ్లను తప్పనిసరిగా తూర్పార బట్టాలని, తేమశాతం 13 14 ఉండేటట్లుగా ఆరబెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నాగూరు మనోహర్, సీఈవో కృష్ణ, కేంద్రం నిర్వాహకులు బిట్ల నర్సింలు, రైతులు నింగొల్ల బాణయ్య, నింగొల్ల శ్రీను, ఎండుగుల షేకులు, ఎందుకు రాజు, గడ్డం రాములు, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## లారీలు త్వరగా అన్లోడ్ చేయాలి

**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 21:**
మిల్లర్ లారీలను వెంటవెంటనే అన్లోడ్ చేసి లారీల కొరత లేకుండా సహకరించాలని



కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ అన్నారు. ఎస్సై గురువారం మండల కేంద్రమైన కొల్చారం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, సత్య సాయి రైస్ మిల్లును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం ఆరబెట్ట వద్దని రైతులకు సూచించారు. మిల్లర్లు లారీలను రోజుల తరబడి నిరీక్షించకుండా త్వరగా అన్లోడ్ చేసి పంపించాలని సూచించారు.

## ఘనంగా టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు

**జహీరాబాద్,వెలుతురు, నవంబర్ 22:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని పస్తాపూర్ సమీపంలోగల



ఘర్ దాబా రెస్టారెంట్ లో ఘనంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ శాస్త్రి ( సాక్షి విలేఖరి) జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం నియోజకవర్గ అధ్యక్షుడు మహబూబ్ అలీ, విలేకరులు అబ్దుల్ కరీం, జగదీష్ యాదవ్, రోషన్ అలీ, అబ్దుల్లా సిద్ధిఖి, మస్తాన్ మహా న్యూస్, ఏలియా నవీన్ కుమార్, పబ్బతి సంతోష్, బసవరాజ్, రాయికోటి నర్సింలు, శ్రీనివాస్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 14న జహీరాబాద్‌లో
# జాతీయ లోక్ అదాలత్

### రాజీమార్గం ద్వారా కేసులు సత్వర పరిష్కారం చేసుకొని విలువైన సమయాన్ని, డబ్బుని ఆదా చేసుకోవాలి...

### సీనియర్ సివిల్ జడ్జి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కె.సూరి కృష్ణ

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 21:**
రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ సౌజన్యంతో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 14న జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కె.సూరి కృష్ణ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో జరిగిన సమావేశంలో తెలిపారు.

లోక్ అదాలత్ వల్ల కలిగే ప్రయోజనాలు కక్షిదారులకు, బాధితులకు తెలియజెప్పి రాజీమార్గం ద్వారా కేసులు సత్వర పరిష్కారం చేసుకొని, విలువైన సమయాన్ని, డబ్బుని ఆదా



చేసుకునేలా కక్షిదారులకు, బాధితులకు ప్రోత్సా హించాలని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు తెలియజేసారు. లోక్ ఆదాలత్ లో క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, బ్యాంకులకు సంభందించిన లావాదేవీలా కేసులు రాజీపడవచ్చని తెలిపారు.

ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని వారు సూచించారు. లోక్ అదాలత్ పై ఎలాంటి సందేహాలున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, జహీరాబాద్ కార్యాలయంను గాని, న్యాయవాదులకు గాని సంప్రదించవచ్చని సూచించారు. కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్స్, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై
# కాంగ్రెస్‌పైన కుట్రలు, అసత్య ప్రచారాలు

### కాంగ్రెస్ నాయకులు చేసిన విమర్శలకి స్పందించిన బీజేపీ నాయకురాలు జ్యోతి పండాల్

**జహీరాబాద్, వెలుతురు, నవంబర్ 21:**
కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి మీటింగ్‌లో డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ పైన కుట్రలు అసత్య ప్రచారాలు చేసున్నాయని విమర్శించడంపై బీజేపీ సీనియర్ మహిళా నాయకురాలు జ్యోతి పండాల్ ఘాటుగా స్పందిస్తూ గురువారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.

వారు వెల్లడించిన పత్రిక ప్రకటన పూర్తి వివరాల ప్రకారం...సిఎం రేవంత్ రెడ్డి శ్రీ కృష్ణ దేవరాయలు కాదని వారి పరిపాలన శ్రీ కృష్ణ దేవరాయల పరిపాలన అంత కంటే కాదని ఉజ్వల్ రెడ్డి ఆ భ్రమలోనుంచి బయటకి రావాలని వ్యాఖ్యానించారు. బీజేపీ, బీఆర్ఎస్ వాళ్ళు గూడాచారుల లాగా వచ్చి కాంగ్రెస్ సీక్రెట్స్ తెలుసుకొని కుట్రలు చేసేంత సీను కాంగ్రెస్ పరి పాలన లేదని జ్యోతి పండాల్ వ్యంగ్యాస్త్రాలు



విసిరారు. హైడ్రా నీ పక్కాగా అమలు చేసిన మీ ప్రభుత్వం మరి ఆరు గ్యారెంటీల విషయంలో ఎందుకు విఫలమైందని జ్యోతి పండాల్ ప్రశ్నించారు.

అసత్య ప్రచారాల గురుంచి మీరు మాట్లాడుతుంటే చాలా హాస్యస్పదంగా ఉందని జ్యోతి పండాల్ అన్నారు. మీ పార్టీలో మీ నాయకుల దగ్గర ఉండే అనుచరులు మహిళల పైన అసత్య ప్రచారాలు చేస్తుంటే మీరు ఎందుకు స్పందించలేదని జ్యోతి పండాల్ ప్రశ్నించారు. మహిళల పైన అత్యాచారాలు మరియు దేవత విగ్రహాల చీరలు లాగినప్పుడు మీరు ఎక్కడున్నారని జ్యోతి పండాల్ ప్రశ్నించారు. హైడ్రా వల్ల కొన్ని వందల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఇల్లు కూల్చినంత సులభంగా నాలుగు రాళ్ళతో నాలుగు రేకులతో తిరిగి ఇల్లు కట్టలేమని, ఇల్లు అనేది పేద మధ్య తరగతి వాళ్ళ జీవిత కల అని, విలాసవంతమైన జీవన శైలికి అలవాటు పడ్డ మీకు పేద కుటుంబాల బాధ ఎలా అర్థమవుతుంది అని వ్యాఖ్యానించారు. మీరు విలాసవంతమైన జీవితాన్ని మానుకొని ఇక్కడి పరిస్థితులకి అనుగుణంగా ప్రజల బాధలని వారి సమస్యలని తెలుసుకొని రాజకీయాలు చేస్తే బాగుంటుందని జ్యోతి పండాల్ వారు వెల్లడించిన పత్రిక ప్రకటన ద్వారా సూచించారు.

## సరస్వతీ విద్యామందిర్ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించిన శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం...

**కూకట్ పల్లి నవంబర్ 21 వెలుతురు:**
విద్యార్థులని సమాజాన్ని సన్మార్గంలో తీర్చిదిద్దగల మహా శక్తి ఉపాధ్యాయుల చేతుల్లో ఉందనీ శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం పేర్కొన్నారు.

శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందానగర్ లోని సరస్వతీ విద్యామందిర్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతుల మీదుగా వస్త్రాలు అందచేశారు. అనంతరం వ్యాసరచన, కవిత్వం, ప్రశ్నావినోదము లాంటి విభిన్నపోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకి బహుమతులు, బిస్కెట్లు, ఫ్రూట్ జ్యూస్ అందచేశారు. ఈ సందర్భంగా ఇందుమతి శ్రీరంగం మాట్లాడుతూ విద్యార్థి దశలో మన జీవితంలో అతి ముఖ్యమైన వారు తల్లిదండ్రులు, గురువులేనని, విద్యార్థులని, సమాజాన్ని తీర్చిదిద్దగల మహా శక్తి ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని అన్నారు. సరైన విద్యతోనే రేపటి సమాజాన్ని నిర్మించవచ్చునని అన్నారు. సుసంపన్నమైన దేశం కోసం సిద్ధమవుతున్ననేటి బాలలే రేపటి జాతి రత్నాలని వాఖ్యానించారు. విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణను అలవర్చుకోవాలని అన్నారు. సరైన పద్ధతిలో చదువుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. విద్యార్థులు గురువుల పట్ల గౌరవంగా ఉండి, ఎప్పటి పాఠాలను అప్పుడే చదివినప్పుడు మంచి ఫలితాలు వస్తాయన్నారు. అలాగే శ్రీరంగం ఫౌండేషన్ తరపున పదవ తరగతిలో ఉత్తమ



మార్కులు సాధించే విద్యార్థులకు ఉపకార వేతనం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన భారతి స్వచ్ఛంధ సంస్థ కమిటీ సభ్యుడు నరేంద్రప్రసాద్, విశ్రాంత ప్రత్యేక మెట్రోపాలిటీ మేజిస్ట్రేట్ ఎం.ఎం.విజయ జ్యోతి, అడ్వకేట్ రజిని, రూప యాచంద్ర, సంధ్య ఆకూరి, కందగట్ల కవిత రెడ్డి, పాఠశాల కమిటీ సభ్యులు నాగభూషణరావు, రాంచంద్రా రెడ్డి, శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

### - కార్పొరేటర్ రోజా దేవి రంగారావు

**కూకట్‌పల్లి నవంబర్ 21 వెలుతురు:**
రోడ్డు మరమ్మతు పనులు వేగవంతంగా జరిగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు సూచించారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లో వడ్డేపల్లి ఎంక్లేవ్ సబ్స్టేషన్ నుండి హెచ్ పి పెట్రోల్ బంక్ బాలకృష్ణ నగర్ వరకు జరుగుతున్న సిమెంటు రోడ్డు పనులను ట్రాఫిక్ సిఐ ముత్తు యాదవ్, హెచ్ఎండబ్ల్యు ఎస్, జిహెచ్ఎంసి, టిజిఎస్పి డిసిఎల్ అధికారులు, కాలనీ వాసులుతో కలిసి గురువారం కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ రోడ్డు నిత్యం ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. కావున ఈ రోడ్ లో ఉన్న ట్రాఫిక్ సంబంధించిన సమస్యలు, సివరేజ్ పైప్ లైన్స్, మ్యాన్ హోల్ మరమ్మత్తు విద్యుత్ శాఖకు సంబంధించిన కరెంటు పోల్స్ మార్పిడి సమస్యలు ఉన్నాయని అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా వీలైనంత త్వరగా నాణ్యతతో కూడిన సిమెంట్ రోడ్డు వేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అమీరుద్దీన్, విద్యుత్ శాఖ ఏ.ఈ పీరు నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సూర్యం , బాలకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, రమణ, విక్రమ్, ప్రవీణ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.






## ఎస్‌జిఎఫ్ జాతీయ చదరంగ పోటీలకు జీనియస్ చెస్ అకాడమీ శ్లోక యుక్తి ఎంపిక

**కరీంనగర్ వెలుతురు నవంబర్ 21:**
68వ ఎస్ జి ఎఫ్ యు-19 చదరంగం పోటీలో కరీంనగర్ జీనియస్ చెస్ అకాడమీ కి చెందిన శ్లోక యుక్తీ ఎంపికైనట్లు జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య తెలిపారు. ఈ సందర్భంగా శ్లోక యుక్తీ తల్లిదండ్రులను గురువారం రోజున జీనియస్ చెస్ అకాడమీ బాధ్యులు ఘనంగా సన్మానించారు. 20 నవంబర్ 2024 కొల్ కత్త లో జరిగే జాతీయస్థాయి చదరంగం పోటీలో తెలంగాణ టీంలో ఆమె ఆడనున్నారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్ , డాక్టర్ వంశీకృష్ణ, శ్రవంతీ, కోచ్ లు విగోలుపు అనూష్, సుజన్ కుమార్, తరుణ్ అభిరామ్ రేవిక్ అరుణ్, నితిన్ శ్రీనిజ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నగరపాలక సంస్థ మొండిబాకాయిలు వసూలు

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్, 21**
రామగుండం నగర పాలక సంస్థ ఆస్తి పన్ను మొండి బకాయలు వసూలు చేయడానికి జిల్లా కలెక్టర్ఆదేశాలతో , రామగుండం మండల తహశీల్దార్ అధికారులు రెవెన్యూ రికవరీచట్టం ప్రయోగించడానికి చర్యలు తీసుకోవడంతో ఒక్కటొక్కటిగా వసూలవు తున్నాయి. ఇంటి నెంబర్22-8- 115కు సంబందించి రామగుండంనగర పాలక



సంస్థకు బకాయపడిన ఆస్తి పన్నురూ24,81, 668 /-లుగురువారం వసూలయింది. మాతంగికాలనీలోని సదరు ఆస్తికి సంబందించిన పన్నుబకాయిలను యాజమానుల తరపున హర్ష వెంకటేశం, నూరుల్, హుస్సేన్,లు రామగుండం నగర పాలకసంస్థ కార్యాలయంలో అదనపు కలెక్టర్,స్థానిక సంస్థలు,కమిషనర్,అరుణశ్రీ కి స్వయంగా చెక్కురూపంలో అందించారు. రామగుండం నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ రెవెన్యూ, ఆంజనేయులు,రెవెన్యూ, ఇన్స్పెక్టర్లు శంకర్ రావు, కరుణాకర్, పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా బాలపెల్లిలో దగ్ధమైన ఎలక్ట్రిక్ బైక్

**వెలుతురు. జగిత్యాల జిల్లా, నవంబర్ 21:**
జగిత్యాల జిల్లా.రూరల్ మండల పరిధిలోని బాలపెల్లి గ్రామంలో ఛార్జింగ్ పెట్టిన ఐదు నిమిషాలలోనే పేలిన ఎలక్ట్రిక్ బైక్. బైక్ ను గడిచిన నలభై రోజుల క్రితం కొనుగోలు చేశారు బైక్ పేలడంపై బాధితుడు బేతి తిరుపతి రెడ్డి, కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందారు,బైక్ డిక్కీలో వరి ధాన్యం అమ్మకం ద్వారా వచ్చిన సుమారు రూ 1.90 లక్ష రూపాయలు ఉన్నట్టు బైక్ బాధితుడు బేతి తిరుపతి రెడ్డి తెలిపారు. కాగా ఇటీవలి కాలంలో బైక్ దగ్ధ సంఘటన జరిగిన సందర్భాలు అనేకం చోటు చేసుకున్నాయి.



## సింగరేణిలో అధికారులు, గుర్తింపు, సంఘం నాయకులు అవినీతికి పాల్పడుతున్నారని అర్జీ-1 సిఎస్‌పిపై వెలసిన పోస్టర్లు..

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్, 21**
సింగరేణిలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని అర్జీ వన్ సీఎస్‌పిలో తోటి కార్మికులపేరుతో పోస్టర్లను నోటిస్ బోర్డులో అంటించడంతో సింగరేణి వ్యాప్తంగా కలకలం సృష్టిస్తుంది. ఈ పోస్టర్‌లో కొందరు గుర్తింపు సంఘం నాయకులు,ఓ సింగరేణి అధికారితో కుమ్మక్కై కంపెనీకి లక్షల రూపాయల నష్టం చేస్తున్నారని, అక్రమలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.అలాగే డిప్యూటేషన్, బదిలీల పేరుతో నెలసరి వసూలు చేస్తూన్నారని ఎవరైనా చెప్పినమాట వినకపోతే డిప్యూటేషన్, లెటర్ ఇస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. అదేవిధంగా సీఎస్ పీ, లోప్రైవేట్,లోడర్లతో కుమ్మక్కై,పనిచేయకుండా స్టార్ట్ చేసి తప్పుగా,రీడింగ్,నమోదు చేస్తున్నారన్నారు.
ఓ సంఘానికి చెందిన నాయకుడు రోజు మాస్టర్, పడి దర్జాగా బయట తిరుగుతున్నారని లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం వెలిసిన రెండు పేజీల లేక సింగరేణి వ్యాప్తంగా కలకలం సృష్టిస్తుంది.

## 25న బిఆర్ఎస్ గిరిజన రైతు ధర్నా

### అనుమతించిన రాష్ట్ర హైకోర్టు

**హైదరాబాద్,నవంబర్21(వెలుతురు న్యూస్):**
మానుకోటలో నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ గిరిజన రైతు ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 25వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ధర్నా చేసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మంది రైతులతో ధర్నాకు అనుమతి లభించింది. అయితే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన రైతు ధర్నా వాస్తవానికి గురు వారం చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. కానీ పోలీసులు అనుమతించలేదు. దీంతో గిరిజన రైతు ధర్నాకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. ధర్నాకు అనుమతి ఇవ్వకపోగా.. మహబూబా బాద్ పట్టణ కేంద్రంలో అన్ని వీధుల్లో జిల్లా ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ఆధ్వర్యంలో పోలీసుల బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రజా పాలనలో కనీసం ధర్నా చేయడానికి కూడా అనుమతించని ప్రభుత్వ తీరుపై బిఆర్ఎస్ భగ్గుమన్నది. ఇలాంటి ధోరణులు ప్రజాస్వామ్యానికి మంచివి కాదని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో ధర్నా కోసం హైకోర్టును బిఆర్ఎస్ ఆశ్రయించింది.








# బెల్ట్ షాపులను తక్షణమే తొలగించాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి : కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ

**జనగాం జిల్లా వెలుతురు నవంబర్ 21:**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో బెల్ట్ షాపులు పూర్తిగా తొలగిస్తామని ప్రకటించింది. మొన్న వరంగల్ లో జరిగిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెల్ట్ షాపులు లేకుండా చేస్తామన్నారు.

కానీ రోజురోజుకు ఇవి విస్తరిస్తున్నాయి తప్ప తగ్గడం లేదు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే వీటిని తొలగించే ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ డిమాండ్ చేశారు. గురువారం రోజున జనగాం జిల్లా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బెల్ట్ షాపులు తొలగించాలని ఎక్సైజ్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా లో వారు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. మద్యం వలన లక్షలాదిమంది ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని, ఆర్థికంగా కుంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కోసం కాకుండా ప్రజల ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవాలన్నారు. మహిళలు ఆత్మస్థైర్యంతో బ్రతికేలా చూడాలన్నారు.

లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు. ఇంకా ఈ ధర్నాలో సీపీఎం జిల్లా నాయకులతో పాటు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి




జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుర్ర ఉప్పలయ్య, బాల్నె వెంకట మల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు చట్ల ప్రభాకర్, కనకటి రాజయ్య, కమిటీ సభ్యులు పరిధిల భాస్కర్ , జొన్న గొని శ్రీనివాస్ ,బసవగాని మహేందర్, బండ పల్లి శంకరయ్య మార్క ఉపేందర్, బైరగోని వెంకటయ్య, బుసిగంపల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు..

# మతోన్మాద విద్వేష శక్తులనుండి తెలంగాణను రక్షించుకుందాం!

### శ్రామికులఐక్యతను బలోపేతంచేద్దాం మత సామరస్యాన్ని కాపాడుకుందాం.!!

### వామపక్ష పార్టీల పిలుపు...

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్. 21:**
మతోన్మాద విద్వేష శక్తుల నుండి తెలంగాణ,ను రక్షించుకుందాం! శ్రామికుల ఐక్యత ను బలోపేతం చేద్దాం మత సమావేశాన్ని కాపాడుకుందాం!! అని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో,మతోన్మాద వ్యతిరేక సదస్సులో వామపక్ష పార్టీ నేతలు పిలుపునిచ్చారు. రాష్ట్ర వామపక్షాల పార్టీల పిలుపులో భాగంగా గురువారం.స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన సదస్సులో సిపిఐ.జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం,సీపీఎం. జిల్లా కార్యదర్శి, వై యాకయ్య, సీపీఐ ఎం ఎల్,మాస్ లైన్,రాష్ట్ర నాయకులు నంది రామయ్య,సీపీఐ ఎంఎల్,న్యూడెమోక్రసీ రాష్ట్రనాయకులు కే రాజన్న,సిపిఐ,ఎం ఎల్,రాష్ట్ర నాయకులు ఎం శ్రీనివాస్,లు మాట్లాడుతూ బిజెపి నరేంద్రమోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తుందని, భారత రాజ్యాంగాన్ని ఖూనిచేస్తూ,ప్రజల మధ్య భావోద్వేగాలనీ రెచ్చగొడుతుందని వారు అన్నారు.మతం వ్యక్తిగతమని, కానీ మతంపేరుతో రాజకీయాలు చేయడం సరికాదని వారు అన్నారు. కులం,మతం,ప్రాంతం పేరుతో పాలక వర్గపార్టీలు ప్రజల ఆలోచనలు వక్రమార్గంపట్టిస్తున్నాయని




అన్నారు.మహిళలుదళితులు ఆదివాసీలమీద దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలపట్ల ఎటువంటి పట్టింపులేదని నేరస్తులు మైనారిటీ మతాలకు చెందినవారు అయినప్పుడు మాత్రమే అందిస్తూ మతం రంగుపులి దర్శనలు సృష్టిస్తున్నారన్నారు.
కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలపట్ల ప్రజలనుచైతన్యం చేయడానికిమత సామరాస్యాన్ని కాపాడటమే లక్ష్యంగా ముందుకు సాగాలని ప్రజా సమస్యలు, పౌరహక్కులు,లౌకిక ప్రజాస్వామ్యం, సామరస్యం, రాజ్యాంగ విలువలపరిరక్షణ కోసం,నిరంకుశనల్ల చట్టాలకు వ్యతిరేకంగా మతోన్మాదం,కులో న్మాదం,రాజకీయాలకు తెలంగాణలోస్థానం లేదనిచాటిచెప్పాలన్నారు.

ఈఆర్ఎస్ఎస్ బిజెపిమతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి పిలుపునిచ్చారు.

ఈ సదస్సులో, జిల్లా వామపక్షపార్టీల నాయకులు కే,కనకరాజు, ఎంమహేశ్వరి,జూపాక శ్రీనివాస్, ఈ నరేష్, ఈ రామకృష్ణ లు అధ్యక్ష, వర్గంగా వ్యవహరించారు. ఈ సభలో గౌతమ్ గోవర్ధన్, వేల్పుల కుమారస్వామి, ఐ కృష్ణ, రమేష్, గుండేటి మల్లేశం,మోహన్, బి అశోక్,ఉపేందర్, చంద్రశేఖర్,మేరుగు చంద్రయ్య,గుమ్మడి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# ఇన్చార్జి కమిషనర్, అదనపు కలెక్టర్, ఇన్చార్జి కమిషనర్ అరుణశ్రీ ఆదేశాలతో కల్వర్టను సందర్శించిన సుపరెండెంట్ ఆఫ్ ఇంజనీర్ శివానంద్

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 21:**
ప్రజలకు ఇబ్బంది కలుగకుండా రెండు రోజుల్లో కల్వర్టు పనులు ప్రారంభించాలని (ఎస్ఈ) ని కోరిన మద్దెల దినేష్

గోదావరిఖని ప్రాంతంలోని రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 33వ డివిజన్లో 5వ ఇంక్లైన్ సమీపంలో ఒక కల్వర్టు శిథిలావస్థకు చేరి చాల ప్రమదకరంగా మారిందని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రామగుండం నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ కి విన్నవించిన వెంటనే వారు స్పందించి వారు రామగుండం నగరపాలక సంస్థ సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ (ఎస్ఈ ) శివానంద్ గారికి ఆదేశాలు జారీ చేస్తే వారు 33 వ డివిజన్లోని ప్రమాదకరంగా మారిన కల్వర్టును పర్యవేక్షించి ప్రమాదకరంగాకు ఉందని గుర్తించి ఎప్పటికప్పుడు కాంట్రాక్టర్ను పిలిపించి పనులు ప్రారంభించాలని చెప్పడం జరిగిందని స్థానిక డివిజన్ యువకుడు డి



హెచ్ పి ఎస్ జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్ పేర్కొన్నారు.
అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ గురువారం రోజున స్థానిక 33వ డివిజన్లోని 5వ ఇంక్లైన్ సమీపంలో మజీద్ కాంప్లెక్స్ ప్రక్కన కల్వర్టు పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని కూలిపోయిన కల్వర్టు ను నగరపాలక సంస్థ అధికారులను తీసుకొచ్చి వారికి క్షుణ్ణంగా చూపించి త్వరితగతంగా నిర్మాణ పనులు రెండు రోజుల్లో ప్రారంభించాలని కోరడం జరిగిందని తెలిపారు. అదే విధంగా 33 డివిజన్లో కొన్ని గల్లిలలో రోడ్లు లేక ప్రజలు నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని కావున మరిన్ని సమస్యలను త్వరితగతంగ పరిష్కరించాలని మద్దెల దినేష్ నగరపాలక సంస్థ అధికారులను కోరడం జరిగిందన్నారు.

# రామగుండంలో నడుస్తున్నది అరాచక పాలన కాదు రాముని పాలన...

### మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్, మహంకాళి స్వామి

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 21:**
రామగుండం నియోజకవర్గం లో నడుస్తున్న అరాచక పాలన కాదు రాముని పాలన నడుస్తున్నదని, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ స్వామి తెలిపారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 10 సంవత్సరాల అధికారంలో ఉండి రెండుసార్లు మంచిగా పనిచేసి రామగుండం నియోజకవర్గంలో కనీసం 100 కోట్ల రూపాయలు పని కూడా చేయని కొప్పుల ఈశ్వర్, విలేకరుల సమావేశంలో



మాట్లాడుతూ మా నాయకుడు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పైన విమర్శలు చేసిన కొప్పులఈశ్వర్, సిగ్గు లేకుండా10 సంవత్సరాలు గుర్తుకురాని రామగుండం నియోజకవర్గం ప్రజల అభివృద్ధి ఓడిపోయిన వెంటనే ప్రజలపై ప్రేమ చూపుతున్నారని కొప్పుల ఈశ్వర్ అని ఎప్పుడు ప్రజా సమస్యలను పట్టించుకోని మాజీ మంత్రి, ఇప్పుడుప్రజలపై చూపుతున్నారని ఆయన అర్పించారు. ప్రజల కోసం వెనుకడుగు వెయడని, రామగుండం నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎంత దూరమైనా వెళ్తాడు అని, ప్రజా ప్రభుత్వంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం మా నాయకుడు లక్షణం అని ఆయన పేర్కొన్నారు,
ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగస్వామి, గట్ల రమేష్, రాజు రెడ్డి, కార్పొరేటర్ ఎండి ముస్తఫా, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# లగచర్ల ఘటనలో పోలీసులు కోర్టు ధిక్కరణ

### హైకోర్టులో పిటిషన్ వేసిన పట్నం నరేందర్ రెడ్డి భార్య

**హైదరాబాద్,నవంబర్21(వెలుతురు న్యూస్):**
లగచర్ల ఘటనలో పోలీసులపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా తన భర్త పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు జరిగిందని పట్నం శృతి హైకోర్టులో పిటిషన్ ధాఖలు చేశారు. పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు.
ఒక వ్యక్తిని అరెస్టు చేసే సమయంలో అనుసరించాల్సిన నిబంధనలు పాటించలేదని పిటిషనర్ పేర్కొన్నారు. డీ.కే బసు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పిటిషన్‌లో శృతి పేర్కొన్నారు. ప్రతివాదులుగా ఐజీ వి.సత్యనారాయణ, వికారాబాద్ ఎస్పీ కె. నారాయణరెడ్డి, బొమ్మరాస్పేట ఇన్స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై మహమ్మద్ అబ్దుల్ రవూఫ్ పిటిషనర్ చేర్చారు. ప్రతివాదులుగా ఉన్న పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలంటూ పట్నం శృతి కోరారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం విచారించే అవకాశం కనిపిస్తోంది. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ దాడిలో పాల్గొన్న నిందితుల్లో ఒకరు.. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్‌రెడ్డితో ఎక్కువసార్లు ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఈ కేసులో మాజీ ఎమ్మెల్యేను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్‌లో మార్నింగ్ వాక్ చేస్తుండగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం చర్లపల్లి జైల్లో నరేందర్ రెడ్డి ఉన్నారు.

# సక్రమంగా ధాన్యం దిగుమతి చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.

### కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓపిఎంఎస్ వెబ్ సైట్‌లో త్వరగా అప్ లోడ్ చేయాలి.

### వసుంధర రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**సుల్తానాబాద్,వెలుతురు,నవంబర్ -21:**
రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతి చేసే ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలం పూసాల గ్రామంలో ఉన్న వసుంధర రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రైస్ మిల్లు కు అలాట్ ధాన్యం కోనుగోలు కేంద్రాలు, ఇప్పటి వరకు ఎంత ధాన్యం



వచ్చింది, వాటి వివరాలను , రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు.
కొనుగోలు చేసిన ధాన్యం సంబంధించి రైస్ మిల్లుల వద్ద త్వరగా దిగుమతి చేసుకునేలా చూడాలని, రైస్ మిల్లులు వద్ద ఎక్కువ సమయం ధాన్యం వాహనాలు వెయిట్ చేయకుండా చూడాలని, అవసరమైన మేర హమాలీలు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను త్వరితగతిన ఓపిఎంఎస్ వెబ్ సైట్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అద్దె బకాయిలు చెల్లించని మాజీ ఎమ్మెల్యే

### నోటీసులు ఇచ్చిన స్పందించని ఆశన్నగారి జీవన్ రెడ్డి

### మరోమారు బకాయిల కోసం ఫైనాన్స్ కంపెనీ నోటీసులు

**నిజామాబాద్,నవంబర్21(వెలుతురు):**
బీఆర్ఎస్‌కు చెందిన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి మాల్‌కి ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులు మరోమారు షాక్ ఇచ్చారు. జీవన్‌రెడ్డి మాల్‌కు మరోసారి ఫైనాన్స్ కార్పొరేషన్ నోటీసులు ఇచ్చింది. ఆర్మూర్ ఆర్టీసీ డిపో స్థలంలో నిర్మించిన వ్యాపార సముదాయం.. బకాయిలు చెల్లించకపోవడంతో ఫైనాన్స్ కార్పొరేషన్ నోటీసులు ఇచ్చింది. రూ.45.46 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలంటూ నోటీసులో పేర్కొంది. గతంలో జీవన్‌రెడ్డికి ఆర్టీసీ, విద్యుత్ అధికారులు షాక్ ఇచ్చారు. ఆర్మూర్‌లోని ఆర్టీసీ స్థలాన్ని అద్దెకు తీసుకుని ఆ స్థలంలో షాపింగ్ మాల్‌ని జీవన్‌రెడ్డి నిర్మించాడు. అయితే షాపింగ్ మాల్ అద్దెని గత కొంత కాలంగా కట్టకుండా ఎగ్గొడుతున్నాడు. సుమారుగా రూ.7.50 కోట్ల బకాయిలు చెల్లించకుండా ఆర్టీసీ అధికారులను బెదిరిస్తూ వస్తున్నాడు. అలాగే తన షాపింగ్ మాల్‌కి విద్యుత్ బిల్లులు కూడా చెల్లించడం లేదు. ఇన్నిరోజులుగా అధికార బలంతో జీవన్‌రెడ్డి బకాయిలు అడగడానికి వచ్చిన అధికారులపై చెలరేగిపోయాడు. ఈ సారి



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, జీవన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఓడిపోవడంతో ఆర్టీసీ, విద్యుత్ అధికారులు రంగం లోకి దిగి జీవన్‌రెడ్డికి నోటీసులు జారీ చేశారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి షాపింగ్ మాల్‌కి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. షాపింగ్ మాల్‌కి బకాయి ఉన్న నగదును వెంటనే చెల్లించాలని లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని ఆర్టీసీ, విద్యుత్ అధికారులు హెచ్చరించారు.
బకాయిలు చెల్లించని నేపథ్యంలో ఆర్మూర్‌లోని జీవన్‌రెడ్డి మాల్‌ను ఆర్టీసీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మాల్‌కు గతంలో అధికారులు నోటీసులు అతికించి.. తాళం వేశారు. ఒప్పందం ప్రకారం విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్ బాధ్యులు అదె చెల్లించకపోవడంతో హైకోర్టు ఆదేశాల మేరకు జీవన్‌రెడ్డి మాల్‌ను స్వాధీనం చేసుకుంటున్నట్టు మైక్‌లో ప్రకటించారు. మాల్‌లో ఉన్న షాపుల యజమానులు సహకరించాలని కోరారు.
2013 జూన్1న బీఆర్ఎస్ ప్రభుత్వం.. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ బస్టాండ్ సమీపంలో 7,059 చదరపు గజాల భూమిని విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ కింద 33 ఏళ్లకు లీజుకు ఇచ్చింది. అయితే, 2017లో ఆ స్థలాన్ని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి రజితరెడ్డి టేకోవర్ చేసుకొని జీవన్‌రెడ్డి మాల్, మల్టీప్లెక్స్‌ను నిర్మించారు.





# రేవంత్ రెడ్డి తిట్ల పురాణ రాజకీయాల కోసమే సభలు నిర్వహిస్తున్నట్టుంది..

### ఆరు గ్యారెంటీలు, 420 హామీల పై కాంగ్రెస్ సర్కార్ నోరెత్తడం లేదు..

### 11 నెలల కాలం గా ఉద్దేర ముచ్చట్ల తో కాంగ్రెస్ సర్కార్ టైంపాస్ పాలన చేస్తుంది.

### ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్తాం..

### కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచి ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతాం...

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్ జిల్లా వెలుతురు నవంబర్ 21:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయోత్సవ సభల పేరిట నిర్వహిస్తున్న సభలు పూర్తిగా తిట్ల పురాణాలకు , రాజకీయాలకు వేదికలుగా మారాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం రోజున కరీంనగర్, మానకొండూర్, చొప్పదండి, హుజురాబాద్ నియోజకవర్గాలలో ఆయా నియోజకవర్గాల బిజెపి ముఖ్య నేతల సమావేశాలు జరిగాయి. ఇట్టి సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని, ఆరుగ్యారెంటీలు, 420 హామీలు, డిక్లరేషన్ ల గురించి నోరెత్తకుండా 11 నెలలకాలంగా కాంగ్రెస్ సర్కార్ టైం పాస్ వలన చేస్తుందని విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సు ప్రయాణం తప్పితే మహిళలకు ఇస్తామన్న రూ. 2500, వివాహాలు చేసుకున్న మహిళలకు కల్యాణలక్ష్మి తో పాటు తులం బంగారం ఏమైందని ఆయన ప్రశ్నించారు. యువతులకు స్కూటీలు, గ్యాస్ సిలెండర్ రూ. 500 , రైతు రుణమాఫీ, రైతు భరోస, 500 బోనస్ , నిరుద్యోగ భృతి ఇలా చెప్పుకుంటూ పోతే అనేక హామీలు ఉన్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మాయమాటలతో మోసపూరిత హామీలతో మోసం చేసిందన్నారు. అందుకే ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ మోసాన్ని బట్టబయలు చేయడానికి ప్రజానీకానికి అండగా నిలవడానికి బిజెపి పోరాట బాట పడుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బిజెపి పోరాటం ఆపదని హెచ్చరించారు. నియోజకవర్గంలోని బీజేపీ శ్రేణులు అందరూ పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు.పార్టీ సంస్థ గత ఎన్నికల పర్వం ప్రారంభమవుతున్న దృశ్య బూత్ స్థాయి ఎన్నికల కోసం సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశాల్లో ఆయా నియోజకవర్గాల అసెంబ్లీ కన్వీనర్లు, జిల్లా, రాష్ట్ర నాయకులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ నేతలు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 21:**
గాంధీభవన్ లో గురువారం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం టీపిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది, ఈ సమావేశం లో రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలపై, రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా చేపట్టిన కుల గణన, రాబోయే



స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు, అధికార ప్రతినిధులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు,

# కొండా సురేఖ క్రిమినల్ చర్యలకు అర్హురాలు

### కౌంటర్ దాఖలు చేసిన మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్,నవంబర్21(వెలుతురు):**
సినీనటుడు నాగార్జున వేసిన పరువు నష్టం దావాపై నాంపల్లి కోర్టులో వాదనలు జరిగాయి. మంత్రి కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలపై నాగార్జున దావా వేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన కౌంటర్‌ను కొండా సురేఖ తరఫు న్యాయవాది గురుప్రీత్ సింగ్ దాఖలు చేశారు. నాగార్జున తరఫు న్యాయవాది అశోక్ రెడ్డి వాదనలు వినిపించారు. ఇప్పటికే నాగార్జున, ఆయన కుటుంబ సభ్యుల వాంగ్మూలాన్ని కోర్టు నమోదు చేసింది. వాదనల సందర్భంగా నాగార్జున తరఫు న్యాయవాది అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. నాగార్జునపై కొండా సురేఖ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్నారు. ఆ తర్వాత 'ఎక్స్'లో క్షమాపణ కోరుతూ పోస్ట్ పెట్టారన్నారు. ఎక్స్‌లో మంత్రి కొండా సురేఖ పెట్టిన పోస్టును ఆయన కోర్టు ముందు చదివి వినిపించారు. బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని అశోక్‌రెడ్డి అన్నారు. కచ్చితంగా కొండా సురేఖ క్రిమినల్ చర్యలకు అర్హురాలు అని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల వల్ల నాగార్జున కుటుంబం మానసికంగా ఎంతో కుంగిపోయిం దని చెప్పారు.
తాజాగా ఈ పిటిషన్ కి మంత్రి కొండా సురేఖ కౌంటర్ వేసింది. కౌంటర్ ఇస్తూ కొండా మంత్రి సురేఖ నాంపల్లి



స్పెషల్ కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. దీంతో ఈరోజు కోర్టు ఆమె లాయర్ గురుమిత్ సింగ్ వాదనలు వినున్నారు. ఈ వ్యాజ్యంపై కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తిగా మారింది. గాంధీ జయంతి సందర్భంగా బాపు ఘాట్‌లో నివాళులు అర్పించి కొండా సురేఖ మీడియాతో కేటీఆర్ గురించి ప్రస్తావిస్తూ.. 'ఎన్ కన్వెన్షన్ హాల్ కూల్చకుండా ఉండాలంటే సమంత నా దగ్గరకు రావాలని కేటీఆర్ కండిషన్ పెట్టాడు. నాగార్జున, నాగ చైతన్య మాట్లాడి సమంతను కేటీఆర్ దగ్గరికి వెళ్లాలని ఒత్తిడి చేశారు. కేటీఆర్ దగ్గరికి వెళ్ళడానికి సమంత ఒప్పుకోలేదు. కేటీఆర్ దగ్గరకి వెళ్ళకపోతే మా ఇంట్లో ఉంటే ఉండు.. లేకపోతే వెళ్ళిపో అన్నారు. అది భరించ లేకనే సమంత విడాకులు తీసుకుంది' అంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.





# రేగొండ మండలం, గడిపల్లి గ్రామంలో పర్యటించిన కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయమంత్రి నిముబెన్ జయంతిబాయి బంబానియా

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్ వాడి కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రూపిరెడ్డిపల్లి రైతు సహకార సంఘాన్ని పరిశీలించిన కేంద్ర మంత్రి

**హైదరాబాద్ వెలుతురు పిఐబి నవంబర్ 21:**
రేగొండ మండలం, గడిపల్లి గ్రామంలో కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయమంత్రి శ్రీమతి నిముబెన్ జయంతిబాయి బంబానియా పర్యటించారు.
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్ వాడి కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రూపిరెడ్డిపల్లి రైతు సహకార సంఘాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యా, ఆరోగ్య, రైతుల ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు.
ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంత్రి 8వ తరగతి విద్యార్థులచే బయాలజీ పాఠాన్ని చదివిపించి, మంచిగా చదివారని అభినందించారు. పాఠశాలకు విచ్చేసిన మంత్రికి విద్యార్థులు మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. విద్యార్థులతో అనుబంధం పెంచుతూ వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించారు.
అంగన్ వాడి కేంద్రంలో మంత్రి గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమాల ద్వారా మాతా శిశు ఆరోగ్యానికి, పిల్లల విద్యకు ప్రాధాన్యతనిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మారుమూల గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం యాస్పిరేషన్ 500 యాస్పిరేషన్ బ్లాకులను ప్రకటించినట్లు తెలిపారు.
ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మరింత మందికి చేరువవ్వాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.
అనంతరం ప్రాథమిక వైద్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్ పరిశీలించి ప్రతి రోజు ఎంత మంది వైద్య సేవలకు వస్తుంటారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలను పరిశీలించి మాతా శిశు మరణాలు లేకుండా మొదటి దశ నుండే గర్భిణీల నమోదు చేస్తూ ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రూపిరెడ్డి పల్లి రైతులతో ముకాముఖీ నిర్వహించారు. రైతులు మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటల సాగు చేయాలని సూచించారు. రైతులు భూ సార పరీక్షలు నిర్వహించి వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనల తో భూ సారాన్ని బట్టి పంటల సాగు చేయడంతో పాటు అధిక దిగుబడులు సాదించాలన్నారు. రైతులు పంట ఉత్పత్తులు గిట్టుబాటు ధరలకు విక్రయించడానికి అవసరమైన సి డబ్ల్యూసి కేంద్రాలను అందుబాటులో కి తేవాలని సూచించారు.
జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో మహా ముత్తరాం, పలిమెల మండలాలను నీతి ఆయోగ్ యాస్పిరేషన్ బ్లాకులుగా ప్రకటించినట్లు తెలిపారు. ఈ మండలాల్లో వ్యవసాయ, విద్యా, వైద్య, డిఆర్డీఏ, ఉద్యాన, సంక్షేమ శాఖలకు పారామీటర్లు నిర్దేశించామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి అదనపు కార్యదర్శి ఖుష్బూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, జిల్లా వైద్యాదికారి డా మధుసూదన్, సంక్షేమ అధికారి చిన్నయ్య, డీఈఓ రాజేందర్, సీపీఓ బాబూరావు, తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

### అంతర్జాతీయ ప్రభావం.. ఆదానీపై కేసు వ్యవహారం

**ముంబయి,నవంబర్21(వెలుతురు):**
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నేలచూపులు చూశాయి. భారీ నష్టాల్లో ముగిశాయి. వరుస నష్టాలకు బ్రేక్ వేస్తూ గత ట్రేడింగ్ సెషన్‌లో లాభాలు చవిచూసిన సూచీలు.. మరోసారి తన నష్టాల పరంపరను కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, అదానీ గ్రూప్ ఛైర్మన్‌పై అమెరికాలో అభియోగాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతో సూచీలు ఒత్తిడికి లోనయ్యాయి. దీంతో బీఎస్ఈ దాదాపు రూ.6 లక్షల కోట్లు క్షీణించి నష్టాలను మూటగట్టుకుంది. సెన్సెక్స్ ఉదయం 77,711.11 పాయింట్ల (క్రితం ముగింపు 77,578.38) వద్ద లాభాల్లో ప్రారంభమయ్యాయి. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 76,802.73 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 422 పాయింట్ల నష్టంతో 77,155.79 వద్ద ముగిసింది.
నిఫ్టీ సైతం 168.60 పాయింట్ల నష్టంతో 23,349.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 7 పైసలు క్షీణించి జీవనకాల కనిష్ఠమైన 84.49కు చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐటీసీ, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73 డాలర్లకు చేరగా.. బంగారం ఔన్సు 2671 వద్ద ట్రేడవుతోంది.
సోలార్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం అదానీ గ్రూపు భారత్‌లో లంచాలు ఇవ్వజూపిందన్న ఆరోపణలపై గౌతమ్ అదానీ సహా పలువురిపై అమెరికాలో కేసు నమోదైంది. దీని



ప్రభావంతో అదానీ గ్రూపు స్టాక్స్ అన్నీ నష్టపోయాయి. దీని ప్రభావం సూచీలపై పడింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండడం కూడా మదుపర్ల భయాలకు కారణమైంది.
దీర్ఘ శ్రేణి క్షిపణులను రష్యా భూభాగంపైకి ప్రయోగించేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో పుతిన్ తమ అణువిధానా లను సవరించడం యుద్ధ భయాలను పెంచింది. మరోవైపు దేశీయ మార్కెట్‌లో విదేశీ మదుపర్ల అమ్మకాలు, బలహీన త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్ వరుస నష్టాలకు కారణంగా నిలుస్తున్నాయి.



## ఎన్నికల హామీలను విస్మరించిన రేవంత్

### లగచర్ల ఘటనపై సిపిఎం విమర్శలు

హైదరాబాద్,నవంబర్21(వెలుతురు): రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ పునరుద్ధరించడమే నా 7వ గ్యారంటీ అని రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పాడు. నేడు అధికారం చేపట్టాక మాట మార్చాడని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం తమ్మినేని ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా లగచర్లలో వామపక్ష నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అధికారం చేపట్టాక ప్రగతి భవన్ ముందున్న గేట్లు కూల్చి వేశాడు. అదొక్కటి తప్పా ఆయన చేసే పనులన్నీ అప్రజాస్వామ్యకంగానే నడుస్తున్నాయన్నారు. హైడ్రా కూల్చి వేతలు, మూసీ పరీవాహక ప్రాంతం, గ్రూప్ వన్ ఎగ్జామ్, దామగుండం ఇలా ప్రతి పనిని ఏకపక్షంగా చేశారని మండిపడ్డారు. లగుచర్లలో ఫార్మా సిటీ పేరుతో గిరిజనుల భూములు లాక్కోవడం అన్యాయమన్నారు. గతంలోనే ఫార్మా సిటీ కోసం 13 వేల ఎకరాలు సేకరించారు. దానిపై రేవంత్ రెడ్డి వైఖరేంటో చెప్పాలన్నారు. ఇప్పుడు మళ్లీ లగుచర్లలో 13 వందల ఎకరాలు సేకరించాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. రేవంత్ రెడ్డి పాలన అప్రజాస్వామికంగా కొనసాగుతుందని విమర్శించారు.

## విశాఖ కాలుష్యంపై మండలిలో ఆందోళన

### కాలుష్య నివారణకు చర్యలు చేపడతాం

### సభ్యులకు హామీ ఇచ్చిన డిప్యూటి సిఎం పవన్

అమరావతి,నవంబర్21(వెలుతురు): విశాఖపట్నంలో కాలుష్య నివారణకు చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శాసన మండలి సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు. విశాఖ కాలుష్య నివారణకు, పరిశ్రమల నిర్వాహకులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడిం



చారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కాలుష్య నివారణ చేపడతాం. పలాస జీడిపప్పు తొక్క కాల్చడం ద్వారా కూడా పెద్ద ఎత్తున కాలుష్యం వెలువ డేది.. కానీ, ఇప్పుడు ఆ జీడిపప్పు తొక్క ద్వారా ఆయిల్ సేకరించి ఆదాయం సమకూర్చుతున్నామని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమలలో కాలుష్యానికి కారణమయ్యే బొగ్గు వాడకాన్ని కూడా తగ్గిస్తున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు.అయితే, కొన్ని దశాబ్దాలుగా పరిశ్రమల అభివృద్ధితో విశాఖలో కాలుష్యం పెరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ప్రత్యేక ప్రణాళిక ద్వారా, విశాఖను కాలుష్యానికి దూరంగా ఉంచేలా ప్రయత్నిస్తాం అని అన్నారు. గత ప్రభుత్వం కాలుష్య నివారణకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అయితే, తమ ప్రభుత్వం గాలిలో నాణ్యతను పెంచేందుకు చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. కాలుష్యం ఏ అభివృద్ధికి అయినా ఆటంకం కలిగిస్తోంది. కాలుష్యం లేని అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## వైద్య విద్యార్థులకు తీరని నష్టం

### వైకాపా ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మంత్రి సత్యకుమార్

అమరావతి,నవంబర్21(వెలుతురు): వైద్య విద్య చదవాలనుకునే పేద పిల్లల కలను వైకాపా ప్రభుత్వం ఛిద్రం చేసిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. కేంద్రం అందించిన సాయాన్ని కూడా సరిగా ఉపయోగించుకోలేదని మండిపడ్డారు. రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన మెడికల్ కళాశాలల నిర్మాణంపై వైకాపా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. మండలిలో వైకాపా సభ్యుల ప్రశ్నలకు ఆయన దీటుగా సమాధానం చెప్పారు. మౌలిక సదుపాయాలు లేకపోవడంతో షెడ్లు వేసి పాఠాలు చెప్పాల్సిన దుస్థితి



వచ్చిందన్నారు. మెడికల్ కళాశాలల్లో బోధనా సిబ్బంది నియామకానికి గత ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన రూ.198 కోట్లు నిధులనూ గత ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.8400 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉండగా.. రూ.1400 కోట్లు ఖర్చు పెట్టారని చెప్పారు. మెడికల్ కళాశాలల్లో సెల్ఫ్ ఫైనాన్స్ స్కీమ్‌ను తెచ్చిందే వైకాపా ప్రభుత్వమని విమర్శించారు. స్కీమ్ తెచ్చిన వారే ఈరోజు ప్రశ్నిస్తున్నారని వైకాపా సభ్యులపై మండిపడ్డారు.

## మరో వారంలో డీఎస్సీ కొత్త సిలబస్ విడుదల

### మెగా డీఎస్సీపై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన జారీ

అమరావతి,నవంబర్21(వెలుతురు): మెగా డీఎస్సీకి సంబంధించి మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన జారీ చేశారు. మరో వారం రోజుల్లో డీఎస్సీ కొత్త సిలబస్ జారీ చేస్తామని అన్నారు. ఈ మేరకు నోటిఫికేషన్ కంటే ముందుగానే సిలబస్ విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు..మెగా డీఎస్సీపై కూటమి సర్కార్ రోజుకొక్క అప్‌డేట్ విడుదల చేస్తుంది. ఇప్పటికే విడుదలకావల్సిన డీఎస్సీ నోటిఫికేషన్ పలు కారణాల వల్ల వాయిదా పడిన సంగతి తెలిసిందే. అయితే తిరిగి ఎప్పుడు జారీ చేస్తారన్న దానిపై స్పష్టత కొరవడింది. ఎస్సీ వర్గీకరణపై నిపుణుల కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పిన తర్వాతే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల తేదీపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. డీఎస్సీ నోటిఫికేషన్ 2, 3 నెలలపాటు వాయిదా వేసినప్పటికీ అనుకున్న సమయానికి టీచర్ల భర్తీ చేస్తామని గట్టిగా చెబుతుంది.ఇదిలా ఉంటే ఇప్పటి వరకూ ఏపీ విద్యాశాఖ డీఎస్సీ సిలబస్‌కి సంబంధించి నిర్దిష్ట ప్రకటన జారీ చేయలేదు. పాత సిలబస్ ప్రకారంగానే డీఎస్సీ నిర్వహిస్తామని గతంలో చెప్పినప్పటికీ తాజాగా ఈ నిర్ణయంపై యూటర్న్ తీసుకుంది. డీఎస్సీ నిర్వహణకు కొంత సమయం పట్టే అవకాశం ఉన్నందున అభ్యర్థుల సన్నద్ధత కోసం ముందుగా సిలబస్‌ను విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మరో వారం రోజుల్లో డీఎస్సీ సిలబస్‌కు సంబంధించిన ప్రటకన విడుదల చేయనుంది. డీఎస్సీ నోటిఫికేషన్ కంటే ముందుగా సిలబస్‌ను విడుదల చేయాలని మంత్రి నారా లోకేశ్‌కు ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవిరావు, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన మంత్రి లోకేష్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు ఆన్‌లైన్ దరఖాస్తు గడువు నవంబర్ 20వ తేదీతో ముగిసింది. నవంబరు 19న రాత్రి 8 గంటల వరకు మొత్తం 2,48,174 దరఖాస్తులు అందాయని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు, టెట్ ఛైర్మన్ ఈవీ నరసింహారెడ్డి తెలిపారు. పేపర్ 1కు 71,655, పేపర్ 2కు 1,55,971, రెండు పేపర్లకు కలిపి 20,546 దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు వివరాల్లో పొరపాట్లు ఉంటే నవంబరు 22లోపు సవరించుకోవాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి తెలిపారు. తెలంగాణ టెట్ హాల్ టికెట్లు డిసెంబర్ 26న విడుదలవుతాయి. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి జనవరి 20వ తేదీ వరకు టెట్ ఆన్‌లైన్ పరీక్షలు జరుగుతాయి. ఫిబ్రవరి 5వ తేదీన ఫలితాలను ప్రకటిస్తారు.

# మహిళల భద్రతకు కఠిన చర్యలు

### భూకబ్జా చేస్తే ఊచలు లెక్కించాల్సిందే

### తప్పు చేసిన వారిని ఎవ్వరినీ వదలబోం


### ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్, పీడీ యాక్ట్,పోలీసు వ్యవస్థ బలోపేతం

### వైకాపా హయాంలో చట్టాల దుర్వినియోగం

### అసెంబ్లీ సిఎం చంద్రబాబు వెల్లడి

అమరావతి,నవంబర్21(వెలుతురు న్యూస్): భవిష్యత్తులో ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే ఏం చేయాలో చేసి చూపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశమంతా అధ్యయనం చేసి మహిళల భద్రతకు చట్టాలు చేశామన్నారు. గురువారం శాసనసభలో సీఎం మాట్లాడుతూ.. నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తేలా లా అండ్ ఆర్డర్ ఉంటుందని స్పష్టం చేశారు. శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్, పీడీ యాక్ట్‌తో పాటు పోలీసు వ్యవస్థ బలోపేతం, మహిళా భద్రత గురించి ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తప్పు చేసిన వారిని వదలబోమని హెచ్చరించారు. గత సర్కారు రాజ్యాంగ విరుద్ధంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టంతో మోసాలు, అక్రమాలకు తెరదీశారని ఆరోపించారు. ఈ నల్ల చట్టాన్ని కాల్చి ప్రజల్లో చైతన్యం కల్పించామన్నారు. ఈ యాక్ట్‌లో జ్యుడీషియరీ పవర్ అంతా తీసేశారని తెలిపారు. సివిల్ జడ్జిల అధికారాలను రెవెన్యూ అధికారులకు ఇచ్చారని.. ఎవరినైనా ల్యాండ్ టైట్లింగ్ ఆఫీసర్లుగా పెట్టుకునేలా చట్టాన్ని తెచ్చారని పేర్కొన్నారు. నోటీసు ఇవ్వకుండా భూ యజమాని పేరు మార్చేలా చట్టం తీసుకొచ్చారని.. కింది స్థాయి కోర్టుల్లో ఫిర్యాదులకు తావు లేకుండా నేరుగా హైకోర్టుకు వెళ్లే పరిస్థితి కల్పించారని సీరియస్ అయ్యారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశామన్నారు. గ్రామాలు, పట్టణాలు సహా ఎక్కడైనా సరే భూమి కబ్జా చేస్తే ఈ చట్టం వర్తిస్తుందని వ్యాఖ్యానించారు. కొత్త చట్టం ప్రకారం భూ కబ్జా చేసినా, కబ్జాకు ప్రయత్నించినా, బెదిరించినా శిక్షకు గురవుతారని హెచ్చరించారు. ఎవరైనా కేసు పెడితే భూ కబ్జాదారుడే నిరూపణ చేసుకోవాలని స్పష్టం చేశారు. భూ కబ్జా చేస్తే 10 నుంచి 14 ఏళ్లు జైలు శిక్ష విధించేలా చట్టం తెచ్చామని అన్నారు. భూకబ్జా కేసుల విచారణ కోసం పబ్లిక్ ప్రాసిక్యూటర్లను పెడుతున్నామన్నారు చంద్రబాబు. ఎక్కడికక్కడ ప్రత్యేక కోర్టులు పెట్టి 6 నెలల్లో విచారణ పూర్తి చేసి కబ్జాదారులపై శిక్ష విధించేలా చట్టం తీసుకొచ్చామని వివరించారు. పోలీసు వ్యవస్థ గురించి కూడా ముఖ్యమంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొంతమంది సీనియర్ అధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తూ పోలీసు వ్యవస్థకు మచ్చ



తెచ్చారని మండిపడ్డారు. ఇలాంటి వారిని సస్పెండ్ చేశామని చెప్పుకొచ్చారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇష్టానుసారం ప్రవర్తిస్తే ఎవ్వరినీ ప్రభుత్వం ఉపేక్షించదని వార్నింగ్ ఇచ్చారు.

'తల్లిని, చెల్లిని దూషించినా గత సీఎం పట్టించుకోలేదు. షర్మిలపై వర్రా రవీందర్‌రెడ్డి చేసిన పోస్టులు నా నోటితో నేను చెప్పలేను. అసెంబ్లీలో ఉచ్చరించడానికి కూడా వీల్లేని విధంగా పోస్టులు పెట్టారు. వర్రా రవీందర్‌రెడ్డి పేరుతో వేరేవాళ్లు పోస్టులు పెట్టారని జగన్ అంటున్నారు. జగన్ ఇంకా అతన్ని ఎందుకు వెనకేసుకొస్తున్నారు. అవినాష్‌రెడ్డిపై కూడా కేసు పెట్టాలని షర్మిల చెబుతున్నారు. డిప్యూటీ సీఎం, హోం మంత్రిపై కూడా అసభ్య పోస్టులు పెట్టారు. ఆడబిడ్డలపై ఇష్టానుసారంగా పోస్టులు పెట్టిస్తున్నారు. గత ప్రభుత్వం ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. అందులో వైకాపా వాళ్లనే ఉద్యోగులుగా నియమించారు. వారిచేత అసభ్యంగా పోస్టులు పెట్టించారు. గత ఐదేళ్లలో దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు ఏపీలోనే. గతంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడితే.. తెదేపా కార్యాలయంపై దాడి చేశారు. గతంలో గంజాయి నియంత్రణకు చర్యలు తీసుకోలేదు. రాష్ట్రంలో ఏ నేరం జరిగినా.. దాని వెనుక గంజాయి బ్యాచ్ ఉంటుంది. గతంలో నాసిరకం మద్యం విక్రయించడం వల్ల గంజాయికి అలవాటుపడ్డారు. విద్యాసంస్థల ప్రాంగణాల్లోకి కూడా గంజాయి, డ్రగ్స్ చేరాయి. అన్ని వ్యవస్థలను కంట్రోలు చేస్తాం కానీ, గంజాయి కట్టడి చేసేందుకు సమయం పడుతుందని ఎన్నికల ముందే చెప్పాను' అని చంద్రబాబు అన్నారు.

'ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా.. రాజ్యాంగ విరుద్ధంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తెచ్చారు. సివిల్ జడ్జి అధికారాలన్నీ రెవెన్యూ ఉద్యోగులకు ఇచ్చారు. సీఎం అయ్యాక తొలి సంతకం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపైనే పెట్టాను. రాజకీయ ముసుగులో నేరాలు చేసే వాళ్లను చట్టం ముందు దోషులుగా నిలబెడతాం. ఇష్టానుసారం చేయాలనుకుంటే మీ ఆటలు సాగవు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పరిరక్షించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం' అని సీఎం స్పష్టం చేశారు. పోలీసులు ప్రజాహితం కోసం పనిచేయాలని చంద్రబాబు సూచించారు. పోలీసు వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 6,100 మంది పోలీసు కానిస్టేబుళ్లను నియామకం చేస్తామన్నారు. పోలీసు ఫోర్స్ ఆధునికీకరణ కోసం రూ.61 కోట్లను రిలీజ్ చేశామన్నారు. రూ.99 కోట్లు కేంద్రం నుంచి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. గతంలో సీఎం టూర్లకు ప్రైవేటు వాహనాలను బలవంతంగా కబ్జా చేసి అప్రతిష్ట తెచ్చారని దుయ్యబట్టారు చంద్రబాబు. తమ సర్కారు పోలీసులకు 2,812 కొత్త వాహనాల కోసం రూ.280 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. పోలీసు సంక్షేమం కోసం రూ.20 కోట్లను విడుదల చేశామన్నారు. పోలీసు అమరవీరులను స్మరించుకు నేందుకు రాజధానిలో 5 ఎకరాల భూమి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఫోరెన్సిక్ ల్యాబ్‌లను కూడా ఏర్పాటు చేసి పటిష్టపరుస్తామని వివరించారు చంద్రబాబు. ఎంతటి వారైనా సరే తప్పు చేయాలంటే భయపడేలా పోలీసు వ్యవస్థను తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు.

# గ్లోబల్ వాయిస్ విషయంలో నరేంద్రమోదీనే టాప్

న్యూఢిల్లీ,నవంబర్21(వెలుతురు): విదేశాంగ విధానం అంటే సాధారణ ప్రజలకు సంబంధం లేదనే భావన చాలా మందిలో ఉంటుంది. కాని మోదీ ప్రధానిగా ఉన్న ఈ పదేళ్ల కాలంలో ఆ భావన తొలగిపోయింది. విదేశాంగ విధాన పరంగా మోదీ సర్కారు తీసుకున్న చొరవలు అంతర్జాతీయంగా భారత్ స్థాయి పెంచడంతో పాటు భద్రత, ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేశాయనే చెప్పాలి.. ముఖ్యంగా మోదీ సర్కారు అనుసరిస్తున్న విదేశాంగ విధానం - ప్రపంచ దేశాల్లో భారత ఖ్యాతి మార్మోగేలా చేస్తోంది. విదేశాంగ విధానం అంటే సాధారణ ప్రజలకు సంబంధం లేదనే భావన చాలా మందిలో ఉంటుంది. కాని మోదీ ప్రధానిగా ఉన్న ఈ పదేళ్ల కాలంలో ఆ భావన తొలగిపోయింది. విదేశాంగ విధానపరంగా మోదీ సర్కారు తీసుకున్న చొరవలు అంతర్జాతీయంగా భారత్ స్థాయిని పెంచడంతో పాటు భద్రత, ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేశాయనే చెప్పాలి.. ముఖ్యంగా మోదీ సర్కారు అనుసరిస్తున్న విదేశాంగ విధానం %-% ప్రపంచ దేశాల్లో భారత ఖ్యాతి మార్మోగేలా చేస్తోంది. మోదీ సర్కారు ప్రస్థానంలో దానికి సంబంధించిన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి%%% అది జీ20 అయినా.. కాప్ 19, జీ7 ఇలా ఏ వేదికైనా భారత్ విధానాలను స్పష్టంచేయడంతోపాటు.. అనేక విషయాలపై ప్రధాని మోదీ క్లారిటీ ఇస్తారు.. అందుకే.. ప్రపంచ దేశాల్లో భారత్ క్రేజ్ విపరీతంగా పెరిగిందని చెప్పవచ్చు.రాష్ట్రానికి, దేశానికి అత్యున్నత రాజ్యాంగ పదవుల్ని నిర్వహించిన మోదీ పాలన తనకంటూ ఓ ప్రత్యేకతను, గుర్తింపును పొందారు.. దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో తన మార్క్ ను పదిలంగా ఉండిపోయేలా చేశారు.. వేదిక ఏదైనా సరే తన వాగ్ధాటితో అందరినీ ఆకట్టుకుంటారు.. భారత్ లక్ష్యాలను సాధించడం కోసం ఎల్లప్పుడూ స్పష్టమైన విధానాలతో ముందుకు సాగుతారు.. అది దౌత్యం అయినా.. వార్నింగ్ అయినా.. ఆయన స్టైలే వేరు.. మూడో సారి




ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నరేంద్రమోదీ.. ప్రపంచంలోనే కీలక నేతల్లో ఆయన ఒకరిగా నిలిచిపోయారు.. అంతేకాకుండా.. మోదీ వాయిస్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వినిపిస్తోంది.. అంతేకాకుండా.. పలు దేశాలు సైతం తమ దేశంలో పర్యటించాలని ఆహ్వానాలు అందుకున్న కీలక నేతల్లో మోదీ ఒకరు.. భారత్ వాయిస్ ను గ్లోబల్ చేసిన ఘనత మోదీకే దక్కుతుందనడంలో ఎలాంటి సందేహం లేదని చెప్పవచ్చు.. అయితే.. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి విదేశాల్లో అత్యధిక ప్రసంగాలు చేసిన ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మరో ఘనతను సాధించారు.. తన గయానా పర్యటన సందర్భంగా, ప్రధాని నరేంద్ర మోదీ నవంబర్ 21న గయానీస్ పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు.. ఇది తన ప్రపంచ దౌత్య రంగంలో మరో ముఖ్యమైన ఘట్టాన్ని సూచిస్తుంది.విదేశీ దేశాల పార్లమెంటులలో భారత ప్రజల తరఫున ప్రధాని మోదీ ప్రసంగించడం ఇది 14వ సందర్భం.. విదేశీ పార్లమెంటులను ఉద్దేశించి అత్యధిక ప్రసంగాలు చేసిన భారత ప్రధానిగా నరేంద్రమోదీ మరో చరిత్రను లిఖించారు.విదేశీ పార్లమెంటులను ఉద్దేశించి ఆయన చేసిన 14 ప్రసంగాలు మన్మోహన్ సింగ్ చేసిన ప్రసంగాల సంఖ్య కంటే రెట్టింపు.. మన్మోహన్ సింగ్ 7 ప్రసంగాలు మాత్రమే చేశారు. ఇందిరాగాంధీ నాలుగుసార్లు విదేశీ చట్టసభల్లో ప్రసంగించగా, జవహర్‌లాల్ నెహ్రూ మూడుసార్లు ప్రసంగించారు. రాజీవ్ గాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి ఇలా రెండు ప్రసంగాలు చేయగా, మొరార్జీ దేశాయ్, పివి నర్సింహారావు వంటి వారు ఒక్కసారి మాత్రమే ప్రసంగించారు. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. సంవత్సరాలుగా, ప్రధాని మోదీ అమెరికా నుంచి యూరప్, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, ఆసియా వరకు ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత సభలలో ప్రసంగాలు చేశారు. ఖండాంతరాలు దాటిన అతని ప్రసంగాలు.. ప్రపంచ వేదికపై భారతదేశ గుర్తింపు పెరుగుతుందనడానికి నిదర్శనం..

# 'బాబ్రీ తీర్పుతో ముస్లిం ప్రార్థనా స్థలాలు లక్ష్యంగా మారాయి

### - అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,నవంబర్21(వెలుతురు): సంచలన వ్యాఖ్యలు, ఆరోపణలతో నిత్యం వార్తల్లో నిలిచే ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబ్రీ మసీద్ తీర్పుతో ముస్లిం ప్రార్థన మందిరాలు కొందరికి లక్ష్యంగా మారాయంటూ ఆయన ధ్వజమెత్తారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు..ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మొన్నటికి మొన్న తిరుమల వ్యవహారంపై తీవ్రంగా వ్యవహరించిన అసదుద్దీన్ తాజాగా ఉత్తరప్రదేశ్ సంభాల్‌లోని చందౌసికి చెందిన షాహీ జామా మసీదు కేసుకు సంబంధించి ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. బాబ్రీ మసీదు తీర్పు భారతదేశంలోని ముస్లిం ప్రార్థనా స్థలాలను లక్ష్యంగా చేసుకునేందుకు కొందరిని ప్రోత్సహిస్తుందని చెప్పుకొచ్చారు.ఈ విషయమై ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేస్తూ.. 'మసీదును నిర్మించడానికి ఆలయాన్ని కూల్చివేశారంటూ పిటిషన్ వేసిన మూడు గంట్లోనే ప్రాథమిక సర్వేకు సివిల్ జడ్జి ఆదేశించారు. పిటిషన్ వేసిన లాయర్ యూపీ ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సెల్‌గా ఉన్నారు. పిటిషన్ వేసిన రోజు సర్వే నిర్వహించారు. బాబ్రీ విషయంలో కూడా ఇలాగే వ్యవహరించారు. అవతలి వారి వాదన కూడా వినకుండానే కోర్టు




ఆదేశాలిచ్చిన గంటలోపే బాబ్రీ తాళాలు తెరిచారంటూ' అసదుద్దీన్ రాసుకొచ్చారు. ఇంతటి వేగాన్ని సాధారణ కేసుల్లో ఎందుకు చూపించరంటూ అసదుద్దీ ప్రశ్నించారు. కోర్టులు ఇలా ఆదేశాలను ఇస్తూ పోతుంటే ప్రార్థనా స్థలాల చట్టం కేవలం చిత్తు కాగితంతో సమానమవుతుంది. ఇలాంటి వ్యాజ్యాలను వెంటనే కోర్టులకు చేరకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని తీసుకొచ్చారని అసదుద్దీన్ గుర్తు చేశారు. వందల ఏళ్ల నుంచి ప్రార్థనల కోసం ఉపయోగిస్తున్న మసీదులపై.. మతపరమైన ప్రేరేతి వ్యాజ్యాలు వేస్తున్నారన్నారు. న్యాయస్థానాలు వీటిని మొదట్లోనే తుంచి వేయాలని అసదుద్దీన్ డిమాండ్ చేశారు.ఇదిలా ఉంటే.. షాహీ జామా మసీదును సర్వే చేయాలని మంగళవారం కోర్టు ఆదేశించింది. 1526లో అక్కడ ఉన్న ఆలయాన్ని కూల్చివేసి మసీదు నిర్మించారని మహంత్ దాఖలు చేసిన పిటిషన్ నేపథ్యంలో కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది.

మసీదును నిర్మించేందుకు ఆలయాన్ని కూల్చివేశారా లేదా అని తెలుసుకోవడానికి మసీదు స్థలంలో ప్రాథమిక సర్వే నిర్వహించాలని కమిషనర్‌గా నియమించిన రమేష్ చంద్ రాఘవ్‌ను సివిల్ జడ్జి ఆదిత్య సింగ్ ఆదేశించారు. నవంబర్ 29వ తేదీలోగా సర్వే నివేదిక ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.

# మాజీ ఎమ్మెల్యేతో నాకు ప్రాణహాని..

### బీఆర్ఎస్ నేతపై ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఆరోపణ

హైదరాబాద్,నవంబర్21(వెలుతురు): తమ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, తమ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యేతో ప్రాణహాని ఉందంటూ.. ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాంతో.. మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వరంగల్ జిల్లా మానుకోటలోని సుబేదారి పోలీస్ స్టేషన్ లో మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై భూ ఆక్రమణ కేసు నమోద కావడం.. జిల్లాలో సంచలనంగా మారింది. అధికారాన్ని అడ్డంపెట్టుకుని నాయకులు చేసిన దందాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇప్పటికే.. తెలంగాణ వ్యాప్తంగా అనేక నగరాలు, పట్టణాల్లో గత ప్రభుత్వంలో పలుకుబడి ఉన్న నాయకుల అక్రమాలు, కబ్జాలు వెలుగు చూస్తున్నాయి. ఆ కోవలోనే మానుకోట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే శంకర నాయక్ పై భూ ఆక్రమ కేసు నమోదైంది. కష్టపడి సంపాదించుకున్న ఆస్తుల్ని శంకర్ నాయక్ బలవంతంగా లాక్కోవాలని చూస్తున్నాడంటూ ఓ బాధితుడు పోలీసులకు విన్నవించుకోగా, అతనితో తన కుటుంబానికి



ప్రాణహాని ఉందని భయపడిపోతున్నాడు. పైడిపల్లిలోని ప్రశాంతి నగర్ కు చెందిన ప్రభుత్వం ఉపాధ్యాయురాలు రుద్రోజు పద్మావతి అనే మహిళకు న్యూ శాయంపేటలోని, దుర్గాదేవీ కాలనీలో 497 గజాల స్థలం ఉంది. ఈ స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించుకున్నారు. ఆ స్థలంలోనే కంటైనర్ ను ఏర్పాటు చేసుకుని అందులో కొన్ని సామాన్లు సైతం ఉంచుకున్నారు. ఆ స్థలంపై కన్నేసిన మాజీ ఎమ్మెల్యే.. అక్కడికి తన మనుషుల్ని పంపించి.. స్థలాన్ని కబ్జా చేశాడు. తన స్థలం చుట్టూ ప్రహరీ గోడను కూల్చి మరీ వేరే వాళ్లు ప్రవేశించడంతో.. అదేమని అడిగిన పద్మావతిపై తన అనుచరులతో దాడి చేశాడని.. బాధితురాలు పోలీసుల వద్ద వాపోయింది. తనకు పెళ్లి కానుకగా తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తిని.. ఇలా ఓ మాజీ ఎమ్మెల్యే కబ్జా చేయడంతో ఆ కుటుంబం లబోదిబోమంటోంది. ఈ స్థలాన్ని ఎలాగైనా తమనుంచి లాక్కోవాలని చూస్తున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గతేడాది సైతం తన మనుషుల్ని పంపించి.. తమపై దౌర్జన్యం చేయించాడని బాధితురాలు చెబుతోంది. అప్పట్లో సైతం స్థానిక పోలీస్ స్టేషన్ లో క్రైమ్.నంబర్ 789/2023 న కేసు నమోదైందని, అయినా.. ఇప్పుడు మళ్లీ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని



విలపిస్తున్నారు.శంకర్ నాయక్, అతని అనుచరుల నుంచి తమకు ప్రాణహాని ఉందని భయపడుతున్న బాధితురాలు పద్మావతి.. ప్రభుత్వం స్పందించి తన భూమిని తనకు ఇప్పించాలని ప్రాధేయపడుతోంది. ఈ మేరకు సుబేదారి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గతంలోనూ ఈ బీఆర్ఎస్ నేతపై అనేక ఆరోపణలున్నాయి. ఓసారి బహిరంగ వేదికపై నుంచి జర్నలిస్టులకు వార్నింగ్ ఇచ్చిన శంకర్ నాయక్.. ఇష్టంవచ్చినట్లు వార్తలు రాస్తే ఊరుకునేది లేదని వ్యాఖ్యానించారు. తన గురించి ఏం రాయాలన్నా తనను అడిగి రాయాలని హుకుం జారీ చేశారు.

అలాగే.. మరో సందర్భంలో హరితహారం కార్యక్రమంలో మహిళా కలెక్టర్ పట్ల అనుచితంగా ప్రవర్తించి వార్తల్లో నిలిచారు. వేదికపైనే మహిళా కలెక్టర్‌ని ఇబ్బందికరంగా తాకడంతో.. తీవ్ర చర్చనీయాంశమైంది. అప్పట్లో ఈ విషయంలో ఏకంగా కేసీఆర్ సైతం కలగజేసుకోవాల్సి వచ్చింది.

# జగన్ రెడ్డీ.. నోరు అదుపులో పెట్టుకో..

**నీలా కుసంస్కారంతో నేను మాట్లాడను**

**తెర వెనుక భాగోతాలు నడపను**

**రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ ఏబీ వెంకటేశ్వరరావు విమర్శలు**



**అమరావతి,నవంబర్21(వెలుతురు):** ఏపీకి చెందిన రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ ఏబీ వెంకటేశ్వరరావు అంటే తెలియని వారే ఉండరు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తన ఉద్యోగంకై న్యాయస్థానాల్లో పోరాటం చేసి, చివరగా రిటైర్డ్ అయ్యే రోజు బాధ్యతలు చేపట్టి, సాయంత్రం పదవీ విరమణ పొందిన అధికారిగా ఏబీ వెంకటేశ్వరరావు సంచలనం సృష్టించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, తనను కక్షపూరితంగా వేధించిందన్నది ఏబీ వెంకటేశ్వరరావు ఆరోపణ. అయితే నాటి వైసీపీ ప్రభుత్వం పైనే ధిక్కార స్వరం వినిపించి, చివరకు న్యాయస్థానం ద్వారా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి, అదే రోజు ఏబి వెంకటేశ్వరరావు పదవీ విరమణ పొందారు.

తాజాగా రిటైర్డ్ పోలీస్ అధికారి ఏబి వెంకటేశ్వరరావును ఉద్దేశించి మాజీ సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు కక్షపూరితంగా వ్యవహరిస్తూ.. వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులను అరెస్టు చేసేలా పోలీస్ శాఖను ప్రయోగిస్తున్నారన్నారు. ఈ అరెస్టులపై సీఎం చంద్రబాబుకు సలహాలు ఇచ్చేందుకు ముగ్గురు రిటైర్డ్ ఐపీఎస్ అధికారులు, నిరంతరం సీఎం సచివాలయంలో తిష్ట వేసి ఉంటున్నారని ఆరోపించారు. అలాగే ఏబీ వెంకటేశ్వరరావు, ఆర్పీ ఠాకూర్, యోగానంద్ పేర్లను ఉచ్చరించి ఏక వచనంతో జగన్ సంభోదించారు. ఈ ముగ్గురు రిటైర్డ్ అధికారులు అన్ని జిల్లాలలో, వైసీపీ నేతల చిట్టాను ఇంటెలిజెన్స్ విభాగం ద్వారా తెప్పించుకుని పక్కా ప్రణాళికతో అరెస్టుల పర్వం సాగిస్తున్నట్లు ఆరోపించారు. జగన్ చేసిన ఆరోపణలపై రిటైర్డ్ పోలీస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు స్పందించారు. తన ట్విట్టర్ ఖాతా ద్వారా.. మిస్టర్ జగన్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో.. మాట సరి చేసుకో.. భాష సరిచూసుకో అంటూ కౌంటర్ ఇచ్చారు. ఒకసారి ప్రజలు విశ్వాసం కోల్పోయినా.. ఒకసారి నోరు జారినా.. తిరిగి వాటిని ఎన్నటికీ పొందలేరని, నీలా కుసంస్కారంతో నేను మాట్లాడను అంటూ.. అలాగే తెర వెనుక భాగోతాలు నడపను అంటూ రిప్లై ఇచ్చారు. అలాగే నేనేంటో.. తలవంచని నా నైజం ఏమిటో గడిచిన ఐదేళ్లలో నువ్వే చూశావ్.. బి కేర్ ఫుల్ అంటూ ఆయన హెచ్చరించారు. ఏబీ వెంకటేశ్వరరావు ఇచ్చిన హెచ్చరికలపై మాజీ సీఎం జగన్ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

# మన్ కీ బాత్ తరహాలోనే ఏపీలో వినూత్న కార్యక్రమం

**ప్రజలతో నేరుగా మాట్లాడనున్న ముఖ్యమంత్రి**

**సంక్రాంతి నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమయ్యే అవకాశం**

**అమరావతి,నవంబర్21(వెలుతురు):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న మన్ కీ బాత్ తరహాలోనే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ప్రజలతో నేరుగా మాట్లాడనున్నారు. సంక్రాంతి నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం దీనిపై చర్చలు జరుగుతున్నాయి. ఆయన హయాంలోనే 1995 నుంచి 2004 మధ్య డయల్ యువర్ సీఎం నిర్వహించారు. ఇప్పుడు మన్ కీ బాత్, డయల్ యువర్ సీఎం కార్యక్రమాల కలయిక ద్వారా ప్రజలతో మమేకం అయ్యేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. త్వరలోనే ప్రజలతో ముఖా ముఖి సమావేశాలు నిర్వహించనున్నట్లు అసెంబ్లీ వేదికగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆడియో గానీ వీడియో విధానంలో గానీ ఈ కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉంది.


## పదో తరగతి పబ్లిక్ పరీక్షలు
# తెలుగులోనూ రాసుకోవచ్చు

**కీలక నిర్ణయం తీసుకున్న ఏపీ విద్యాశాఖ**

**అమరావతి,నవంబర్21(వెలుతురు):** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యాశాఖ తీపికబురు చెప్పింది. వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వారి సౌలభ్యాన్ని అనుసరించి తెలుగు లేదా ఆంగ్ల మాధ్యమాల్లో పరీక్షలు రాసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఈ మేరకు తెలియజేస్తూ విద్యాశాఖ ప్రకటన జారీ చేసింది. టెన్త్ పబ్లిక్ పరీక్షలకు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసే సమయంలో విద్యార్థులు మాధ్యమాన్ని ఎంపిక చేసుకోవచ్చని, ఇప్పటికే దరఖాస్తులు సమర్పించిన వారు కావాలంటే ఐచ్ఛికాన్ని మార్చుకోవచ్చని సూచించింది. గత ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1 నుంచి 6 తరగతుల విద్యార్థులను ఒకేసారి ఆంగ్ల మాధ్యమంలోకి మార్చుతూ 2020-21లో ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆంగ్ల మాధ్యమం అమలుపై సుప్రీంకోర్టులో కేసు దాఖలైనందున 'ఇంగ్లిష్ మీడియం' అని వాడకుండా 'ఒకే మాధ్యమం' ఉండాలని కోర్టు ఆదేశించారు. అనధికారికంగా ఆంగ్ల మాధ్యమమే అన్నట్లు వ్యవహరించారు. దీంతో ఒక్కో తరగతి ఆంగ్ల మాధ్యమంలోకి మార్చుతున్నట్లు ప్రకటిస్తూ, పదో తరగతిలోకి వచ్చిన విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలోనే పరీక్షలు రాయాలనే నిబంధన పెట్టారు. ఒకే మాధ్యమం అమలు చేయాలని చెప్పడం మినహా ఏ మాధ్యమం అనేది కోర్టు స్పష్టంగా చెప్పకపోవడంతో గందరగోళం నెలకొంది. దీంతో చాలా పాఠశాలల్లో తెలుగు, ఆంగ్ల మాధ్యమాలను కొనసాగించారు. ఇలా తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థులు తెలుగులో పరీక్షలు రాసేందుకు అవకాశం ఇవ్వాలంటూ ప్రధానోపాధ్యాయులు కోరడంతో కూటమి సర్కార్ ఈ ఒక్క ఏడాదికి అనుమతివ్వాలని నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత విద్యా సంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా పదోతరగతి చదువుతున్న విద్యార్థులు 6.20 లక్షల మంది ఉన్నారు. ఇప్పటి వరకు ఆన్‌లైన్ నామినల్ రోల్స్‌లో 4.94 లక్షల మంది విద్యార్థుల వివరాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు నమోదు చేశారు. ఇందులో 39 వేలకుపైగా విద్యార్థులు తెలుగు మాధ్యమంలో పరీక్షలు రాస్తారని తెలిపారు. గత ప్రభుత్వం అన్ని పాఠశాలల్లోనూ ఆంగ్ల మాధ్యమం అమలవుతున్నట్లు రికార్డుల్లో నమోదు చేసింది. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి వేరేగా ఉంది. విద్యార్థులకు ద్విభాష పాఠ్యపుస్తకాలు ఇస్తున్నందున చాలాచోట్ల తెలుగులోనే పాఠాలు చెబుతున్నారు. ఇక విద్యార్థులు కూడా మాతృభాషలోనే చదువుతున్నారు. ఒకేసారి తెలుగు మాధ్యమం నుంచి ఆంగ్ల మాధ్యమంలోకి మార్పు చేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక పదో తరగతికి వచ్చిన తెలుగు మీడియం పిల్లలు ఇంగ్లిష్ మీడియంలో పరీక్షలు రాయాలంటే ఇబ్బంది పడుతున్నారు. దీనిని గుర్తించిన విద్యాశాఖ ఈ ఏడాదికి తెలుగు మీడియంలో పబ్లిక్ పరీక్షలు రాసేందుకు అవకాశం ఇచ్చింది. పబ్లిక్ పరీక్షల ఫీజును నంబరు 26 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా చెల్లించేందుకు అవకాశం ఉంది.

# రాజకీయాలకు పోసాని గుడ్ బై..

**చచ్చే వరకు ఎవ్వరి గురించి మాట్లాడనని వ్యాఖ్యలు**



**అమరావతి,నవంబర్21(వెలుతురు):** సినీ నటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణ మురళి సంచలన ప్రకటన చేశారు. ఇకపై తాను రాజకీయాల గురించి మాట్లాడనని చెప్పారు. తన జీవితాంతం రాజకీయాల జోలికి వెళ్లనని అన్నారు. ఇన్నేళ్ల జీవితంలో తాను ఎవరికీ తల వంచలేదని ఆడవాళ్లనే ఇష్టం వచ్చినట్టు తిడుతున్నారు నన్ను తిట్టరా అని ఆవేదన వ్యక్తం చేశారు. అవేవీ తాను పట్టించుకోనని చెప్పారు. తనను అందరికంటే ఎక్కువగా పొగిడింది చంద్రబాబే అని అన్నారు. చంద్రబాబును ఎంతో గౌరవించానని అన్నారు. ఆయన చేసేవి చాలా మంచి పనులు అని ఓ లిస్టు కూడా రాసుకున్నానని తెలిపారు. ఆయన పొరపాట్లు చేసినప్పుడు విమర్శలు చేశానని అన్నారు. ఇన్ని సంవత్సరాల పాటు తనను ఆదరించారని కానీ ఈ రోజు నుండి తాను చనిపోయేవరకు తన కుటుంబం కోసమే మాట్లాడతానని స్పష్టం చేశారు. ఏ రాజకీయ నాయకుని గురించి మాట్లాడనని చెప్పారు. తనకు మోడీ అంటే చాలా ఇష్టమని అవసరమైతే ఆయనను పొగుడుతానని అన్నారు. వైఎస్ జగన్ అంటే తనకు చచ్చేంత అభిమానం అని ఆయన తనకు ఎంతో గౌరవం ఇచ్చారని అన్నారు. అయినప్పటికీ ఇకపై జగన్ గురించి కానీ చంద్రబాబు గురించి కూడా మాట్లాడనని తెలిపారు. తాను ఎప్పుడూ డబ్బులు తీసుకుని రాజకీయ పార్టీలకు సపోర్ట్ చేయలేదని అన్నారు.

# గత ఏపీ సర్కార్‌కు చుట్టుకుంటోన్న అదాని వ్యవహారం

**సోలార్ విద్యుత్ కొనుగోలుకు భారీ డీల్ కు యత్నం!!**

**ప్రభుత్వ అధికారులకు పెద్ద మొత్తంలో లంచం ఇచ్చేందుకు ప్రయత్నం**

**అమెరికా విచారణ సంస్థ ఎఫ్ బీఐ వెల్లడి**




**అమరావతి,నవంబర్21(వెలుతురు):** దేశంలోని ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీకి సంబంధించిన ఓ వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం రేపుతోంది. సోలార్ విద్యుత్ కొనుగోలుకు సంబంధించిన ఓ భారీ డీల్ కుదుర్చుకునేందుకు.. ప్రభుత్వ అధికారులకు పెద్ద మొత్తంలో లంచం ఇచ్చేందుకు ప్రయత్నించారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఈ వ్యవహారంపై అమెరికాకు చెందిన ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్- ఎఫ్‌బీఐ విచారణ చేపట్టింది. ఈ వివాదాస్పద వ్యవహారం క్రమంగా.. ఆంధ్రప్రదేశ్ గత సర్కార్ కు చుట్టుకుంటోంది. 2019- 2024 మధ్య అధికారంలోని ప్రభుత్వంతో గౌతమ్ అదానీ.. ఈ చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు నడిపినట్లు అమెరికా విచారణ సంస్థ ఎఫ్‌బీఐ పరిశోధనలో వెల్లడైంది. ఇందుకోసం.. దాదాపు రూ. 1,750 కోట్లు చేతులు మారినట్లు అమెరికా విచారణ సంస్థ.. ఆ దేశ కోర్టుకు సమర్పించిన ఫైలింగ్ లో వెల్లడించింది. లాభదాయకమైన సౌరశక్తి సరఫరా ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు రూ. 2.029 కోట్లు లంచం ఇచ్చినందుకు అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ, అతని మేనల్లుడు సాగర్ అదానీ, మరో ఆరుగురు వ్యక్తుల ప్రయత్నించినట్లు ఎఫ్‌బీఐ ఆరోపించింది. ఈ వ్యవహారంలో మరింత లోతైన దర్యాప్తు చేపడతామని ప్రకటించిన అమెరికా విచారణ సంస్థ.. ప్రాథమిక నివేదికను కోర్టుకు అందించింది. ఈ కుట్రలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని కీలక వ్యక్తి సహకారం ఎక్కువగా ఉందన్న ఎఫ్‌బీఐ.. తేదీలతో సహా వారి మధ్య భేటీలను వెల్లడించి, ఆశ్చర్యపరిచింది. భారత్ లో అతిపెద్ద సోలార్ ఎనర్జీ ప్రాజెక్టును దక్కించుకునేందుకు గౌతమ్ అదానీ, అతని మేనల్లుడు సహా మరో ఆరుగురు.. ప్రభుత్వ అధికారులకు లంచాలు ఇవ్వజూశారని అమెరికాకు చెందిన ఎఫ్‌బీఐ ఆరోపిస్తోంది. అయితే.. ఈ ఒప్పందాలను చూపించి బ్యాంకులు, ఇన్వెస్టర్లను తప్పుడు సమాచారంతో మోసం చేసి నిధులు సమీకరించేందుకు ప్రయత్నించారనేది ప్రధాన ఆరోపణ. ఇందులో అమెరికా ఇన్వెస్టరు సైతం ఉండడంతో.. తమ దేశ పెట్టుబడిదారుల్ని మోసం చేస్తున్నారన్న కారణంతో అమెరికా దర్యాప్తు ప్రారంభించింది. ఈ దర్యాప్తునకు సంబంధించిన అంశాలను తెలుపుతూ.. కోర్టులో ఎఫ్‌బీఐ ఫైలింగ్ చేసింది. రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు.. అదానీ గ్రీన్ ఎనర్జీ గ్రూప్ నుంచి విద్యుత్ కొనుగోలు చేసేలా ఒప్పందాలు చేసుకోవాలి. ఇందుకోసం ప్రభుత్వంలోని కీలక వ్యక్తుల సహకారం కోరిన అదానీ, ఇతర నిందితులు.. ప్రతిగా భారీగా లంచాలు ఆఫర్ చేసినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా.. భారత ప్రభుత్వంలోని వ్యక్తులకు రూ. 2,029 కోట్లు లంచంగా ఇచ్చేందుకు ప్రయత్నించారని ఎఫ్‌బీఐ నివేదికలో పేర్కొంది. విద్యుత్ పంపిణీ సంస్థలు కుదుర్చుకునే ఒప్పందాలతో అదానీ గ్రీన్ ఎనర్జీ, దాని అనుబంధ సంస్థలకుపెద్ద మొత్తంలో లాభం చేకూరుతుందని పేర్కొంది. అలాగే.. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థల మధ్య విద్యుత్ విక్రయ ఒప్పందం (కుదుర్చేందుకు అదానీ స్వయంగా ప్రయత్నించారు. ఇందుకోసం.. అతను ఆంధ్రప్రదేశ్ లోని అత్యున్నత స్థాయి కార్యనిర్వహాక వ్యక్తిని కలిశారు అని అమెరికా విచారణ సంస్థ ఎఫ్ బీఐ స్పష్టంగా వెల్లడించింది. ఇక్కడే అసలు విషయం పూర్తిగా వెల్లడైంది. అమెరికా విచారణ సంస్థ తేదీలతో సహా తెలిపినట్లుగా.. 2021లో గౌతమ్ అదానీ వ్యక్తిగతంగా నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. నాడు విద్యుత్ సరఫరా ఒప్పందాలపై చర్చలు జరిగినట్లు ప్రభుత్వం తెలపగా.. దాదాపు ఏడు మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలుకు ముఖ్యమంత్రి జగన్ అంగీకారం తెలుపారు. ఇది.. భారత్ లోని మరే ఇతర రాష్ట్రాలు చేసుకోలేనంత భారీ ఒప్పందంగా.. అమెరికా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ వెల్లడించింది.

# కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు గ్రీన్ సిగ్నల్

**బెంచ్ ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం ఆమోదం**

**అమరావతి,నవంబర్21(వెలుతురు):** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం ఆమోదం పొందింది. హైకోర్టు, కేంద్రానికి పంపుతామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇప్పటికే ఈ అంశంపై కేబినెట్ ఆమోదించిందని, అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని హైకోర్టు, కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని అన్నారు. హైకోర్ట్ బెంచ్ ను కర్నూలులో ఏర్పాటు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన అనంతరం చంద్రబాబు మాట్లాడారు. 'లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కార్యాలయాల తరలింపు ఉండదు, అవి కర్నూలులోనే ఉంటాయి. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ఉత్తరాంధ్రలో విశాఖ, సీమలో కర్నూలు, తిరుపతి పట్టణాలను మరింత అభివృద్ధి చేస్తాం. మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం మూడు ముక్కలాటలాడి ఏ ప్రాంతం అభివృద్ధి కాకుండా చేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మేము విశాఖ, కర్నూలులో కూడా అమరావతే రాజధాని అని ఆ ప్రాంత ప్రజలను ఒప్పించాం. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం. గతంలో చేశాం... మళ్లీ చేసి చూపిస్తాం. రాయాలసీమగా ఎడారిగా మారుతుందని ఆలోచించి కృష్ణా జలాలను సీమకు తరలించాలని ఆలోచించింది ఎన్టీఆర్. ఇందులో భాగంగానే తెలుగుగంగ, హంద్రీనీవా, నగరి గాలేరు ప్రాజెక్టులను ఎన్టీఆర్ ప్రారంభించారు. వాటిని పూర్తి చేసేది కూడా ఎన్డీయేనే. నదుల అనుసంధానం చేసి, పోలవరం పూర్తి చేసి గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్తే గేమ్ ఛేంజర్ అవుతుంది. కియా పరిశ్రమను తీసుకొచ్చేందుకు యేడాదిలోనే గొల్లపల్లి




రిజర్వాయర్ పూర్తి చేశాం. కియా రాకతో అనంత జిల్లా ముఖచిత్రం మారిపోయింది. హార్టికల్చర్ అభివృద్ధి చేస్తే మహర్దశ వస్తుంది. అనంతపురానికి బెంగళూరు ఎయిర్ పోర్టు, కర్నూలుకు హైదరాబాద్ ఎయిర్ పోర్టు, చిత్తూరుకు చెన్నై ఎయిర్ పోర్టులు దగ్గరగా ఉన్నాయి...ఈ మూడు అవకాశాలను అభివృద్ధికి ఉపయోగించుకోవచ్చు. సీమలోనూ మంచి రోడ్లు వచ్చాయంటే టీడీపీ హయాంలోనే. ఓర్వకల్లులో ఎయిర్ పోర్టు పెట్టాం. తిరుపతి ఎయిరో పోర్టును విస్తరించి సర్వీసులు పెంచేలా చేశాం. కడప ఎయిర్ పోర్టులో రాత్రి సమయంలోనూ విమానాలు దిగే అవకాశం కల్పించాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో నాలుగు ఎయిర్ పోర్టులు ఉన్నాయి. రాయలసీమలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చాం. తిరుపతిని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చుతున్నాం. తిరుపతి ఐఐటీ, ఐజర్, కర్నూలులో ట్రిపుల్ ఐటీ, ఉర్దూ యూనివర్సిటీ, అనంతపురంలో సెంట్రల్ వర్సిటీ పెట్టి ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చాం. యువగళంలో ప్రకటించిన విధంగా మిషన్ రాయలసీమ హామీలను నెరవేర్చుతాం. హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు 90 శాతం రాయితీతో డ్రిప్ సబ్సిడీ ఇచ్చాం..కానీ గత ప్రభుత్వం దాన్ని కూడా రద్దు చేసింది. మళ్లీ రాయితీతో డ్రిప్ ను రైతులకు అందిస్తాం. గత ప్రభుత్వం రాయలసీమకు చీమంత మేలు కూడా చేయలేదు. తిరుపతి హార్డ్ వేర్ హబ్ గా మారింది టీడీపీ హయాంలోనే. కేంద్రం రెండు ఇండస్ట్రియల్ పార్కులు ఇస్తే వాటిని కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తిలో ఏర్పాటు చేశాం. వీటి అభివృద్ధికి రూ.5 వేల కోట్లు మంజూరయ్యాయి. ఓర్వకల్లును డ్రోన్ హబ్ గా మార్చేందుకు 300 ఎకరాలు కేటాయించాం. కర్నూలును బెస్ట్ సిటీగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

# తిరుమలలో భవనాలకు మేమిచ్చే పేర్లనే పెట్టాలి

**భవనాలకు సొంత పేర్లను వినియోగించకండి : టిటిడి ఈవో శ్యామల రావు వెల్లడి**

**అమరావతి,నవంబర్21(వెలుతురు):** తిరుమలలో నిర్మించిన భవనాలకు సొంత పేర్లను వినియోగించడానికి వీలు లేదని టిటిడి ఈవో శ్యామల రావు తెలిపారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2019లో తిరుమల అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించిన అది జరగలేదన్నారు. తిరుమల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు మాస్టర్ ప్లాన్ ను అమలు చేయాలన్నారని తెలిపారు.

2019లో రూపొందించిన మాస్టర్ ప్లాన్ గురించి ఎవరికి తెలియని పరిస్థితి నెలకొందని శ్యామలరావు తెలిపారు. ఒక ప్లాన్ ప్రకారం తిరుమల అభివృద్ధి జరగలేదని ఈవో శ్యామలరావు తెలిపారు. చారిత్రాత్మక చరిత్ర ఉట్టిపడేలా నిర్మాణాలు నగరంలో జరగడం లేదని ఆయన అన్నారు. పవిత్రత అనేది లేకుండా భవన నిర్మాణాలు చేశారన్న శ్యామలరావు తిరుమలలో కట్టిన నిర్మాణాలు




సొంత పేర్లు ఉండకూడదన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుండి కొన్ని పేర్లు ఇస్తామని, అదే పేర్లు ఆయా గెస్ట్ హౌలకు పెట్టుకోవాలని ఈవో శ్యామలరావు సూచించారు. తిరుమలలో కట్టే టౌన్ ప్లానింగ్ ప్రకారం నిర్మించాలన్నారు. ఎలాంటి ప్లానింగ్ లేకుండా తిరుమలలో నిర్మాణాలు చేపట్టారని, సరైన నిబంధనలు లేకుండా కట్టినవారిపై చర్యలు తీసుకుంటామని శ్యామలరావు హెచ్చరించారు.

నూతన టౌన్ ప్లాన్ విభాగాన్ని ఎర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తామన్న శ్యామలరావు, 25 సంవత్సరాలకు సంబంధించిన ఒక విజన్ డాక్యుమెంటరీ తయారు చేస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలనే ఉద్దేశంతో మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని ఆయన తెలిపారు. తిరుమలలో మల్టిలేవల్, స్మార్ట్ పార్కింగ్, ఫుట్ పాత్ లు నిర్మాణం చేయాల్సిందన్న ఆయన బాలాజీ బస్టాండ్‌ను వేరేచోటకు తరలించాల్సిందని అభిప్రాయ పడ్డారు.

# ఏపీలో బిచ్చగాళ్ల మాఫియా..?!

**బెగ్గింగ్ ముఠాల్లో పిల్లలే సమిధలు**

**నారా లోకేష్ ఆదేశాలతో గుట్టు రట్టు**

**అమరావతి,నవంబర్21(వెలుతురు):** ఏపీలో పిల్లలను భిక్షాటన చేయిస్తున్న మాఫియా ఆట కట్టించేందుకు అధికారులు రంగంలోకి దిగారు. వ్యవస్థీకృత మాఫియా ఉన్నట్లుగా పోలీసులు భావిస్తున్నారు. చిన్న పిల్లలను కిడ్నాప్ చేసి వారితో బిచ్చమెత్తించి ఆ డబ్బులు తాము వాడుకునే రాక్షసుల గురించి సినిమాల్లోనే చూసి ఉంటాం. కానీ నిజంగానే అలాంటి మాఫియా ఉంది. ఏపీలో ఇలాంటి మాఫియాను గుర్తించారు. వారిని పట్టుకునేందుకు అధికారులు రంగంలోకి దిగారు. చిన్న పిల్లవాడు ఒంటి నిండా రంగు పూసుకుని గాంధీ అవతారంలో రోడ్డుపై కునికి పాట్లు పడుతున్న వీడియోను ఓ వ్యక్తి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఆ వీడియో చూసి నారా లోకేష్ చలించిపోయారు. వెంటనే ఎవరో ఏంటో తెలుసుకోవాలని.. ఎందుకు అలా భిక్షాటన చేయాల్సి వస్తుందో గుర్తించాలని ఆదేశించారు. కర్నూలులో ఆ పిల్లవాడి కోసం వెదుకుతున్న పోలీసులకు అలాంటి వారు చాలా చోట్ల కనిపించారు. శరీరానికి రంగు పూసుకుని భిక్షాటన చేస్తున్న మరి కొందరు చిన్నారులను గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని, వివరాలు



సేకరించారు. అంతా వ్యవస్థీకృతంగా జరుగుతున్న మాఫియాగా గుర్తించారు. ఆ పిల్లల తల్లిదండ్రులను గుర్తించి వారికి అప్పగించారు. అయితే ఈ బిచ్చగాళ్ల మాఫియా వెనుక ఉన్నది ఎవరో బయటకు లాగేందుకు ఆపరేషన్ ప్రారంభించారు. నిజానికి ఒక్క కర్నూలులోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి బిచ్చగాళ్ల మాఫియాలు ఉంటాయి. అన్ని రకాల వయసుల వాళ్లు ఇందులో ఉంటారు. చంటి బిడ్డలను వేసుకుని కొంత మంది మహిళలు రోడ్డు మీదకు వస్తారు. నిండు గర్భిణి వేషంతో మరికొంత మంది వస్తారు. రూపాయి చేయని పెన్నును పది రూపాయలు పెట్టి కొనాలని దీనంగా అడిగేవారూ ఉంటారు. ఇదంతా ఓ బెగ్గింగ్ మాఫియా అని చాలా మందికి తెలుసు. అయినా కొంత మంది డబ్బులు ఇస్తూంటారు. పోలీసులు పట్టించుకోరు. ఈ మాఫియాను నడిపే వ్యక్తులు లక్షలు వెనకేసుకుంటూ ఉంటారు. పిల్లల్ని పావులుగా పెట్టుకుంటూ ఉంటారు. బెగ్గర్లు లక్షాధికారులుగా ఉన్నారని అనేక చోట్ల నుంచి వార్తలు వస్తున్నాయి. ముంబైలో ఒక్కో బెగ్గర్ లక్షలు సంపాదిస్తారు. లక్నోలో బెగ్గర్లకు ఐ ఫోన్లు కూడ ఆంటాయి. అక్కడ ఓ మాఫియాలాగా వ్యవస్థీకృతంగా ఉందో లేదో ఏపీలో మాత్రం పిల్లల జీవితాలను నాశనం చేస్తూ.. ఏమీ తెలియని వయసులో కూడా వారి ఒంటికి రంగులేసి భిక్షాటనకు పంపుతున్నారు. ఈ మాఫియాపై ఉక్కుపాదం మోపేందుకు రాష్ట్ర వ్యాప్తంగా దాడులు చేసే అవకాశాలు ఉన్నాయి.

## ఊహించని ట్రాక్‌లో రకుల్

రకుల్ ప్రీత్ సింగ్ మళ్ళీ గ్లామర్ డోస్ పెంచేసింది. బాలీవుడ్ కు వెళ్లిన తరువాత ఊహించని ట్రాక్ లో వెళుతున్న అమ్మడు సోషల్ మీడియాలో కూడా గ్లామరస్ బ్యూటీలకు గట్టి పోటీని ఇస్తోంది. ఒక ఫోటోషూట్‌లో తెల్లని మోడ్రన్ అవుట్‌ఫిట్‌లో మెరిసిపోతూ ఆమె అభిమానులను మంత్రముగ్ధులను చేశారు. ఈ లుక్స్‌లో ఆమె అందం, హుందాతనం మరింత పెరిగి, సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున క్రేజ్ పొందింది. "మసాలా" మ్యాగజైన్ కవర్ పేజ్‌లో ఆమె ఈ లుక్‌తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తూ పొగడ్తలతో కామెంట్ బాక్స్ ను నింపేస్తున్నారు. రకుల్ ప్రీత్ తన సినీ ప్రస్థానాన్ని టాలీవుడ్‌లో "కెరటం" సినిమాతో స్టార్ట్ చేసింది. అయితే, "వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్" సినిమాతో తొలి సక్సెస్‌ను అందుకుని, తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. తక్కువ సమయంలోనే ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్ చరణ్, మహేష్ బాబు వంటి స్టార్ హీరోలతో జోడీ కట్టే ఛాన్స్‌ను అందుకుంది. తమిళ పరిశ్రమలో అడుగుపెట్టి అక్కడ కూడా మంచి గుర్తింపు పొందిన అమ్మడు, ఆ తర్వాత బాలీవుడ్‌లో కూడా అడుగుపెట్టింది. అక్కడ ఆమె నటనను నిరూపించుకుంటూ వరుసగా అవకాశాలు అందికుంది.

"దే దే ప్యార్ దే," "మేడే" వంటి సినిమాల్లో ముఖ్య పాత్రలు పోషించింది. అయితే ఇటీవల వచ్చిన "ఇండియన్ 2" డిజాస్టర్ అవ్వడంతో మళ్ళీ ఫామ్ కోల్పోయినట్లయ్యింది.

ఇన్ స్టాగ్రామ్ లో 23.7 మిలియన్ ఫాలోవర్స్‌తో రకుల్ ప్రీత్ మంచి క్రేజ్ అందుకుంటోంది. తన గ్లామర్ ఫోటోషూట్స్ తో పాటు, జీవితంలోని ప్రత్యేక క్షణాలను అభిమానులతో పంచుకుంటూ, నిత్యం హాట్ టాపిక్‌గా నిలుస్తున్నారు.



## యాడ్ కోసం కొత్త లుక్‌లో మహేశ్

టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్ బాబు త్వరలోనే అభిమానులకు ఎస్ఎస్ఎంబీ 29 రూపంలో బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్స్ అందించేందుకు రెడీ అవుతున్నాడని తెలిసిందే. ఇప్పటికే ఎస్ఎస్ రాజమౌళి కాంపౌండ్ నుంచి వస్తోన్న ఈ మూవీ కోసం మేకోవర్ మార్చుకున్నాడు. సూపర్ స్టార్ నుంచి కొత్త అప్‌డేట్ ఏమైనా వస్తుందా.. అని ఎదురుచూస్తున్న అభిమానుల్లో కొత్త స్టిల్ జోష్ నింపుతోంది. మహేశ్ బాబు తాజాగా షూటింగ్‌లో పాల్గొన్నాడు. ఇంతకీ ఈ షూట్ సినిమా కోసమంటున్నారా.. కాదు.. యాడ్ కోసం ఇలా ఫ్రెష్ లుక్‌లోకి మారిపోయాడు. టీ షర్ట్ అండ్ జీన్స్ కాంబోలో స్టైలిష్ లాంగ్ కర్లీ హెయిర్‌తో యాడ్ షూట్ మెంబర్‌తో చిరునవ్వులు చిందిస్తున్న లుక్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. మహేశ్ బాబు చేసే యాడ్స్‌కు సూపర్ క్రేజ్ ఉంటుందని తెలిసిందే. మరి ఈ సారి ఏ వాణిజ్య ప్రకటనలో కనిపించబోతున్నాడనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌గా మారింది. మహేశ్ బాబు తాజా ఫొటో చూసిన అభిమానులు ఫుల్ ఖుషీ అయిపోతున్నారు. ఎస్ఎస్ఎంబీ 29 ప్రారంభంలో సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ రూ.1000 కోట్లకుపైగా బ్జడెట్‌తో తెరకెక్కనుండగా.. హాలీవుడ్ యాక్టర్లు, సాంకేతిక నిపుణులు ఈ సినిమాలో భాగం కాబోతున్నారని సమాచారం. యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ రైడ్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు ఇన్ సైడ్ టాక్.





## అమరన్ నిర్మాతకు విద్యార్థి లీగల్ నోటీసులు

అపరిచితుల నుండి ఫోన్‌కాల్స్ వస్తుండటంతో చెన్నైకి చెందిన వి.వి వాగీశన్ అనే ఇంజినీరింగ్ విద్యార్థి అమరన్ నిర్మాతలకు లీగల్ నోటీసులు పంపాడు. దీనిక్కారణం సినిమాలోని ఓ సీన్ కావడం గమనార్హం. ఇంతకీ విషయమేంటంటే అమరన్‌లో కొన్ని సెకన్ల పాటు సాగే సన్నివేశంలో సాయి పల్లవి తన ఫోన్ నంబర్ వ్రాసిన నలిగిన కాగితాన్ని విసురుతుంది. అయితే ఈ సీన్‌తోనే విద్యార్థికి కష్టాలు మొదలయ్యాయి.

ఆ ఫోన్ నంబర్‌లో ఒక అంకె స్పష్టంగా కనిపించకపోయినప్పటికీ.. ఆ నంబర్ మాత్రం సదరు విద్యార్థి ఫోన్ నంబర్‌గా సిల్వర్ స్క్రీన్‌పై కనిపిస్తుంది. దీంతో చాలా మంది సాయిపల్లవితో మాట్లాడొచ్చనే ప్రయత్నంలో ఆ నంబర్‌కు ఫోన్ చేశారు. అయితే రిపీటెడ్‌గా కాల్స్ వస్తుండటంతో వాగీశన్ తన ఫోన్‌ను మ్యూట్ చేశాడు. ఆ తర్వాత కొన్ని వాయిస్ మెసేజ్‌లు విన్న తర్వాత తన మొబైల్ నంబర్ అమరన్ స్క్రీన్‌పై చూపించినట్టు నిర్ధారణకు వచ్చాడు.ఫోన్ కాల్స్ తనకు తీరని కష్టాలు తెచ్చిపెట్టడమే కాకుండా మానసిక వేదనకు గురి చేస్తుండటంతో.. దీనికి పరిష్కారం చూపించాలని కోరుతూ వాగీశన్ డైరెక్టర్ రాజ్ కుమార్ పెరియస్వామి, హీరో శివకార్తికేయన్ సోషల్ మీడియాలో ట్యాగ్ చేశాడు. అయితే దీనిపై ఎలాంటి స్పందన లేకపోవడంతో తనకు రూ. 1 కోటి నష్టపరిహారంగా ఇవ్వాలని పరువు నష్టం దావా వేశాడు.తన ఆధార్, బ్యాంక్ కార్డ్స్‌తో ఇతర అకడమిక్ ఎలాట్‌ఫామ్స్‌తో ఫోన్ నంబర్ లింక్ అయి ఉన్న నేపథ్యంలో.. తన ఫోన్ నంబర్ మార్చబోనని వాగీశన్ చెబుతున్నాడు. మరి వాగీశన్ దావాపై అమరన్ టీం ఎలా స్పందిస్తుందో చూడాలి.

## పుష్ప-2 రిలీజ్ వేళ..


### మళ్లీ తెరపైకి గరికపాటి కామెంట్స్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'పుష్ప 2' సినిమా రిలీజ్‌కి దగ్గరపడుతున్న వేళా సోషల్ మీడియాలో కొత్త రచ్చ మొదలైంది. గతంలో ప్రముఖ ప్రవచనకారుడు గరికపాటి నరసింహారావు 'పుష్ప' సినిమాపై చేసిన వ్యాఖ్యలు మళ్ళీ ట్రెండ్ అవుతున్నాయి. 2021లో 'పుష్ప' సినిమా రిలీజ్ అయినా టైమ్‌లో ఇలాంటి సినిమాలు సమాజానికి హానికరం అంటూ గరికపాటి నరసింహారావు వ్యాఖ్యలు చేసిన విషయం తెల్సిందే. ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే వ్యక్తిని హీరోగా చూపించడం ఎంతవరకూ సమంజసం. సినిమా మొత్తం స్మగ్లింగ్ చూపించి. చివరలో మంచిగా చూపిస్తాం తదుపరి భాగం వరకూ వేచి చూడండి అంటారు. ఇది ఎంతవరకూ న్యాయం. ఈలోపు సమాజం చెడిపొవాలా స్మగ్లింగ్ చేసే వ్యక్తి 'తగ్గేదే లే' అంటాడా. ఇప్పుడు అదొక ఉపనిషత్ సూక్తి అయిపోయింది. ఈ చిత్ర హీరో దర్శకుడు తనకు సమాధానం చెప్తే కడిగేస్తా. ఒక కుర్రాడు ఎదుటి వ్యక్తిని కొట్టి.. 'తగ్గేదే లే' అంటున్నాడు. ఈ డైలాగ్ వల్ల సమాజంలో నేరాలు పెరిగిపోతున్నాయి. 'తగ్గేదే లే' అనేది హరిశ్చంద్రుడు, శ్రీరాముడు వంటి వారు వాడాలి. అంతేకానీ స్మగ్లర్లు కాదంటూ' ఆయన మండిపడ్డారు. అయితే అప్పుడు ఈ వ్యాఖ్యలు వైరల్ అయ్యి పెద్ద దుమారమే రేపాయి. గరికపాటికి సినిమా ఫ్యాన్స్‌తో సహా పలువురు సెలబ్రిటీలు కౌంటరు ఇచ్చారు. మళ్ళీ 'పుష్ప 2' రిలీజ్ నేపథ్యంలో ఈ వీడియో రిపీటెడ్‌గా షేర్ అవుతోంది.

## కొదమసింహాలో లేనిది.. మగధీరలో చూపించా

భావోద్వేగ సన్నివేశాలు మలిచి ప్రేక్షకుడి మదిలో చెరగని ముద్ర వేయడంలో దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి సిద్ధహస్తుడు. అందుకే ఆయన తీసే సినిమాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. ఇక ఎమోషనల్ సన్నివేశాలు, హీరో ఎలివేషన్ సీన్స్ తీయడంలో ఆయనది ప్ఓరత్యేకమైన శైలి. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'మగధీర' రామ్‌చరణ్ కెరీర్‌లో భారీ విజయాన్ని అందుకుంది. అందులోని ఓ సన్నివేశం భావోద్వేగభరితంగా రావడానికి చిరంజీవి నటించిన 'కొదమ సింహం' చిత్రమే కారణమని రాజమౌళి ఓ సందర్భంలో పంచుకున్నారు. చిరంజీవి 'కొదమసింహం' మూవీలో రౌడీలు చిరును పీకల్లోతు ఇసుకలో పాతిపెట్టి వెళ్లిపోగా...అక్కడే ఉన్న ఆయన గుర్రం ఆయన నోటికి తాడు అందించి కాపాడుతుంది. అయితే, ఆ కష్టంలో నుంచి బయటకు వచ్చిన ఆయనకు, గుర్రానికీ అనుబంధం లేదని రాజమౌళి భావించారు. అందుకే 'మగధీర'లో ఇసుక ఊబిలో కూరుపోయిన చరణ్ బయటకు వచ్చిన తర్వాత తన గుర్రాన్ని కౌగలించుకుంటాడు. ఒక స్నేహితుడిలా చూస్తూ దానితో కృతజ్ఞత భావంతో మాట్లాడతాడు. అలా నా సినిమాల్లో బలమైన సన్నివేశాలు ప్రేక్షకుల ఆలోచనల నుంచి స్ఫూర్తి పొంది రాసినవే ఉంటాయి' అని రాజమౌళి చెప్పుకొచ్చారు. ప్రస్తుతం రాజమౌళి ఎంబి 29 పనుల్లో బిజీగా ఉన్నారు. మహేశ్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న చిత్రమిది. యాక్షన్ అడ్వెంచర్ జానర్‌లో రూపొందుతున్న ఈ మూవీని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇప్పటివరకూ మహేశ్‌బాబు కనిపించని సరికొత్త అవతారంపై దర్శనమివ్వనున్నారు.



## మేమిద్దరం విడిపోవాలనుకుంటున్నాం

### కోర్టుకు తెలిపిన ఐశ్వర్య... ధనుష్

తమిళ స్టార్ హీరో ధనుష్, సూపర్ స్టార్ రజనీకాంత్ కూతురు ఐశ్వర్య రజనీకాంత్ జంట విడాకుల కోసం ఫ్యామిలీ కోర్టుకు దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. వీరి దరఖాస్తుపై చెన్నై ఫ్యామిలీ కోర్టులో విచారణ జరిగింది. విచారణకు వీరిద్దరూ తొలిసారి కోర్టు ఎదుట హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విడిపోవడానికి గల కారణాలను కోర్టుకు తెలియజేశారు. తాము కలిసి ఉండాలనుకోవడం లేదని.. విడిపోవాలనే నిర్ణయించుకున్నట్లు కోర్టుకు తెలిపారు. ఇరువురి వాదనలు విన్న కోర్టు తుది విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది. ఆ రోజున తీర్పు వెలువరించనుంది. కాగా, ధనుష్-ఐశ్వర్య జంట తాము విడిపోతున్నట్లు 2022 జనవరిలో ప్రకటించిన విషయం తెలిసిందే. 18 ఏళ్ల బంధానికి ముగింపు పలుకుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఇద్దరూ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. '18 ఏళ్లపాటు స్నేహితులుగా, భార్యాభర్తలుగా, తల్లిదండ్రులుగా, శ్రేయోభిలాషులుగా అర్థం చేసుకొని మా ప్రయాణం కొనసాగించాం. ఇప్పుడు మేము వేరువేరు దారుల్లో ప్రయాణించేందుకు సిద్ధమయ్యాం. మేమిద్దరం విడిపోవాలని నిర్ణయించుకున్నాం' అంటూ సోషల్ మీడియా ద్వారా ప్రకటన చేశారు. సూపర్ స్టార్ రజనీకాంత్ పెద్దకుమార్తె అయిన ఐశ్వర్య.. 2004 నవంబర్ 18న ధనుష్‌ను వివాహం చేసుకుంది. వీరికి యాత్ర, లింగ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. గత రెండేళ్లుగా వీరిద్దరూ విడివిడిగా జీవిస్తున్నారు. డివోర్స్ ప్రకటన తర్వాత ఈ జంట వారి కుమారుల పాఠశాల కార్యక్రమాలలో కనిపించారు. ప్రస్తుతం ఇద్దరు పిల్లలూ ఐశ్వర్య వద్దే ఉంటున్నారు. అప్పుడప్పుడు తండ్రి ధనుష్ వద్దకు వెళ్లి వస్తున్నట్లు తమిళ మీడియా వర్గాలు పేర్కొన్నాయి.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com